13-6Pg1exHMNWJQE.qxdo/p:13-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry,Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-6-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 133 పేజీలు: 12 వెల: 6.50

నేటి నుంచి ప్రధాని విదేశ పర్యటన 9లో

కేన్సర్ మందులు, వ్యాక్సిన్లపై ధరలు 50 శాతం పెంపు



శుక్రవారం విశాఖలో 'డిజి100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' ముగింపు సదస్సులో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

# వికసిత్ భారత్‌కు నైపుణ్యమే పునాది

## యువతకు అవకాశాల కోసం 22 పారిశ్రామిక క్లస్టర్లు: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:** వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, నైపుణ్యం కలిగిన మానవ వనరుల ద్వారానే దేశం, రాష్ట్రం పోటీ సామర్థ్యాన్ని పెంచుకోగలవని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్లో నిర్వహించిన 'డీజీ 100ఎక్స్ ఆంధ్రప్రదేశ్' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రపంచం వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిశ్రమల స్వరూ పాన్ని మార్చేస్తోందని మంత్రి తెలిపారు. భూమి, సహజ వనరులు లేదా మూలధనం >>2

# 2047కు స్వర్ణాంధ్ర సాధన

## ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే.. పెత్తందారులు కాదు

## ఎవరు తప్పు చేసినా వదలను..

## ప్రధాని మోడీ, పవన్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం

## రెండేళ్ల విజయోత్సవ సభలో సిఎం చంద్రబాబు



విజయోత్సవ సభకు పెద్దఎత్తున హాజరైన ప్రజలు



శుక్రవారం తిరుపతిలో జరిగిన రెండేళ్ల విజయోత్సవ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు, కూటమి నేతలు

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా ప్రజా సేవకులుగా మెలగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సరిగ్గా రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రధాని మోదీ, జనసేనాని పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని ఇచ్చిన పిలుపునకు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారన్నారు. 57శాతం ఓట్ షేర్‌తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని సిఎం అన్నారు. 164 సీట్లతో ఎన్‌డిఎకు అధికారాన్ని అందించారని, 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్రపుఃనర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించి సేవ చేస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతి రూరల్ చంద్రగిరి నియోజకవర్గం దామినేడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, అనిత, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, పార్థసారధి ఇతర మంత్రులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని, అన్నీ >>2

# ఎపి పోలీసుకు జాతీయ గుర్తింపు

**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పోలీసులకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి దేశవ్యాప్తంగా కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా కేంద్రవిదేశాంగ మంత్రిత్వశాఖ ఏపీ పోలీస్ విభాగానికి ప్రతిష్టాత్మక 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్' పురస్కారాన్ని ప్రకటించింది. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పాస్‌పోర్టు సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సరికొత్త రికార్డు సృష్టించింది. పాస్‌పోర్ట్ దరఖాస్తుల పరిశీలన, పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసినందుకు ఏపీ పోలీసులకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.ఈనెల 19న ఢిల్లీలో వైభవంగా జరగనున్న 'పాస్‌పోర్ట్ సేవాదివస్-2026'సందర్భంగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చేతుల మీదుగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా పురస్కారాన్ని అందుకోనున్నారు. పాస్‌పోర్ట్ సేవా దివస్, పాస్‌పోర్ట్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలకు ఏపీ పోలీస్ శాఖను ప్రత్యేకంగా ఆహ్వా నించారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను కార్యక్రమానికి హాజరుకావాలని విదేశాంగ >>2

# రాష్ట్రమంతా తెరచుకొన్న బడులు



## అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసిన విద్యాశాఖ

**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాలల అనంతరం శుక్రవారం తెరుచుకున్నాయి. పాఠశాలలు పునః ప్రారంభ సందర్భంగా విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సైతం విద్యార్థులకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.బడి తెరచిన వెంటనే రెండవ శనివారం,ఆదివారం శెలవులు కావడంతో తొలి రోజు ఆయా పాఠశాలల్లో హాజరు శాతం తక్కువగా ఉంది.ఇక ఏపీ విద్యాశాఖ ఇప్పటికే అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసింది. ఈ అకడమిక్ క్యాలెండర్‌లో ఈ విద్యా సంవత్సరంలో ఎన్నిరోజులు పాఠశాలలు పనిచేస్తాయి, ఎన్ని రోజులు సెలవులు ఉంటాయి, ఏ పండుగకు ఎన్ని రోజులు హాలీడేస్ వస్తాయనే వివరాలను పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 రోజులు పాఠశాలలు పని చేయనున్నాయి.అలాగే 87 రోజులు సెలవులు >>2

## గ్రామ సమస్యలను అక్కడే పరిష్కరించాలి: డి.సిఎం పవన్ 2లో

## లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ : మంత్రి లోకేష్

## రాష్ట్రానికి సంపద సృష్టిలో కలిసి పనిచేస్తున్నాం: బిజెపి చీఫ్ మాధవ్



13-6pg2exHMNWJQE.qxd/p:13-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1



# 2047కు స్వర్ణాంధ్ర సాధన

>> తాకట్టుపెట్టి అప్పులపాల్జేశారని అన్నారు. అలాంటి సమయంలో రాష్ట్రప్రజలు మంచి కోసం ఎన్‌డిఎ కూటమి పార్టీల అవసరాన్ని గుర్తించి ఓటేశారన్నారు. రెండేళ్ళలో పజల నమ్మకాన్ని పొందామని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామన్నారు.
గడచిన రెండేళ్ళలో ఎంతో చేశామని, మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తోందని, కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేమాన్నారు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా గాకుండా బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభంవ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని,2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం 10 లక్షల కోట్ల అప్పుతో ముగిసిందన్నారు. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారని, పెట్టుబడిదారులను, పారిశ్రామికవేత్తలను వెంటాడి వేటాడి తరిమేశారన్నారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారని,ప్రశ్నించిన ప్రజలను వేధించారని గుర్తుచేశారు. తనపై ఎఫ్‌ఐఆర్ కూడా లేకుండా తనను అక్రమంగా జైల్లో పెట్టారని, పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారన్నారు. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా ఏడు శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేశామన్నారు. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచిందన్నారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారని,ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుందని, విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ కలిసి ముందుకు వేస్తున్నామన్నారు.ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నామని బాబు తెలిపారు. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చినట్టే పాలన అందిస్తున్నామన్నారు.సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించామని, ఎన్టీఆర్ భరోసా ద్వారా 65 వేల కోట్ల రూపాయలు పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నామన్నారు. స్త్రీశక్తి ద్వారా ఇప్పటి వరకు 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి 20 వేలు రూపాయలు ప్రతీ రైతుకూ అందించామని, 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లిస్తున్నామని బాబు వెల్లడించారు. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మోజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నామని, ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సీడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంపొందింపజేస్తున్నామని, విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5,757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఉద్యోగులకు 23 నెలల్లో 21 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించామన్నారు. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదని పరోక్షంగా విమర్శించారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదని బాబు పేర్కొన్నారు.
వందరోజుల్లోనే హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తెచ్చానని, కల్యాణి డ్యామ్ కూడా పూర్తి చేసి శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వద్దకు నీళ్ల తీసుకువస్తామని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేశారని, కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల అపచారం చేసి మన అందరి మనోభావాలను దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ ప్రవర్తించిందన్నారు. తిరుమల జోలికి బ్రిటీషర్లు కూడా వెళ్లలేదు. కానీ గొడ్డలి పార్టీ ఆ దుర్మార్గం చేసిందన్నారు. ప్రజలకు న్యాయం చేయాలన్నదే జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. అడ్డగోలుగా జిల్లాలను విభజించారని, దానిని సరిచేసి మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశామన్నారు. దశాబ్దాలుగా వివాదంలో ఉన్న శెట్టిపల్లి గ్రామంలో భూ వివాదాలకు చెక్ పెట్టామన్నారు. తొలిసారి ట్రూ డౌన్ చేసి విద్యుత్ ఛార్జీలు తగ్గించామని, 4,668 కోట్ల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించిందని బాబు గుర్తుచేశారు.
పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా వివిధ అంశాల్లో కేంద్రం అండగా నిలిచిందని బాబు మరోసారి గుర్తుచేశారు. 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి విముక్తి కల్పించిన నేత ప్రధాని మోదీ అని, 1.46 లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారులు, 160 ఎయిర్ పోర్టులు నిర్మించారన్నారు. అంతకుముందు రెండేళ్ల పాలన విజయోత్సవ సభ సందర్భంగా వివిధ పథకాల లబ్దిదారులు తాము పొందిన లబ్దిని సభా వేదిక మీద నుంచి వివరించారు.ఈ సభకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్రమంత్రులు నారా లోకేష్,అనగాని సత్యప్రసాద్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు, టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.



శుక్రవారం టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన ఎంపీలు

## మంత్రి లోకేష్‌ను కలిసిన కొత్త ఎంపీలు

**విజయవాడ,జూన్ 12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం అభ్యున్నతి దిశగా అడుగులు వేసేందుకు అవసరమైన రీతిలో పార్లమెంటులో స్పందించాలని నూతన ఎంపీలకు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ సూచించారు. అమరావతితో సహా రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పూర్తికి అవసరమైన నిధుల విడుదలకు కేంద్రాన్ని అన్ని విధాలుగా ఒప్పించాలని కోరారు.నూతనంగా రాజ్యసభకు ఎన్నికైన నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఉదయం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన చింతకాయల విజయ్, సానా సతీష్, భాష్యం రామకృష్ణ రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీలు చింతకాయల విజయ్, సాన సతీశ్, భాష్యం రామకృష్ణలను ఆయన అభినందించారు. పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున బలమైన గొంతుకగా నిలవాలని వారికి దిశానిర్దేశం చేశారు.ఈ భేటీకి సంబంధించిన వివరాలను లోకేశ్ తనఎక్స్ ట్విట్టర్ వేదికగాను పంచుకున్నారు. 'కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులను కలవడం సంతోషంగా ఉంది. వారికి నా అభినందనలు తెలిపాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో గట్టిగా గళం వినిపించాలని కోరాను' అని ఆయన పేర్కొన్నారు.

## లోకేష్‌ను కలిసిన చింతకాయల విజయ్

### రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తానని వెల్లడి

**విశాఖపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:** ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన చింతకాయల విజయ్ రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి నమ్మకం ఉంచిన పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్ర ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను పార్లమెంట్ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావిస్తూ, తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కేంద్రం- రాష్ట్రం మధ్య సమన్వయానికి తోడ్పడుతూ, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని సాధించేందుకు కృషి చేయాలని, ప్రజల ఆకాంక్షలను రాజ్యసభలో బలంగా వినిపించాలని విజయ్‌కు సూచించినట్లు తెలిసింది.

## ఎపి పోలీసుకు జాతీయ గుర్తింపు

>> మంత్రిత్వ శాఖ ఆహ్వానం పంపింది. పాస్‌పోర్టు జారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలీస్ వెరిఫికేషన్‌ను ఏపీ పోలీసులు సాంకేతికత జోడించి సులభతరం చేశారు. డిజిటల్ విధానాలు, ప్రత్యేక యాప్‌ల ద్వారా దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, రికార్డు సమయంలో నివేదికలను వేగంగా పంపించడం వల్ల పాస్ పోర్టు జారీ ప్రక్రియ మరింత సులభతరం అయింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, డిజిటల్ విధానాల్లో వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించడం ద్వారా సేవల నాణ్యతను మెరుగుపరిచారు.



శుక్రవారం తిరుపతిలో రెండేళ్ల విజయోత్స సభను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న డి.సిఎం పవన్

## గ్రామ సమస్యలను అక్కడే పరిష్కరించాలి

### డి.సిఎం పవన్

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 12 ప్రభాతవార్త :** దేశానికి రాష్ట్రపతి అయితే గ్రామానికి సర్పంచి కీలకమని, సర్పంచ్ హక్కులను కాలరాస్తే గ్రామం, నియోజకవర్గం, మండలం, జిల్లా, రాష్ట్రం దేశ అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సున్నిత వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల పాలనను పురస్కరించుకొని తిరుపతి దామినేడు ప్రాంతంలో విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన రెండేళ్ల పాలనలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. అయితే గ్రామ సమస్యలను సర్పంచ్ స్థాయిలోనే పరిష్కరించుకోవాలని, గ్రామ సమస్యలు గ్రామంలోని పరిష్కారం కాక ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చుట్టూ ప్రజలు తిరగాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థాయిని చెక్ పెట్టి గ్రామ సమస్యలను గ్రామంలోనే పరిష్కరించుకునే విధంగా తొలి అడుగులు వేయనున్నట్లు తెలియజేశారు. ఈనెల తొమ్మిదవ తేదీ జరగాల్సిన ఈ విజయోత్సవ సభను వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో జరిగిన దుర్ఘటన సంఘటన చూసి సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి శుక్రవారం నాటికి వాయిదా వేసుకోవడం జరిగిందన్నారు. 2024లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలే చరిత్రను తిరగరాస్తారన్న విషయాన్ని తెలుసుకోవడం జరిగిందని తెలియజేశారు. ప్రజల తీర్పుకు తిరుగు ఉండదని, ప్రజల అనుకుంటే గద్దె ఎక్కిస్తారని, లేకుంటే దించే శక్తి వాళ్ళకి ఉందని స్పష్టం చేశారు. జనసేనకు ప్రజలు 21 సీట్లు ఇచ్చిన ఎక్కడ మేము రాజీ పడలేదని పంచాయతీ అభివృద్ధిలో ఏపీని నెంబర్ వన్ స్థాయిలోకి తీసుకొని వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.
గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే క్రింద సర్పంచులు , ఎంపీటీసీలు తదితర విభాగాల్లో 600 మంది ప్రజాప్రతినిధులు ఉంటారని వారి వారి స్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అయితే దేశాభివృద్ధి రాకెట్ వేగంతో దూసుకుని వెళ్తుందన్నారు. ఇది ప్రజాస్వామ్య సూత్ర మని ఈ విషయాన్ని నేను ఈ రెండేళ్ల కాలంలో తెలుసుకు న్నానని పేర్కొన్నారు. గ్రామ వ్యవస్థలు బలంగా ఉంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలోకి వెళ్తుందన్నారు.

## రాష్ట్రానికి సంపద సృష్టిలో కలిసి పనిచేస్తున్నాం: బిజెపి చీఫ్ మాధవ్

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి సంపద సృష్టిలో, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. సూపర్ సిక్స్, ప్రతి ఇంటికి నీటి కొళాయి, ఎల్ఈడీ లైట్లు , మరుగుదొడ్లు,గ్యాస్, తదితర అంశాలతో ప్రధాని ముఖ్యమంత్రి, మంత్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతిగడపకు చేరుకుంటున్నారన్నారు. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనలో మరణించిన ఉద్యోగులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఎన్డీఏ కూటమి తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నానన్నారు.శుక్రవారం తిరుపతి దామినేడులో జరిగిన రెండేళ్ళ ఎన్‌డిఎ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సభలో మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 12 ఏళ్ళు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రస్తుతం రెండేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచం ఆశ్చర్యపోయేలా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 14 లక్షల కోట్ల రూపాయలుపెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ప్రపంచంలో ఏ మల్టీ నేషనల్ కంపెనీ కూడా తన స్వదేశంలో తప్ప మిగిలిన ఏ దేశాల్లోనూ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేదని ఇందుకు భిన్నంగా విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. ప్రపంచంలో స్టీల్ ప్లాంట్లలో మొదటి రెండు స్థానాల్లో గల ఆర్సినల్, నిబ్బాన్ స్టీల్ జాయింట్ వెంచర్ తో సుమారు లక్ష కోట్లు పెట్టుబడితో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థం గల స్టీల్ ప్లాంట్ త్వరలో రానున్నదని తెలిపారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉంటూ సుమారు 2 లక్షల కోట్ల రూపాయలతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో రెన్యువల్ ఎనర్జీ క్యాపిటల్ గా నిలవనున్నదన్నారు. దీని ద్వారా క్రూడ్ ఆయిల్ పై ఆధారపడి పరిస్థితి మారుతుంది అన్నారు.

## వికసిత్ భారత్‌కు నైపుణ్యమే పునాది

>> కంటే ప్రతిభే భవిష్యత్ పోటీ సామర్థ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నో దశాబ్దాలుగా ప్రపంచానికి అత్యుత్తమ ప్రతిభను అందిస్తోందని, రాష్ట్ర ప్రజలే తమ గొప్ప సంపద అని ఆయన అన్నారు.విద్య అంటే కేవలం డిగ్రీలు అందించడం కాదని, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియకు పునాది వేయడమే లక్ష్యమని లోకేష్ చెప్పారు. ఈ నేపథ్యంలో మరో రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఏఐ, సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఏరోస్పేస్ వంటి భవిష్యత్ రంగాలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు ప్రతిభ, పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారాయని పేర్కొన్న మంత్రి, ఏఐ వల్ల ఉద్యోగాలు తగ్గవని, కొత్త అవకాశాలు మరింతగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఏఐ ఆధారిత విద్య, పరిశోధన, పాలన, ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని చెబుతూ, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్" ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలని వ్యాఖ్యానించారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, గాజు, డ్రోన్లు, ఉక్కు, ఆటోమొబైల్, ఫార్మా, డేటా సెంటర్లు వంటి అనేక రంగాల్లో భారీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు.యువతకు విస్తృత అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఫిషరీస్, ఆక్వాకల్చర్, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, ఫార్మాస్యూటికల్స్ తదితర రంగాల్లో ఈ క్లస్టర్లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. విద్యార్థులు అపజయాలకు కుంగిపోవద్దని సూచించిన మంత్రి, తాను తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఓడిపోయానని, అయితే దానిని పాఠంగా తీసుకుని కృషి చేసి విజయాన్ని సాధించానని గుర్తు చేశారు. యువత తమ లక్ష్యాల సాధనలో పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీజీ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో హేమంత్ సహల్, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీత రెడ్డితో పాటు విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతా తెరచుకొన్న బడులు

>> ఇస్తారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతీ వారంలోనూ 24 నుంచి 30 పీరియడ్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక సెలవుల సంగతికి వస్తే దసరాకు (విజయదశమి) పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించనున్నారు. అక్టోబర్ 12 నుంచి అక్టోబర్ 21వ తేదీ వరకూ దసరా సెలవులు ఉంటాయి. మైనారిటీ విద్యాసంస్థలకు అక్టోబర్ 15 నుంచి సెలవులు ఇస్తారు. ఇక మైనార్టీ విద్యా సంస్థలకు డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 27 వరకూ క్రిస్మస్ సెలవులు ప్రకటించారు.
సాధారణ స్కూళ్లకు డిసెంబర్ 25వ తేదీ క్రిస్మస్ హాలీడే ఉంటుంది. సంక్రాంతి పండుగ సెలవుల విషయానికి వస్తే జనవరి 11 నుంచి జనవరి 17వ తేదీ వరకూ స్కూళ్లకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. మైనారిటీ విద్యాసంస్థలకు మాత్రం జనవరి 13 నుంచి హాలీడేస్ ప్రారంభమవుతాయని ఏపీ విద్యాశాఖ ప్రకటించింది.పరీక్షల షెడ్యూల్‌కి సంబంధించి ఆగస్టు నుంచి ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆగస్టు 3 నుంచి 6 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 1 , అక్టోబర్ 5 నుంచి 8వ తేదీ వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 2 , జనవరి 4 నుంచి 7 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 3, ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 11 వరకు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 4 పరీక్షలు నిర్వహిస్తారు.
సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల విషయానికి వస్తే నవంబర్ 9 నుంచి నవంబర్ 20వ తేదీ వరకూ సమ్మేటివ్ అసెస్‌మెంట్ 1, ఏప్రిల్ 3 నుంచి 17వ తేదీ వరకూ సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు ఉంటాయి.
పది విద్యార్థుల కోసం ప్రత్యేక షెడ్యూల్‌ను రూపొందించారు. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ పదో తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 9వ తేదీ వరకూ పదో తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్టులు, 9వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు ఉంటాయి. మార్చి 15 నుంచి మార్చి 31 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేలా ఏపీ విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్ రూపొందించారు.

### వారం - వర్జ్యం

13-06-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, మృగశిర కార్తె
త్రయోదశి సా.4.04
కృత్తిక రా.1.15
వర్జ్యం : మ.2.40-సా.4.04
దు.తె.5.34 - 7.14
శుభసమయం : ఉ.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** జీవిత భాగస్వామితో విభేదాలు రాకుండా సామరస్యంగా ఉండేటట్లుగా మెలగడం చెప్పదగినది.

**మిథునం:** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. ఆర్థికంగా చెప్పుకోదగిన ఇబ్బందులు ఉండవు.ఆత్మ విమర్శ చేసుకుంటారు.

**కర్కాటకం:** పెట్టుబడులకు తగిన ఫలితం దక్కుతుంది. కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వస్త్రలాభం.

**సింహం:** ఋణాలు తీరి ఊరట చెందుతారు. కొన్ని అవకాశాలు అను కోకుండా లాభిస్తాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వ్యాపారంలో రోటేషన్ బాగుంటుంది. వాహనసౌఖ్యం.

**తుల :** ఆర్థికంగా లాభం కూర్చే వ్యవహారాలు అనుకూలిస్తాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** కాంట్రాక్టులు కొత్తవి వస్తాయి. చేస్తున్న వాటి పురోగతి బాగుంటుంది. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**ధనుస్సు:** కళాసాహిత్య రంగాలలోని వారికి నూతన అవకాశాలు పేరు, ప్రఖ్యాతి కలుగుతాయి. వివాహ యత్నాలు.

**మకరం :** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. ఇంటా బయట మీదే పై చేయిగా నిలుస్తుంది. వస్త్రలాభం.

**కుంభం:** చెప్పుడు మాటలు విని మంచి స్నేహితులను దూరం చేసుకునే అవకాశం వుంది. జాగ్రత్త వహించండి.

**మీనం:** అనేకాంశాలు అనుకూలంగా ఉంటాయి. అయితే మాట తీరు వలన నష్టపోయే అవకాశాలు ఉంటాయి.కొత్త మిత్రులు పరిచయమవుతారు.

\- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లక్ష కోట్లతో మిషన్ రాయలసీమ

### ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని

### అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వ విధానం: మంత్రి లోకేష్

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో"మిషన్ రాయలసీమ' అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఐటి ఉన్నతవిద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఒక కుటుంబంలా పనిచేయాలని, చిన్న చిన్న సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. గుజరాత్, ఒడిశా రాష్ట్రాల మాదిరిగా ప్రభుత్వ కొనసాగింపు వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని, పెట్టు బడులు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. పెన్షన్‌ను రెండువేలరూపాయలనుండి ఒకేసారి 4వేల రూపాయలకు పెంచామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, 16,347 డీఎస్సీ పోస్టులతో పాటు 6వేల కానిస్టేబుల్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా మరో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం,,దీపం2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలతో జనరంజక పాలన అందిస్తున్నామన్నారు. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ప్రపంచంలో భారత్‌కు గౌరవం పెరిగిందని లోకేశ్ అన్నారు. ఏపీలో ఉన్నది సాధారణ డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని అభివర్ణించారు.కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రశాంతత నెలకొందని, గతంలో ఉన్నట్లుగా దాడులు, హత్యలు, రాజకీయ వేధింపులు, అసభ్య రాజకీయ సంస్కృతి ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా చంద్రగిరి గడ్డపై తాను చేసిన హెచ్చరికను గుర్తుచేస్తూ, తిరుమల వేంకటేశ్వర స్వామి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని అప్పటి ప్రభుత్వాన్ని హెచ్చరించానని, దేవుడితో పెట్టుకున్నవారి పరిస్థితి ఏమైందో ప్రజలు ఆలోచించాలని అన్నారు.
ఎన్టీరామారావు రాయలసీమ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, తెలుగు గంగ, గాలేరునగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడంతో పాటు మహిళల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం, నిత్య అన్నదానం వంటి కార్యక్రమాలు ప్రారంభించారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాల్లో చంద్రబాబు నాయుడుని విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్, బౌలర్లు మారినా బ్యాట్స్‌మన్ ఒకరే అన్నట్లుగా అభివృద్ధి రాజకీయాల్లో చంద్రబాబుకి ప్రత్యామ్నాయం లేదన్నారు. బిందు సేద్యం, హంద్రీనీవా, సుజల స్రవంతి వంటి కార్యక్రమాల ద్వారా రాయలసీమను అభివృద్ధి పథంలో నడిపించారని, ఇప్పుడు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో "మిషన్ రాయలసీమ" ప్రారంభించబోతున్నారని తెలిపారు. 2019-2024 మధ్య రాష్ట్రంలో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, అమర్‌నాథ్ గౌడ్, డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, మిస్బా కుటుంబం వంటి సంఘటనలను ఉదాహరణగా పేర్కొంటూ, గత ప్రభుత్వ పాలనలో జరిగిన అన్యాయాలను ప్రజలు మరవలేదన్నారు."వై నాట్ 175" అన్నవారికి ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేస్తూ తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కొందరు రప్పారప్పా అంటూ హెచ్చరికలు చేస్తున్నారని, చట్టవ్యతిరేక చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.రెడ్‌బుక్ తన పనితానుచేసుకెళుతుందని ఈ సందర్భంగా వక్కాణించారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల్లో వెనుకడుగు వేయలేదన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులను ఉత్తరాంధ్రకు, క్వాంటం వ్యాలీని కోస్తాంధ్రకు, రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ తయారీ పరిశ్రమలను రాయలసీమకు తీసుకువచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని చెప్పారు విశాఖ ఉక్కు పరిరక్షణలో ఎన్డీఏ ప్రభుత్వాల పాత్రను గుర్తుచేస్తూ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి విశాఖ ఉక్కును కాపాడారని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు శాశ్వత అండగా నిలుస్తామని హామీ ఇచ్చామన్నారు. శాశ్వత ఉద్యోగుల కుటుంబాలకు రూ.2 కోట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు ఒకకోటి చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశం ప్రతిష్ట పెరగడానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వమే కారణమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో "డబుల్ ఇంజన్ ప్రభుత్వం" ఉంటే, రాయలసీమకు రాయల్ ఎన్‌ఫీల్డ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, క్యారియర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు రావడం ఎన్డీఏ ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కొనసాగింపు అవసరమని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**జగన్‌కు సీసీడీ జబ్బుందని, జీ అంటే గొడ్డలి**

ప్రతిపక్ష నేత జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే జబ్బు ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. తాము కష్టపడి గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తే, వాటిని తానే తెచ్చానని ప్రెస్‌మీట్ పెట్టి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. "ఇంకొంత కాలం సమయం ఇస్తే, ఆగస్టు 15న ప్రెస్‌మీట్ పెట్టి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మా తాతేనని ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమది గూగుల్ అయితే వాళ్లది గొడ్డలని, తమది ఫైటర్ జెట్స్ అయితే వాళ్లది ఫ్యాక్షన్ అని, తమది కియా అయితే వాళ్లది కిడ్నాప్ అని పోల్చారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఐరోపాలో ఇరాన్‌తో డీల్‌పై సంతకాలు

### ఓవల్ ఆఫీసులో ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 12:** అమెరికా, ఇరాన్‌ల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెర పడనున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు ఒక గొప్ప ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఒప్పందంపై సంతకాలు పూర్తయిన వెంటనే హార్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, ఇది కొద్ది రోజుల్లోనే జరగవచ్చని ఆయన తెలిపారు. ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్‌తో యుద్ధం విషయంలో మేము ఒక గొప్ప పరిష్కారానికి వచ్చాము. బహుశా ఈ వారాంతంలో ఐరోపాలో ఈ ఒప్పందంపై సంతకాలు జరగవచ్చని ట్రంప్ పేర్కొన్నారు. ఈ శాంతి ఒప్పందంలోని చివరి అంశాలకు ఆమోదం లభించడంతో ఇరాన్‌పై కొత్తగా చేయాలనుకున్న దాడులను రద్దు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# అవాంతరాలులేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** ప్రజలకు అవాంతరాలు లేని నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది కృషిచేయాలని సియం ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఆర్‌డిఎస్‌ఎస్ నష్టాల తగ్గింపు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు చెప్పారు. ఫీడర్ విభజన, అధికలోడ్ ఉన్న ఫీడర్ల విభజన, పాత, శిధిలావస్థకు చేరిన కండక్టర్‌ల మార్పిడి, విద్యుత్ మౌలిక సదుపాయల బలోపేతం వంటి పనులపై త్ర్యేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని డిస్కంలలో నమోద వుతున్న భౌతిక, ఆర్థిక పురోగతి, విద్యుత్ నాణ్యత, సరఫరా విశ్వసనీయత, కార్యనిర్వహణ సామర్థ్యాల మెరుగుదలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేరొ ్కన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిం చేందుకు చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలన్నారు. ఆమోదింపబడిన అన్ని పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు.


## FORMAT C-7

(For Political Party to Publish in website, Newspaper, TV)

**Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also to why other individuals without criminal antecedents could not be selected as candidates.**

(As per the Commission's directions issued in Pursuance of the order Dt.13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition (C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of the Political Party : **JANASENA PARTY**
Name of Election : **To the Council of States (Rajya Sabha) by the Members of the Legislative Assembly**
Name of State / UT : **Andhra Pradesh**
Name of the Candidate : **Lingamaneni Ramesh**

| Sl.No | | | |
|---|---|---|---|
| 1. | Criminal Antecedents | | |
| A. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.292/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| B. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.294/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| C. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.296/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| D. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.311/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.15836/2024 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.03.01.2025 and extended vide Order Dt.06.05.2026 |
| E. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.313/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| F. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.314/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| G. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.315/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| H. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.345/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.284/2025 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.24.01.2025 and extended vide Order Dt.06.05.2026. |
| I. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.819/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| J. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1160/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| K. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1192/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| 2. | The reasons for the Selection of the Candidate, Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere winnability at the Polls (Not more than 100 Words) | | Sri.Lingamaneni Ramesh has been selected in recognition of his distinguished achievements as an entrepreneur, institution builder and philanthropist, and for his proven contribution to economic development, infrastructure growth and social welfare. He has consistently supported initiatives in education, healthcare and community development, demonstrating a sustained commitment to public service. Associated with Jana Sena Party since its formative years, he has shown unwavering dedication, integrity and loyalty to its ideals. His extensive experience in industry, governance-related matters and public affairs is expected to contribute valuable practical insights and informed perspectives to the deliberations of the Rajya Sabha. |
| 3. | Reasons as to why other individuals without Criminal antecedents could not be selected as Candidates (Not More than 100 Words) | | Upon a comparative assessment of merit, experience, contribution to public life and suitability for parliamentary responsibilities, Sri.Lingamaneni Ramesh was found to be the most appropriate candidate. The pending cases against him primarily arise from complaints under Section 138 of the Negotiable Instruments Act in connection with his position as Director of a company and do not involve allegations of moral turpitude, violence, corruption or offences against society. Moreover, one of the similar cases has already been quashed by the Hon'ble High Court of Telangana at Hyderabad, while in two other matters, proceedings are presently stayed and orders have been reserved. His distinguished professional achievements, philanthropic contributions and long-standing commitment to the Party's ideals outweighed such considerations. |

**RAM TALLURI, GENERAL SECRETARY, JANASENA PARTY.**


# తిరుమల సమాచారం



తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న హైకోర్టు సిజె గిల్

## శ్రీవారి దర్శనంతో మనసు ఎంతో అనుభూతి

● హైకోర్టు సిజె జస్టిస్ లీసా గిల్

**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడంతో మనసు అనుభూతి కలిగిందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ తెలిపారు. సిజెగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆమె కుటుంబంతో కలసి తొలిసారిగా శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఆలయ మహాద్వారం వద్ద జస్టిస్ లీసా గిల్‌కు టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. అనంతరం ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. ఆమెకు, కుటుంబసభ్యులకు పండితులు వేదాశీర్వచనం అందించగా ఇఒ, అదనపు ఇఒ తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

## శ్రీవారి సేవలో ముఖేశ్ అంబానీ



**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ కుటుంబంతో కలసి శుక్రవారం వేకువజామున తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంబానీ కుటుంబం తిరుమలేశునికి అత్యంత భక్తివిశ్వాసం కలిగి ఉన్నారు. శుక్రవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో ముఖేష్ అంబానీ, కుమారుడు అనంత్ అంబానీ, కోడలు రాధికతో కలిసి ఆయన శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబానీ కుటుంబం తిరుమల ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి అధికారులు స్వాగతం పలికారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్వయంగా ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం చెప్పి, శ్రీవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంబానీ కుటుంబం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ మార్గం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదిస్తూ వేద మంత్రోచ్చారణల మధ్య అంబానీ కుటుంబానికి ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

## రాష్ట్రానికి శుభాలు కలగాలని వేడుకున్నా

● రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**తిరుమల, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుందని, అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతోందని రాష్ట్రసమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. తిరుపతిలో జరిగే కార్యక్రమానికి హాజరుకావడానికి తిరుమలకు వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శివయ్య సేవలో బీహార్ డి.సిఎం పూజలు



బీహార్ ఉపముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న ఇఒ

**శ్రీకాళహస్తి, జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని శుక్రవారం బీహార్ ఉపమ్యుమంత్రి విజయ్‌కుమార్ చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## అనంత్ అంబానీ రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను ప్రపంచాన్ని శాసిస్తున్న రిలయన్స్ సంస్థకు చెందిన అనంత్ అంబాని కుటుంబసభ్యులతో కలసి జరిపించుకున్నారు. వారికి ఆలయంలోని స్వామి గర్భగుడి సమీపంలోని సహస్ర లింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. అనంత్ అంబాని కుటుంబసభ్యులతో రాగా వారికి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ మర్యాదలతో ఆలయ ఇఒ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. వారికి ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్టు కొనుగోలు చేసి ప్రత్యేక వేదపండితులతో పూజలు జరిపించారు.

# రాబోయే మూడేళ్లలో విద్యుత్తు చార్జీలు పెంచం

● విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను రెండేళ్లలో గాడిన పెట్టాం ● మంత్రి గొట్టిపాటి



**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు చార్జీలను ఎట్టి పరిస్థితుల్లోను పెంచేది లేదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న విద్యుత్ రంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా పునరుద్ధ రించిందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థలో సృష్టించిన విధ్వంసాన్ని కేవలం రెండేళ్లలోనే సరిదిద్ది, పట్టాలెక్కించామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచ లేదన్నారు. రాబోయే మూడేళ్ల లో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వినియోగ దారులపై అదనపు భారం మోపిన ట్రూ అప్ విధానానికి స్వస్తి పలికి, చరిత్రలోనే మొదటిసారిగా ట్రూ డౌన్ విధానాన్ని తీసు కువచ్చామని తెలి పారు. దీని ద్వారా యూనిట్‌కు 13 పైసల చొప్పున ఛార్జీలను తగ్గించి, ప్రజలకు రూ.4,498 కోట్ల మేర ఉప శమనం కలిగించామని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం తన ఐదేళ్ల కాలంలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని మంత్రి ధ్వజమెత్తారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లను అందించడానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. విద్యుత్ ఉత్పాదనను గణనీయంగా పెంచడం ద్వారా, బయటి రాష్ట్రాల నుండి కొనుగోలు చేసే ఖరీదైన విద్యుత్ భారాన్ని తగ్గించామన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 160 గిగావాట్ల విద్యుత్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆర్‌డిఎస్‌ఎస్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నా మని, విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు కొత్త సబ్‌స్టేష న్లు, ట్రాన్స్ మిషన్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. దీనితో విద్యుత్ అంతరాయాలు, లోఓల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# స్మార్ట్‌సిటీలో కుళ్లిన మాంసం

● ఆహార పదార్థాలపై ఆకస్మిక తనిఖీల్లో విస్తుబోయే నిజాలు వెలుగులోకి



**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం, స్మార్ట్‌సిటీలో కుళ్ళిన మాంసం... వారం పది రోజుల క్రిందట సేకరించిన పొట్టేలు, మేక మాంసంతో బాటు వాటి తలలు, కాళ్ళు కుళ్ళిపోయి విక్రయించే వాటిపై శుక్రవారం మధ్యాహ్నం మెరుపు దాడులు జరిగాయి. పరిశుభ్రతకు మారుపేరుగా నిలవాల్సి న తిరుపతినగరంలో ఈ దారుణం వెలుగుచూడటంతో మాంస ప్రియులకే గాక యాత్రికులు వాంతులు చేసుకునే పరిస్థితి కనిపించింది.

తిరుపతిలో పి.పి. చావడి మాంసం మార్కెట్ కేంద్రంగా జరుగుతున్న కుళ్లిన మేక, గొర్రె తలలు, కాళ్ల సరఫరా ఉదంతం వెలుగు చూడటంతో ఇంతకాలం నడచిన దందాకు చెక్‌పెట్టారు. చెన్నై, హైదరాబాద్ నుంచి కుళ్లిన తలకాయ మాంసం దిగుమతి చేసుకుని ప్రముఖ మెస్‌లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం బయటకు పొక్కింది. దీంతో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో మరోసారి నకిలీ, నిల్వ ఉంచిన మాంసం కలకలం రేపింది. నగరంలోని పి.పి. చావడి మటన్ మార్కెట్ వేదికగా పెద్ద ఎత్తున సాగుతున్న కుళ్లిన మాంసం నెట్‌వర్క్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు రట్టు చేశారు. చెన్నై, హైదరాబాద్ మహానగరాల్లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన, పాచిపోయిన మేక, గొర్రె తలలు, కాళ్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరుపతికి తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

సుమారు వెయ్యి కిలోల (ఒక టన్ను) బరువున్న ఈ పాచిపోయిన, కుళ్లబట్టి తీవ్ర దుర్వాసన వస్తున్న మాంసాన్ని నగరంలోని పలు హోటళ్లు, మెస్‌లకు సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ముఖ్యంగా నగరంలో నిత్యం వేలాదిమంది భోజనం చేసే పలు మెస్‌లు ప్రముఖ తిండి కేంద్రాలకు ఈ నాసిరకం, ప్రమాదకరమైన తలకాయ మాంసం, పాయా (కాళ్లు) సరఫరా అవుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు:**

మెట్రో నగరాల్లో విక్రయించకుండా నిల్వ ఉంచిన వ్యర్థాలను, గడువు ముగిసిన మాంసాన్ని రసాయనాలు చల్లి తిరుపతి మార్కెట్‌కు తరలిస్తున్నట్లు అధికారులకు పక్కా సమాచారం అందింది. దీనిపై రంగంలోకి దిగిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఫుడ్ సేఫ్టీ అధికారులు పి.పి. చావడి మార్కెట్‌తో పాటు సదరు హోటళ్ల స్టోరేజ్ రూముల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫ్రీజర్లలో ఎటువంటి లేబుళ్లు, తయారీ తేదీలు లేకుండా కుళ్లిపోయి, రంగు మారిన స్థితిలో ఉన్న తలలు, కాళ్లను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు ఈ నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటువంటి కుళ్లిన, బ్యాక్టీరియా (సాల్మొనెల్లా, ఈకోలి) చేరిన మాంసాన్ని తినడం వల్ల తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, గ్యాస్ట్రోఎంటరైటిస్ వంటి జీర్ణకోశ వ్యాధులు వస్తాయని, ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతోబాటు రూ.3 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు న్యాయమూర్తి నరసింహామూర్తి శుక్రవారం తీర్పునిచ్చారు.

శేషాచలం అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష ్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. 2018 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ ఫారెస్ట్ బీట్ అటవీ పరిధిలోని చామల రేంజ్‌లో అరెస్టయ్యారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
తెనాలి బజార్ బ్రాంచ్-12871, తెనాలి, గుంటూరు జిల్లా-522201.

(రూల్ 8(1)) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి NPA: MC-SBI HOME LOAN A/c No: **35309930153 కొరకు రూ.8,27,632/- (అక్షరాల ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.06.04.2026** నుండి వడ్డీతో కలిపి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ ఈమని శ్రీనివాస్, తండ్రి: వెంకటేశ్వరరావు,** డి నెం. 4-159, చినరావూరు, దమయంతి నిలయం, కుమ్మరి బజార్, తెనాలి, గుంటూరు (జిల్లా), ఆం.ప్ర-522201. **మరొక చిరునామా:** డి నెం.79-18/8/1, ఓంకార్ వీధి, తిలక్ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర-533103 వారిని కోరుతూ **తేది.06.04.2026 న డిమాండ్ నోటీసును** జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన రూల్ 8 ప్రకారం అతడు/ఆమె దిగువ వివరించిన ఆస్తిని తేది **08.06.2026** న **స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారులు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **రూ.8,27,632/-** మరియు **తేది.06.04.2026** నుండి తదుపరి వడ్డీతో కలిపి ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ ఈమని శ్రీనివాస్, తండ్రి: వెంకటేశ్వర రావు గారి పేరు మీద ఉన్న ఆస్తి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.6277/2015, తేది.29-10-2015 ప్రకారం.**

గుంటూరు జిల్లా, తెనాలి జిల్లా రిజిస్ట్రార్, తెనాలి మండలం, ఙగ్గడిగుంటపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, చినరావూరు గ్రామం, డి నెం.115/3, రీ-సర్వే డి నెం.115/3A నందు విస్తీర్ణం 240-00 చ॥గ॥లు లేదా 201-50 చ॥మీ॥లులోని ఇంటి స్థలం మరియు దానిపై తదుపరి నిర్మించబడిన RCC రూఫ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల డాబా ఇల్లు (ఆస్తి పన్ను డిమాండ్ నోటీసు ప్రకారం) డోర్ నెం. 4-159 తో కలదు. **హద్దులు: తూర్పు:** రాయపూడి వెంకట రావు గారి ఆస్తి - 33-00 అ॥లు, **దక్షిణం:** 9 అ॥ల వెడల్పు గల ఉమ్మడి బజారు - 55-00 అ॥లు, **పడమర:** 12 అ॥ల వెడల్పు గల ఉమ్మడి బజారు - 39-00 అ॥లు, **ఉత్తరం:** 9 అ॥ల వెడల్పు గల ఉమ్మడి బజారు - 65-00 అ॥లు.

పైన పేర్కొన్న హద్దుల యందు విస్తీర్ణం 240-00 చ॥గ॥లు లేదా 201-50 చ॥మీ॥ల ఇంటి స్థలం మరియు దానిపై తదుపరి నిర్మించబడిన RCC రూఫ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల డాబా ఇల్లు మాత్రమే.

తేది : 08.06.2026
ప్రదేశం : తెనాలి

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Tender Notice No.02/2026-27/CE(GVMC)/SE-GWK/E.E-GWK, Dt:11-06-2026

No. of Works : 1 Nos
Value of Works : Rs.854.62 Lakhs
Down Load Starting Date : 12.06.2026 @ 02.00 P.M.,
Down Load Ending Date : 26.06.2026 @ 03.00 P.M.,

*Note:* Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-Gwk (Contact No.98489 33235) For Commissioner, (GVMC)

**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites tenders on the e-Procurement platform from the "Eligible Contrators" for various developmental works under **General Funds and 15th FC Grant** vide IFB Nos: 19 to 38/TPT/26-27/15th FC/TO and IFB Nos: 39 to 57/TPT/26-27/GEN/TO, Dated: 09-06-2026.

**Total No. of Works is 39 with a total ECV of Rs.674.10 lakhs.**

For further particulars please contact Municipal Engineer/ Technical officer during office working hours (or) visit e-Procurement platform: https//tender.apeprocurement. gov.in.

**Commissioner**
**Municipal Corporation, Tirupati**

13-6pg4.qxd OK:13-6pg4.qxd 1/1/02 7:01 AM Page 1



వార్త

శత్రువుని జయించినవాడు విజేత కాదు, శత్రుత్వాన్ని జయించినవాడే నిజమైన విజేత.

న- స్వామి వివేకానంద

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి, పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపార రూపం దాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరించిపోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో కాంట్రాక్టర్లు, వ్యాపారాలు చేసేవారితోపాటు అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యం గల అధికారులున్నా రానురాను ప్రభుత్వ విద్య పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో అవి సేవలు అందించేవి. నిర్వాహకులుసామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ రంగంలోని పాఠశాలల్లో కూడా విద్యాబోధన అంతో ఇంతో పటిష్టంగా నడిచేది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బీదా, బిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతిలేని వారు మరో దారి లేనివారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు. ప్రైవేట్ విద్యావ్యాపారం గ్రామాలకు విస్తరించింది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవలకాలంలో యేడాదియేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. ఈ యేడాది కూడా రాబోయేవిద్యాసంవత్సరంలో దాదాపు లక్షమందికి పైగా విద్యార్థులు తగ్గిపోయే ప్రమాదం ఉందని సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ తగ్గడం ఇప్పటికిప్పుడు మొదలు కాలేదు. గత ఐదారేళ్లుగా పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్ఫైలక్షల డెబ్భైఎనిమిది వేల మందికిపైగా ఉంటే ప్రైవేట్ బడుల్లో ఇరవైఎనిమిది లక్షల అరవైఏడువేల మంది వరకు ఉన్నారు. అయితే 2022-23 విద్యాసంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్లో విద్యార్థుల సంఖ్య తగ్గి, ప్రైవేట్ స్కూళ్లల్లో పెరిగిపోయింది. సర్కారు బడుల కంటే ప్రైవేట్ స్కూళ్లల్లో దాదాపు రెండు లక్షల మందికిపైగా అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్‌లో చేరేవారి సంఖ్య మరింతగా పడిపోయింది. సర్కారు బడుల్లో ఇరవైఆరు లక్షల ముప్ఫైఆరువేల ఆరువందల ముప్ఫైకి పరిమితం కాగా, ప్రైవేట్‌బడుల్లో ముప్ఫైనాలుగు లక్షలకుపైగా పెరిగిపోయింది. దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లల్లో ఏడు లక్షలకుపైగా ఎక్కువ ప్రవేశాలు లభించాయి. ఈ యేడాది పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. దాదాపు సర్కారు స్కూళ్లలో లక్షా ఇరవై వేల మంది తగ్గిపోతున్నట్లు చెప్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ పరిస్థితికి కారకులెవరు? కారణాలు ఏమిటి అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియంది కాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, ప్రోత్సాహకాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. బడి బాట, మధ్యాహ్నభోజన పథకం, ఉచిత పుస్తకాలు లాంటిఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నాలు చేస్తున్నాఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. వీటన్నిటి మించి వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో ప్రధానంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా అందరికీ విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఆరేళ్ల నుంచి పధ్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ రంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్తులో ఎలాంటి విపరీత ధోరణులు చోటు చేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతున్నాయి. ప్రభుత్వ రంగంలో విద్యాప్రమాణాలు పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

విగ్రహాన్ని దేవునిగా తలచి పూజించడం శ్రేష్ఠం. దేవుణ్ణి విగ్రహంగా భావించడం దోషం.



డబ్ల్యు. ఎమర్సన్

# మోసాల సుడిగుండంలో బ్యాంకులు!

**ఇటీవల కాలంలో కూడా బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు సాధారణ ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఎన్ని చట్టాలున్నా, నిబంధనలను ఎంత కఠినతరం చేసినా, తనిఖీ వ్యవస్థలు వాటిని అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలాది రూపాయలు జీతభత్యాల రూపేణా వేతనాలు తీసుకుంటున్నా, అధికారగణం ఉన్నా దోపిడీ మాత్రం ఆగడం లేదు. చట్టాలన్నా, నిబంధనలన్నా జంకుబొంకు లేకుండాపోతున్నాయి. అంతేకాదు అటు దర్యాప్తు అధికారుల పట్ల కూడా పెద్దగా భయభక్తులు కన్పించడం లేదు. కర్ర లేని వారిని గొర్రె కూడా కరుస్తుందంటారు అలా ఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి.**

దామెర్ల సాయిబాబ

ఒక్క మాట

ఒకసారి మోసపోతే దగా చేసినవారి తప్పు. రెండోసారి దగాపడితే మోసపోయినవారిది కూడా తప్పంటారు పెద్దలు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వందలసార్లు మోసపోతూనే ఉన్నాం. అధికారంలో ఎవరున్నా, కారణాలు, కారకులు ఎవరైనా, ఈ దోపిడీ యథేచ్ఛగానే జరుగుతున్నది. ఎన్ని వేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో ఉన్న ప్రజాసొమ్మును భోంచేయడం, అందులో కొందరు విదేశాలకు పారిపోవడం పరిపాటిగా మారిపోతున్నది. వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ కానీ, అంతకు ముందు పారిశ్రామికవేత్త విజయమాల్యా కానీ బ్యాంకులను వేలాది కోట్ల రూపాయల మోసం చేసి ఇప్ప టికి ఒకటిన్నర దశాబ్దం దాటిపోయినా ఇప్పటివరకు వారిపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరం. వారే కాదు వారి సన్నిహితులు దేశ సరిహద్దులు దాటిపోయిన తర్వాత కానీ సంబంధిత యంత్రాంగం కళ్లు తెరవలేదు. ఇటీవల కాలంలో కూడా బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు సాధారణ ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఎన్ని చట్టాలున్నా, నిబంధనలను ఎంత కఠినతరం చేసినా, తనిఖీ వ్యవస్థలువాటిని అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలాది రూపాయలు జీతభత్యాల రూపేణా వేతనాలు తీసు కుంటున్నా, అధికారగణం ఉన్నా దోపిడీ మాత్రం ఆగడం లేదు. చట్టాలన్నా, నిబంధనలన్నా జంకు బొంకు లేకుండాపోతున్నాయి. అంతేకాదు అటు దర్యాప్తు అధికారుల పట్ల కూడా పెద్దగా భయభక్తులు కన్పించడం లేదు. కర్రలేని వారిని గొర్రె కూడా కరుస్తుందంటారు. అలా ఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. వేల కోట్ల రూపా యలు దగా చేశారని ఆరోపణలు ఎదుర్కొంటూ విదేశాల్లో జల్సాగా జీవనం గడుపుతున్న బడా వ్యాపారి ఒకరు తాను ఏమీ తప్పు చేయలేదని, ఎలాంటి మోసానికి పాల్పడలేదని బహిరంగంగానే గత వారంలో వ్యాఖ్యానించారు. చేసివుంటే ఇప్పటివరకు తనపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారన్నట్లుగా మాట్లాడారు. తాను నిజంగా తప్పు చేసి ఉంటే అంతపెద్ద దేశ యంత్రాంగం నుండి తప్పించుకోవడం సాధ్యం కాదన్నారు. ఆయనే కాదు బ్యాంకులను దగాచేసిన వారెందరో అలానే మాట్లాడుతున్నారు. చట్టంలో కూడా కొన్ని లోపాలున్నాయనే వాదన కూడా నిజమే కావొచ్చు. మన రాజ్యాంగ నిర్మాతలు కుల, మత, వర్గ,లింగ భేదాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగాఅమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. ఇక చట్టం అప్పటిపరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలకు కాలానుగుణంగా సవరించాలనే దర్యాప్తు అధికారుల వాదన కూడా సమంజసమే కావొచ్చు. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నది పరిశీలించాల్సిన విషయం. ధనిక, పేద అని తేడా లేకుండా ఉన్న చట్టాలను ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ప్రశ్న. నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారు? వారిని ఏదో నేరంలో అదుపులోకి తీసుకున్నప్పుడు ఎలా ప్రవర్తిస్తారు? అలాగే ఘరానా పెద్దల విషయంలో ఎలాంటి ట్రీట్మెంట్ ఇస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. అందుకే వైట్‌కాలర్ నేరాలు పెరిగిపోతున్నాయి. కోట్ల కొద్దీ దోచేస్తున్నారు. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా కేసునే తీసుకుందాం. ఆయన మోసం 2011లో ఆరంభమైంది. అయినా 2016 వరకు ఫిర్యాదు చేయడానికి కూడా బ్యాంకులు ముందుకు రాలేదు. ఆయన వెనుక ఉన్న రాజకీయ శక్తి అలాంటిది. భారతీయ బ్యాంకులకు ఆయన తొమ్మిదివేల కోట్లకుపైగా టోకరా వేశారని అభియోగం. 2016లో కొన్ని బ్యాంకులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. విదేశాలకు వెళ్లకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరాయి. న్యాయస్థానం స్పందించేలోగా ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. 2017లో లండన్‌లో అరెస్టు అయిన వెంటనే బెయిల్ దొరికింది. భారత్‌కు తీసుకొచ్చేందుకు దర్యాప్తు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఇప్పుడు వడ్డీతో కలిపి దాదాపు ఆ అప్పు ఇరవైవేల కోట్లకుపైగా చేరి ఉండవచ్చు. ఆ సంగతి అటుంచితే కేసు దర్యాప్తునకు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో, ఎంత వ్యయప్రయాసలకు లోనవుతున్నారో లెక్కకు అందదు. ఇక సాఫ్ట్‌వేర్ కంపెనీ సలహాదారుగా పనిచేసిన ఒక ప్రముఖుడు ఆదాయపు పన్ను ఎగవేయడంలో బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్‌లో పెద్దఎత్తున లావాదేవీలు జరిపాడు. భారీ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయుధాల వ్యాపారంలో అత్యంత వివాదాస్పదుడిగా పేరొందిన మరొక ప్రముఖుడి ఇంటిపై జరిపిన దాడుల్లో రక్షణ శాఖ కొనుగోలుకు సంబంధించిన అత్యంత రహస్య కీలక సమాచారం లభించింది. అధికారిక రహస్యాల చట్టాల కింద ఢిల్లీలోని న్యాయస్థానం ఆయనను నేరస్తుడిగా ప్రకటించింది. దర్యాప్తు అధికారులు అప్రమత్తం అయ్యేలోపు ఆయనా విదేశాలకు వెళ్లిపోయాడు. ఇలా ఎన్నో కేసులను ఉదహరించవచ్చు. ఇక బినామీ కంపెనీల పేరుతో ఖాతాలు తెరిచి బ్యాంకులను మోసం చేశాడన్న ఆరోపణలపై ఒక బ్యాంకు డైరెక్టర్‌నే అరెస్టు చేశారు. మరొక బ్యాంకు పూణె జోన్ మాజీ అధిపతి దాదాపు ఎనిమిది కోట్ల రూపాయలకుపైగా దగాకు సహకరించాడన్ని సిబిఐ గతంలో అరెస్టు చేసింది. ఈ బ్యాంకు, ఆ బ్యాంకు అని కాదు. అన్ని బ్యాంకులు మోసాలకు గురైపోతున్నాయి. గుజరాత్‌కు సంబంధించిన ఒక షిప్‌యార్డ్ లిమిటెడ్ సంస్థ ఇరవైరెండువేల కోట్ల రూపాయలకుపైగా బ్యాంకులకు ఎగనామం పెట్టింది. ఆ సంస్థ చేతిలో మోసపోయింది ఒకటో, రెండో కాదు. ఏకంగా ఇరవై ఎనిమిది బ్యాంకుల కనార్షియంకు కుచ్చుటోపీ పెట్టింది. ఈ దగా ఒకటి, రెండేళ్లు జరగలేదు. ఎన్నో ఏళ్లుగా కొనసాగినా సంస్థలకు బ్యాంకుల నుండి తీసుకున్న డబ్బు మళ్లిస్తున్నా పసిగట్టలేకపోయారంటే ఏమనుకోవాలి. ఇలా చెప్పుకుంటూపోతే గత రెండు,మూడు దశాబ్దాలుగా బ్యాంకులను మోసం చేసే ఘరానా పెద్దలు పెరిగిపోతున్నారు. ఇందులో కొన్ని సందర్భాల్లో ఆయా బ్యాంకులకు సంబంధించిన కొందరు అధికారులు కూడా వారితో చేతులు కలుపుతున్నారనేది కాదనలేని వాస్తవం. కేవలం రెండేళ్ల వ్యవధిలో ఐదువేల మందికి పైగా బ్యాంకు ఉద్యోగులు రకరకాలు మోసాలు చేసినట్లు రిజర్వుబాంకు గతంలో గుర్తించింది. బ్యాంకుల్లో ఇంటి దొంగలను నియంత్రించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. బ్యాంకులకు వెళ్లి అప్పు కావాలంటే సామాన్యులను సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటారు. ఇచ్చే రుణానికి నాలుగు రెట్లు అదనంగా విలువ ఉన్న ఆస్తులను తనఖా పెట్టుకుంటారు. వాయిదాల ప్రకారం కిస్తీలు కట్టకపోతే ఎన్‌పిఎ అంటూ, ఆస్తుల రికవరీ పత్రికా ప్రకటన ఇచ్చి నానా యాగీ చేస్తారు. ఇటీవల కాలంలో అప్పుల వసూళ్లకు బ్యాంకు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులు అయితే ఆ అప్పులను వసూలు చేయడంలో ప్రైవేట్ వ్యాపారులను మించిపోతున్నాయి. కేవలం పది, ఇరవై వేల రూపాయలు కిస్తీ కట్టలేక, బ్యాంకుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన అన్నదాతలు ఎందరో ఉన్నారు. అదే బ్యాంకు యాజమాన్యాలు పెద్దల విషయంలో ఇందుకు పూర్తివిరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. రాజకీయ పలుకుబడో లేక లక్ష్మీపుత్రులుగా మారితేనో తమను ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతు న్నది. అందుకే ఒకరిని మించి ఒకరు పోటీపడి ఇటు ప్రజ లను, అటు బ్యాంకులను మోసంచేసి కోట్లకు పడగలెత్తు తున్నారు. ఇలాంటి మోసం చేసేవారిపై ఉక్కుపాదం మోపాలి. అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి.

# కార్మికుల భద్రతకు భరోసా ఏది?

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్యే విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్‌ఎంఎస్)లో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘోర దుర్ఘటనలో ఐదుగురు ఉద్యోగులతోపాటు ముగ్గురు కార్మికులు మృత్యువాత పడటం, మరో ఆరుగురు తీవ్రంగా కాలిన గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండటం, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటం అత్యంత బాధాకరం. ఈ ఘోర,పెను ప్రమాదం ఓ హృదయ విదారక ఘట్టంగా, ఎంతటి వారికైనా ఒక్క క్షణం గగుర్పాటుకు గురిచేసే ఈ విషాదకరమైన ఘటన ఎలా సంభవించింది అనే విషయానికి వస్తే 150టన్నుల ద్రవపు ఉక్కును మోసుకెళ్తున్న భారీ లాడేల్ నుంచి ద్రవపు ఉక్కు ఒక్కసారిగా విస్ఫోటకం చెంది పైకి ఎగిసిపడటం, తద్వారా అందులో ఉన్న సలసల కాగే ఉక్కు ద్రవం నేలపై చెల్లాచెదురుగా పడటంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అంతేకాదు లాడేల్ నుంచి ద్రవం తుళ్ళిన వేగానికి, ఉక్కు ద్రవం వేడికి అక్కడ ఉన్న భారీ క్రేన్ కూడా పూర్తిగా దగ్ధమై ఆ ప్రాంతమంతా క్షణాల్లో మంటలు వ్యాపించడంతో ప్లాంట్ ఒక్కసారిగా అగ్నిగుండంగా మారడాన్ని బట్టి ప్రమాదం అనేది ఏ స్థాయిలో ఎంతటి భారీ స్థాయిలో జరిగిందో మనం ఇట్టే ఊహించవచ్చు. అయితే దేశంలోని ఏ స్టీల్ ప్లాంట్‌లోనూ ఈ తరహా ప్రమాదం గతంలో సంభవించలేదని, లాడెల్ నుంచి ద్రవపు ఉక్కు లీకై మాత్రమే ప్రమాదాలు జరిగేవి, కానీ ఈసారి లాడెల్ నుంచి ద్రవపు ఉక్కు చిచ్చుబుడ్డిలా ఎగిసిపడి ఈ దారుణ దుర్ఘటనకు కారణ భూతమవ్వడం అత్యంత దురదృష్టకరమైన విషయం. గత రెండు నెలలుగా లాడెల్స్ నుంచి ద్రవపు ఉక్కు 27సార్లు లీక్‌కాగా పలుమార్లు కార్మికులు పెను ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. అయితే దేశంలోని స్టీల్ ప్లాంట్‌లలో లాడేల్‌లోని ఉక్కు ఎగిసిపడటం ఇదే ప్రథమమని కార్మిక సంఘాల ప్రతినిధులు చెబుతుండటం, పైగా ప్రాసెసింగ్ కోసం వాడే



రసాయనాలు నాణ్యత లేనివి కావడం వల్లే కెమికల్ రియాక్షన్ జరిగి ఈ తరహా దుర్ఘటన జరిగిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో వీటివెనుక ఉన్న నిజనిజాలు నిర్ధారణ చేయాల్సిన గురుతర బాధ్యత స్టీల్ ప్లాంట్ యజమాన్యం వారిపై, అదేమాదిరి ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఆ స్టీల్ ప్లాంట్ యజమాన్యం ఖచ్చితమైన చర్యలు తీసుకునేలా వారిపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాల్సిన కనీస బాధ్యత ప్రస్తుత కేంద్ర ఉక్కు శాఖపై ఎంతైనా వుంది. ఏదిఏమైన 20మంది ఉండాల్సిన పనిప్రదేశంలో కేవలం 12మందితో పని చేయించడం దారుణమని, పనికిరాని వ్యక్తులను డైరెక్టర్లుగా నియమించి భద్రతాప్రమాణాలు పాటించకుండా ఉత్పత్తి చేయడంవల్లే ఇలాంటి తీవ్రమైన ప్రమాదాలు జరుగుతున్నాయని విశాఖస్టీల్ ప్లాంట్ యాజమాన్యంపై అత్యంత తీవ్రవిమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వీటన్నింటిని ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించి, పర్యవేక్షణ గావించి, తనిఖీ చేసి మరీ ఈపొరపాట్లు మరోసారి పునరావృతంకాకుండా చూసుకోవాల్సిన గురుతర బాధ్యత విశాఖ స్టీల్ ప్లాంట్ యజమాన్యం వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఏమైనా కార్మికుల భద్రతపై ఏమాత్రం దృష్టిసారించకుండా కేవలం ఉత్పత్తి మాత్రమే లక్ష్యంగా కార్మికులపై ఒత్తిడి పెంచడం మూలాన ఇలాంటి ప్రమాదాలు తరచుగా చోటు చేసుకుంటున్నాయని పలువురు కార్మిక అనుబంధ సంఘాల నాయకులు స్టీల్ ప్లాంట్ యజమాన్యంపై తీవ్ర విమర్శలు చేస్తూన్న నేపథ్యంలో వీటన్నింటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత, కర్తవ్యం స్టీల్ ప్లాంట్ యజమాన్యంపై ఎంతైనా వుంది. అన్నింటికి మించి ఇలాంటి పెద్ద పెద్ద స్టీల్ ప్లాంట్ వంటి సంస్థలలో అయా యజమాన్యాలు అధిక లాభాలకు ఇచ్చేప్రాధాన్యత, కార్మిక భద్రతాప్రమాణాలకు ఇవ్వకుండా చేయడం మూలా నే ఇలాంటి గుండెల్ని పిండి చేసే ఘటనలు, కార్మికుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయే, దిగ్భ్రాంతికరమైన సంఘటనలు సంభవిస్తున్నాయి అనేమాట అక్షరసత్యం. కార్మికుల ప్రాణాలు గాలిలో దీపంలా మారుతుండటం, పెద్దపెద్దసంస్థల యజమాన్యాలు మాత్రంకోట్లకు పడగలు ఎత్తుతుండటం ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఓ తతంగం, ఓ సాధారణ పరిణామం

# హారిజంటల్ రిజర్వేషన్ల అసలు తత్వం

ఆచార్య దారపురెడ్డి సూర్యచంద్రరావు

డీఎస్సీ నియామకాల నేపథ్యంలో హారిజాంటల్ రిజర్వేషన్లపై ఉద్భవించిన వివాదం కేవలం కొన్ని ఉద్యోగాల కేటాయింపుల గురించినది కాదు. అది భారతదేశంలో రిజర్వేషన్ వ్యవస్థపై ఉన్న అవగాహన లోపాన్ని, సామాజిక న్యాయం గురించి మనం ఇంకా ఎంత పరిమితంగా ఆలోచిస్తున్నామో వెల్లడించింది. రిజర్వేషన్లు అంటే కేవలం శాతం లెక్కలు కాదని, ప్రాతినిధ్యం అనే ప్రజాస్వామ్య విలువను ప్రతిబింబించే వ్యవస్థ అని గుర్తుచేసింది. చాలా మందికి రిజర్వేషన్ అంటే కేవలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ వర్గాలకు కేటాయించిన సామాజిక కోటాలు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ, భారత రాజ్యాంగం ఆశించిన బహుముఖ సామాజిక న్యాయం అంతటితో ముగిసిపోదు. ఒకే సామాజిక వర్గానికి చెందిన మహిళ, వికలాంగుడు, మాజీ సైనికుడు లేదా క్రీడాకారుడు కూడా వ్యవస్థలో సమాన అవకాశాలు పొందాలనే ఉద్దేశంతో రూపొందించబడిన అత్యంత సంక్లిష్టమైన అంతర్గత రక్షణ వలయమే ఈ 'హారిజాంటల్ రిజర్వేషన్లు'. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(1), 16(4) పరిధిని విశ్లేషిస్తే సమానత్వానికి ఉన్న రెండు భిన్న కోణాలు స్పష్టమవుతాయి. చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించడం కోసం ప్రవేశపెట్టిన వర్టికల్ (సామాజిక) రిజర్వేషన్లు ఒక ఎత్తయితే, ఆయా వర్గాల లోపల మళ్లీ వెనుకబడిన ఉపవర్గాలకు రక్షణ కల్పించడం మరోఎత్తు. ఉదాహరణకు, ఒక నిర్దిష్ట సామాజిక వర్గంలో పురుషులతో పోలిస్తే మహిళలు, సాధారణ అభ్యర్థులతో పోలిస్తే దివ్యాంగులు మరింత వెనుకబడి ఉంటారు. కేవలం సామాజిక వర్గాల ఆధారంగానే సీట్లు కేటాయించుకుంటూపోతే, ఆయా వర్గాలలోని మహిళలకు, దివ్యాంగుల వంటి బలహీన ఉపవర్గాలకు అవకాశాలు దక్కకుండా పోతాయి. ఈ అంతర్గత అసమానతలను తొలగించేందుకే 'హారిజాంటల్ విధానం' రూపుదిద్దుకుంది. సూక్ష్మ సాంకేతిక వ్యత్యాసం అర్థం కాకపోవడం వల్లే నియామకాల ప్రతిసారీ వివాదాలు, కోర్టు కేసులు ముసురుకుంటున్నాయి. ఈ విషయంలో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులుఅత్యంత స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశించాయి. ముఖ్యంగా 'అనిల్ కుమార్ గుప్తా', 'రాజేష్ కుమార్ దరియా' కేసులలో సుప్రీంకోర్టు హారిజాంటల్ విధానాన్ని 'ఇంటర్లాకింగ్ రిజర్వేషన్'గా అభివర్ణించింది. న్యాయస్థానం నిర్దేశించిన సూత్రం ప్రకారం, ముందుగా ఓపెన్ మెరిట్, ఆ తర్వాత వర్టికల్



(సామాజిక) రిజర్వేషన్ల ప్రకారం ప్రతి కేటగిరీలో పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీచేయాలి. ఆ తర్వాతే, సదరు కేటగిరీలలో మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికుల నిర్దేశితకోటా భర్తీ అయిందో లేదో సరిచూసుకోవాలి. ఒకవేళ భర్తీ కాకపోతేనే చిట్టచివరి అభ్యర్థులను తొలగించి, ఆయా క్షితిజసమాంతర (హారిజాంటల్) అభ్యర్థులతో భర్తీచేయాలి. ఈ విధానం సామాజిక న్యాయంతో పాటు పరిపాలనా పారదర్శకతను కూడా నిర్ధారిస్తుంది. డీఎస్సీ వివాదం బహిర్గతం చేసిన వాస్తవం డీఎస్సీ నియామకాల సందర్భంగా వచ్చిన అపో హాలు కేవలం పోస్టుల లెక్కలకు సంబందించినది కాదు. అది ప్రజా విధానాలపై అవగాహన ఎంత అవసరమో గుర్తు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు, రోస్టర్ విధానం, న్యాయస్థానాల తీర్పులు అన్నీ అందుబాటులో ఉన్నప్పటికీ, అవి సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో చేరడం లేదు. ఫలితంగా నియామకాల ప్రక్రియ పూర్తయిన తర్వాతే సందోహాలు, ఆరోపణలు, అపోహాలు ఉత్పన్నమవు తున్నాయి. నియామక ప్రక్రియలో పారదర్శకత ఎంత ముఖ్యమో, దానిపై ప్రజలకు అవగాహన కల్పించడంకూడా అంతే ముఖ్యం. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థల్లో 'మెరిట్' అనే భావన కేవలం పరీక్షల్లో సాధించే మార్కులకే పరి మితం కాకూడదు. సామాజిక సమగ్రత, వైవిధ్యం కూడా మెరిట్‌లో భాగమేనని న్యాయవ్యవస్థ సైతం పునరుద్ఘాటిం చింది. హారిజాంటల్ రిజర్వేషన్లు ఈ మెరిట్‌ప్రాతినిధ్యాల మధ్య ఒక సంపూర్ణ సమతుల్యతను సాధిస్తాయి. ఒకవైపు పోటీని కొనసాగిస్తూనే, మరోవైపు మహిళలు, దివ్యాంగులు వంటి వర్గాలు అవకాశాల నుండి దూరం కాకుండా చూ స్తాయి. అయితే ప్రభుత్వ ఉత్తర్వులు, నియామక నియ మావళి సాధారణ అభ్యర్థులకు అర్థమయ్యే సరళమైన భాషలో అందుబాటులో లేకపోవడం పెద్ద లోపం. ఇకపై ప్రతి ప్రభుత్వ నియామక నోటిఫికేషన్తో పాటు, హారిజాం టల్ రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారో స్పష్టమైన గ్రాఫికల్ చార్టులు, ఉదాహరణలతో కూడిన వివరణలను కూడా అధికారికంగా విడుదల చేయాలి. సామాజిక న్యాయం అనేది కేవలం కాగితాల మీది అంకెల శాతాలతో ముడిపడి ఉన్నది కాదు, అది సమాజంలోని ప్రతి ఉపవర్గానికి సంపూర్ణంగా అందినప్పుడే రాజ్యాంగ ఆశయం నెరవేరుతుంది. భారతదేశం వంటి వైవిధ్యభరిత సమాజంలో సామాజిక న్యాయం అనేది కేవలం శాతం కేటాయింపుల అంశం కాదు. సమాజంలోని ప్రతి వర్గం, ప్రతి ఉపవర్గం, ప్రతి వ్యక్తి అవకాశాల ప్రవాహంలో భాగస్వామి కావడం దాని అసలు లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించడంలో హారిజాంటల్ రిజర్వేషన్లు ఒక కీలక ప్రజాస్వామ్య సాధనం. అందువల్ల వాటిని వివాదాల కళ్లద్దాల ద్వారా కాకుండా, సమగ్ర ప్రాతినిధ్యం రాజ్యాంగ విలువల దృష్టితో అర్థం

## ప్రజావాక్కు



### గ్రామీణంలో సాంకేతికత

**ఆధునిక** యుగంలో కృత్రిమ మేధస్సు అత్యంత వేగంగా విస్తరిస్తూ, భవిష్యత్తు ఉపాధిప్రపంచంపై పెను ప్రభావం చూపుతోంది. విద్య, వైద్యం, బ్యాంకింగ్ వంటి రంగాల్లో డేటావిశ్లేషణ, పత్రాల నిర్వహణవంటి పనులను యంత్రాలు వేగంగా చేస్తున్నాయి. దీనివల్ల పునరావృత స్వభావం కలిగిన డేటాఎంట్రీ, కాల్‌సెంటర్ వంటి విభాగాల్లో ఉద్యోగ భద్రతపై ఆందోళనలువ్యక్తమవుతున్నాయి. యంత్రాలు మానవ శ్రమను భర్తీ చేస్తాయనే భయం ఉన్నప్పటికీ, ప్రతి సాంకేతిక విప్లవం లాగే ఇది కూడా కొత్త అవకాశాలకు ద్వారాలు తెరుస్తోంది. డేటాసైన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత వంటి విభాగాల్లో నైపుణ్యం కలిగిన వారికి డిమాండ్ పెరుగుతోంది. యంత్రాలు తర్కాన్ని అనుసరించగలవు కానీ, మానవీయ కోణం, సృజనాత్మకత నాయకత్వ లక్షణాలు అవసరమైన పనుల్లో మానవుల ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదు.

- సి. రిత్విక్, నల్గొండజిల్లా

### అతివేగం అనర్థదాయకం

**నేడు** రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. పెరుగుతున్న వాహనాలసంఖ్య, మితిమీరిన వేగం కారణంగా ఎందరో ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. రోడ్లను ప్రమాదరహితంగా మార్చడం అనేది కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం. రహదారి భద్రత విషయంలోనిర్లక్ష్యం వహించడంవల్ల కలిగే పరిణామాలు అత్యంత భయంకరంగా ఉంటున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారుల రూపకల్పనలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి. మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, రాత్రి వేళల్లో తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. గుంతలమయమైనరోడ్లను వెంటనే మరమ్మతు చేయడం ద్వారా చాలా ప్రమాదాలను నివారించవచ్చు.

- పి. రామకృష్ణ, హైదరాబాద్

### చిరు వ్యాపారులను ఆదుకోవాలి

బ్రతుకుబండి పేరుతో జీవనం సాగించే చిరు వ్యాపారులు ఎందరో ఉన్నారు. కొందరు అధికారులు ఇలాంటి వ్యాపారులను లక్ష్యం చేసుకుని నాణ్యత పేరుతో, ధరల పేరుతోవ్యాపారం సజావుగాసాగకుండా తరచూ ఇబ్బంది పెడుతూబ్రతుకుబండిని సాగనియ్యకుండా చేస్తున్న ఘటనలెన్నో. స్వేచ్ఛగా బ్రతుకుతున్నా వాళ్లను బ్రతకనిద్దాం.

-ఎం.నాగరాజు, రంగారెడ్డిజిల్లా

### ఐరిష్ హాజరు విధానాన్ని రద్దు చేయాలి

**ఉపాధి హామీ** పథకంలో శ్రామికులకు అమలు చేస్తున్న ఐరిష్ హాజరు విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని, విబి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు, శ్రామికులు కోరుతున్నారు. ఉపాధి శ్రామికులలో ఆర్థిక వెనుకబాటు తనం, సామాజికంగా పనులు లేని కూలీలను గుర్తించి ఆ గ్రూపులకు పనులను కేటాయించాలన్నారు. అలాగే పనులలో వివక్షత చూపకుండా అన్ని వర్గాలకు ఒకే పనిని చూపాలి. రాజకీయ మద్దతు ఉన్న గ్రూపులకుఎక్కువ పనిదినాలు కేటాయించకుండా సామాజిక న్యాయం పాటించాలని వారు కోరుతున్నారు. అలాగే ఒక పూట పని విధానం అమలు చేయాలని, పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంట్, మంచినీరు సరఫరా చేయాలని, సమ్మర్ అలవెన్సులు పునరుద్ధరణ చేయాలని, పలుగు, పార పనిముట్లు ఇవ్వాలి.

- జి.సూర్యనారాయణ, భూపాలపల్లి జిల్లా

### మానవాళికి పెనుముప్పు మారిన ప్లాస్టిక్

**ఆధునిక** ప్రపంచంలో ప్లాస్టిక్ వినియోగం అనివార్యమైనప్పటికీ, అది 'సూక్ష్మ ప్లాస్టిక్'రూపంలో మానవాళికి పెనుముప్పుగా మారింది. ఐదు మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణం ఉండే ఈకణాలు గాలి,నీరు, ఆహారంద్వారా శరీరంలోకి ప్రవేశిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ఉత్పత్తి అవుతుండగా, అందులో గణనీయమైన భాగం వ్యర్థాలుగా మారిపర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ప్లాస్టిక్ పునర్వినియోగం కేవలం 13 శాతంగానే ఉండటం ఆందోళనకరం. పెద్దప్లాస్టిక్ వస్తువులు ప్రకృతి ప్రభావంతో విచ్ఛిన్నమవ్వడం, కృత్రిమ వస్త్రాల వాడకం వంటి కారణాల వల్ల ఇవి వాతావరణంలో చేరుతున్నాయి. పరిశోధనల ప్రకారం, ఈ కణాలు మానవరక్తం, ఊపిరితిత్తులు, మెదడులోకూడా కనిపిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శృతిమించుతున్న హిజ్రాలు

**హిజ్రాల** ఆగడాలు రోజురోజుకు శ్రుతిమించిపోతున్నాయి. రోడ్డుపై వీరిని చూడగానే బెంబేలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచి రాత్రి వరకు డబ్బు కోసం వీరి వేధింపులు ఆగడం లేదు. ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శుభకార్యాల వద్దకువచ్చి అడిగినంత డబ్బు ఇవ్వకపోతే అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. అసభ్యకర ప్రవర్తన, భూతులు మాట్లాడుతూ వారిని కించపరుస్తున్నారు.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

## ఎస్ఐఆర్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

గుంటూరు కార్పొరేషన్, జూన్ 12 ( ప్రభాత వార్త ) : దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్) ను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోల్ రిజిస్టేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు. శుక్రవారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ బిఎల్ఓలు, బిఎల్ఏలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్, ఈఆర్వో మాట్లాడుతూ ఈ నెల 15 నుండి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్వోలు) ఇంటింటికి వస్తారని, వచ్చినప్పుడు బీఎల్వోలు అడిగే పత్రాలను, వివరాలను ప్రజలు ఇప్పుడే సిద్ధం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం బీఎల్వోలు మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిలో ఓటరు స్వయంగా పూర్తి చేసి బీఎల్వోకు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఒక ఫారంపై బీఎల్వో సంతకం చేసి ఎక్నాలెడ్జ్మెంట్గా ఓటరుకు అందజేస్తారని చెప్పారు. ప్రజలు తమ ఎపిక్ (ఓటరు గుర్తింపు) కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే 2002 సంవత్సరంలో తాము లేదా తమ కుటుంబ సభ్యులు నమోదు అయి ఉన్నఓటరు జాబితా, పోలింగ్ కేంద్రం వివరాలు, తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు లేదా నానమ్మల ఎపిక్ కార్డులు అందుబాటులో ఉంటే మ్యాపింగ్ ప్రక్రియ మరింత సులభంగా జరుగుతుందని తెలిపారు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఇటీవల ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారు, తమ తల్లిదండ్రుల ఓటరు వివరాలను ముందుగానే సేకరించి ఉంచుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ప్రతి ఒక్కరూ బీఎల్వోలకు సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బిఎల్ఏలు కూడా క్షేత్ర స్థాయిలో ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్గించాలని కోరారు. ఎస్ఐఆర్ పై శనివారం నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు ప్రతి పోలింగ్ ప్రాంతంలో ఓటర్ మ్యాపింగ్ పై స్పెషల్ క్యాంప్ లు జరుగుతాయన్నారు.సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ జి.సాంబశివరావు, ఏఈఆర్ఓలు డి.రాంబాబు, సిహెచ్.శ్రీనివాస్, సూరజ్ కుమార్, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ బాలాజీబాష, డిప్యూటీ తహశీల్దారు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు:నిరసన ర్యాలీలో పెద్దఎత్తున పాల్గొన్న వైసీపీ శ్రేణులు.

తెనాలి జూన్12(ప్రభాతవార్త): మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,తెనాలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో, శుక్రవారం పట్టణంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం లో తెనాలి నియోజకవర్గం స్థాయిలో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శివాజీ చౌక్ నుండి గాంధీ చౌక్ మీదుగా బోస్ రోడ్డు లోకి ప్రవేశించి అనంతరం టెలిఫోన్ ఎక్స్చేంజి రోడ్డులో గుండా మున్సిపల్ మార్కెట్ వరకు కొనసాగిన ఈ మహా ర్యాలీలో తెనాలి పట్టణం నుండే కాకుండా పరిసర గ్రామాల నుండి కొల్లిపర మండలం నుండి వైసీపీ నాయకులు పార్టీ అభిమానులు యువత పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి రెండేళ్లు అవుతున్న, సూపర్ సిక్స్ అంటూ అలవికాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా అమలు చేయకపోగా ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని ఎన్నికల సమయంలో అలవికాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవడం కూటమి ప్రభుత్వం నైజం అని మరోసారి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దగా చేశారన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో రెడ్బుక్ రాజ్యాంగం అమలుకే ప్రాధాన్యమిస్తున్నారని అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచారని రాజధాని పేరుతో హడావుడి చేయటం తప్ప వారికి ఎటువంటి భరోసా కల్పించలేదని అంతేకాకుండా దేశానికి అన్నం పెట్టి అన్నదాతలను రోడ్డున పడేసారని ఈ రెండేళ్లలో తుఫాన్లు వర్షాలకు రైతన్నలు పూర్తిగా నష్టపోయారని వరి మిర్చి పొగాకు జొన్న మొక్కజొన్న పత్తి రైతులు పూర్తిగా దెబ్బతిన్నారని వారికి భరోసా కల్పించలేని ప్రభుత్వం ఏదన్నా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని శివకుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. అంతేకాకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేవరకు నెలకు 3000 నిరుద్యోగ భృతి అందజేస్తామని ఇచ్చిన హామీ కానీ ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని ఇచ్చిన హామీ గాని నేటికీ అమలు పరచలేదని సంపద సృష్టిస్తాం అని ఉపన్యాసాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను పక్కన పెట్టారని ప్రస్తుతం రాష్ట్రంలో పరిపాలన సంక్షేమం నుంచి సంక్షోభం వైపు వెళుతుందని గత ఐదేళ్ల వైఎస్ జగన్ పాలనలో ప్రజలందరికీ కుల మతాలకు అతీతంగా అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు అందేలా చూసారని నేడు కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారు అని ప్రజలు అంతా గమనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే శివకుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మ్యానిఫెస్టో పేపర్లను దగ్ధం చేశారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే శాస్త్రవేత్తల లక్ష్యం కావాలి

తెనాలి జూన్12(ప్రభాతవార్త): రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చే విషయమై శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు సాగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ కోరారు.ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం 63 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం లాం లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. తొలుత వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నాబార్డు మాజీ చైర్మన్ గోవిందరాజులు, ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి వి సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఏ. మణి తోకలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 63 ఏళ్ల లెగసీ కలిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయ వేడుకల్లో పాల్గొనడం సంతోషదాయకమని, జాతీయ ప్రాముఖ్యత గల వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లాలో ఉండడం గుంటూరు జిల్లాకే గర్వకారణమన్నారు. సాధారణ విద్యార్థికి అర్థం కాని ఎన్నో వినూత్న మైన కోర్సులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్నాయని అన్నారు. విభిన్న రకాల వరి వంగడాలను అభివృద్ధి చేయడం ద్వారా దేశానికే ధైర్యాన్నిచ్చిన విశ్వవిద్యాలయమని కొనియాడారు. ప్రస్తుతమున్న వ్యవసాయ పద్ధతులలో చిన్న చిన్న మార్పులతో రైతుల ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలనే కోణంలో శాస్త్రవేత్తలు ఆలోచించాలన్నారు. రైతు తయారు చేసే ఉత్పత్తులకు వ్యాల్యూ ఎడిషన్ జోడించడం ద్వారా ఆదాయ వనరులు పెరిగే విధంగా ఆలోచన సాగాలన్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో సంవత్సరంగా ప్రకటించినందున విపరీత ఉష్ణోగ్రతల కారణంగా రైతులు ఇబ్బంది పడకుండా శాస్త్రవేత్తలు చొరవ చూపాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుండి అందిస్తామన్నారు. విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సులర్ డా. పి వి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఘన కీర్తిని కొనసాగించేందుకు, అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు.ఈ సందర్భంగా నూతన వంగడాలను సృష్టించిన శాస్త్రవేత్త రాణి చోప్రాను బంగారు పతకం మెమెంటోతో, ఎంవి రెడ్డి పేరుతో ఏర్పాటుచేసిన పురస్కారాన్ని చిలకలూరిపేటకు చెందిన రైతు నాగభైరవ శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, విద్యార్థిని విద్యార్థులు, రైతు సోదరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు సాగించాలి

గుంటూరు, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి : రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చే విషయమై శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు సాగించాలని గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ కోరారు.ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం 63 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం లాం లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. తొలుత వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను నాబార్డు మాజీ చైర్మన్ గోవిందరాజులు, ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి వి సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఏ. మణి తోకలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 63 ఏళ్ల లెగసీ కలిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయ వేడుకల్లో పాల్గొనడం సంతోషదాయకమని, జాతీయ ప్రాముఖ్యత గల వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లాలో ఉండడం గుంటూరు జిల్లాకే గర్వకారణమన్నారు. సాధారణ విద్యార్థికి అర్థం కాని ఎన్నో వినూత్న మైన కోర్సులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్నాయని అన్నారు. విభిన్న రకాల వరి వంగడాలను అభివృద్ధి చేయడం ద్వారా దేశానికే ధైర్యాన్నిచ్చిన విశ్వవిద్యాలయమని కొనియాడారు.

ప్రస్తుతమున్న వ్యవసాయ పద్ధతులలో చిన్న చిన్న మార్పులతో రైతుల ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలనే కోణంలో శాస్త్రవేత్తలు ఆలోచించాలన్నారు. రైతు తయారు చేసే ఉత్పత్తులకు వ్యాల్యూ ఎడిషన్ జోడించడం ద్వారా ఆదాయ వనరులు పెరిగే విధంగా ఆలోచన సాగాలన్నారు. ఈ సంవత్సరం ఎల్ నినో సంవత్సరంగా ప్రకటించినందున విపరీత ఉష్ణోగ్రతల కారణంగా రైతులు ఇబ్బంది పడకుండా శాస్త్రవేత్తలు చొరవ చూపాలన్నారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుండి అందిస్తామన్నారు. విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సులర్ డా. పి వి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఘన కీర్తిని కొనసాగించేందుకు, అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరించారు.ఈ సందర్భంగా నూతన వంగడాలను సృష్టించిన శాస్త్రవేత్త రాణి చోప్రాను బంగారు పతకం మెమెంటోతో, ఎంవి రెడ్డి పేరుతో ఏర్పాటుచేసిన పురస్కారాన్ని చిలకలూరిపేటకు చెందిన రైతు నాగభైరవ శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, విద్యార్థిని విద్యార్థులు, రైతు సోదరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## 14న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,జూన్ 12,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 20సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈఆదివారం మెదడు,నరాల సంబంధిత వ్యాధులపై సభ ఏర్పాటు చేయబడింది.జూన్ 14 ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సమత ముక్కమళ్ళ ప్రధాన వక్తగా పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.పక్షవాతం,తలనొప్పి,మతిమరుపు,వణుకుడు,తిమ్మిర్లు,మూర్ఛలు తదితర అంశాలపై వివరిస్తారన్నారు.ఆరోగ్యసభకు హాజరైన వారి సందేహాలు నివృత్తి చేస్తారన్నారు.కావున అవగాహన సంస్థ నిర్వహించే ఈ 399వ ఆదివారం ఆరోగ్యసభకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.



# గుంటూరు వార్త


## ఓటర్ల జాబితా రూప కల్పనలో బీఎల్ఓల పాత్ర కీలకం

గుంటూరు, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి : భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఓటర్ల జాబితాను సమూలంగా ప్రక్షాళన చేయడానికి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టడం జరుగుతున్నదని గుంటూరు జిల్లా రెవెన్యు అధికారి ఎన్ ఎస్ కే.ఖాజావలి పేర్కొన్నారు. శుక్రవారం కలక్టరేట్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు , అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు , బూత్ స్థాయి అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో డిఆర్వో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై ఎన్నికల చట్టాలు, పారదర్శకత, పర్యవేక్షణకు సంబంధించిన బాధ్యతలపై ఈ నెల 11 వ తేది జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు అత్యంత కీలకమైన క్షేత్రస్థాయి సిబ్బందిగా పనిచేస్తారన్నారు. బీఎల్ ఓలు ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల జాబితా నిర్వహణ బాధ్యత పూర్తిగా బీఎల్ ఓ లదే అన్నారు. సర్ సమయంలో బీఎల్ ఓ ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను స్వయంగా సేకరించాలన్నారు. కొత్త ఓటు నమోదు ఫారం 6, తప్పుల సవరణ ఫారం8, ఓటు తొలగింపు ఫారం 7 కొరకు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. గ్రామం లేదా వార్డులో మరణించిన వారి పేర్లు, వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను గుర్తించి నివేదిక అందించాలన్నారు. ఎపిక్ కార్డులను నేరుగా సంబంధిత ఓటరుకు చేరవేయలన్నారు.బీఎల్ ఓ సూపర్వైజర్లు తమ పరిధిలోని 10 నుండి 12 మంది బీఎల్ ఓ ల పనితీరును పర్యవేక్షిస్తారన్నారు.




## రెండేళ్ల తెనాలి ప్రగతి - నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం: మంత్రి మనోహర్

తెనాలి జూన్12(ప్రభాతవార్త): అహంకార రాజకీయాలకు ముగింపు పలికి, ఆకాంక్షల పాలనకు శ్రీకారం చుట్టిన తెనాలి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర మంత్రి, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ రెండేళ్ల పాలన ప్రగతిని వివరించారు.శుక్రవారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ, గంజాయి రహిత తెనాలి లక్ష్యంగా 90 వరకు నియంత్రణచేసామని,5,302 మంది రైతుల నుంచి 31,836 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి - రూ.75.49 కోట్లు 24 గంటల్లోనే జమచేసామన్నారు. రెండేళ్లలో రూ.1,225 కోట్లతో సంక్షేమం - అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,రూ.136.35 కోట్లతో రోడ్ల నిర్మాణం చేసామన్నారు.అలాగే దీపం2 ద్వారా 2.34 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేసామని, 34,853 మందికి రూ.404.78 కోట్ల సామాజిక పింఛన్లు అందించామన్నారు.తల్లికి వందనం ద్వారా 29,293 మంది విద్యార్థులకు రూ.37.31 కోట్ల విద్యా భరోసా కల్పించినట్టు,13,381 మంది రైతులకు రూ.30.28 కోట్ల అన్నదాత సుఖీభవ సాయం అందించామన్నారు.2,739 మహిళా సంఘాలకు రూ.325.99 కోట్ల రుణాలు అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించినట్టు తెలిపారు."సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని,తెనాలి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి భవిష్యత్తులోనూ అంకితభావంతో పనిచేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.



## ఎదనందిపాడు జడ్పీహెచ్ పాఠశాలలో టాపర్లను సత్కరించిన ధవి ఎడ్యుకేషనల్ -చారిటబుల్ ట్రస్ట్.

పెదనందిపాడు జూన్ 12 (ప్రభాతవార్త) హైదరాబాద్ ధవి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారు ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి లో అధిక మార్కులు సాధించి టాపర్లు గా నిలిచిన విద్యార్థులను నగదు మరియు సర్టిఫికెట్లతో సత్కరించడం మంచి సాంప్రదాయమని పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారులు1.2 లు సిహెచ్ రమేష్ బాబు. పి జాకబ్ లు అన్నారు. శుక్రవారం పాఠశాలలు తెరిచిన మొదటి రోజునే పెదనందిపాడు జడ్పీహెచ్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన పాఠశాలఅభివృద్ధి సంస్థ జడ్.పి.హెచ్.ఎస్ అప్నా వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు. ధవి ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి ప్రొఫెసర్ డాక్టర్ సి కె రామయ్య చొరవతో 2026 పదవ తరగతి బ్యాచ్ లో మొదటి అయిదు ర్యాంకులు సాధించిన టాపర్లు వరసగా నక్షశర్మ. సిహెచ్ జెన్నీ. డి సంతోష్. బి కీర్తన .ఎం రాహుల్ కు5.4.3.2.2 వేలు చొప్పున నగదు సర్టిఫికెట్లను అందజేసి ప్రోత్సహించటం పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది గర్వించదగ్గ విషయం అని. దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి ప్రముఖులతో కలిసి పనిచేసిన ప్రొఫెసర్ డాక్టర్ సి కె రామయ్య తాను చదువుకున్న ఈ పెదనందిపాడు పాఠశాలపై మమకారంతో ఈ పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టుకోవడం ఈ ప్రాంత విద్యార్థులు చేసుకున్న అదృష్టం అని విద్యాశాఖ అధికారులు రమేష్ బాబు. జాకబ్ లు అన్నారు. ధవి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్. అప్నా సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ సి కె రామయ్య మాట్లాడుతూ. ప్రొఫెసర్ చెన్నుపాటి జగదీష్ తన తల్లిదండ్రులు ధర్మారావు విమల గుర్తింపుగా వేజెండ్ల ఝాన్సీ రాణి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ట్రస్టు కేవలం దాతృత్వం మార్గాల ద్వారా విద్యను ప్రోత్సహించే ఉన్నత లక్ష్యాలను కొనసాగిస్తుందని .ఈ ట్రస్టు భారతదేశంలో మరియు విదేశాల్లో పాఠశాల విద్య



నుండి డాక్టరేట్ మరియు వృత్తి విద్యా స్థాయిల వరకు అన్ని స్థాయిల విద్యలో అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫెలోషిప్లు, స్టయిఫెండ్లు .ట్యూషన్ ఫీజు సహాయం. మరియు ఇతర రకాల ఆర్థిక సహాయాన్ని అందించడానికి అంకితమైందని. వెనుకబడిన విద్యార్థులు గ్రామీణ వర్గాలు మైనారిటీలు మహిళలు మరియు ఇతర అణగారిన వర్గాలకు మద్దతు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెడుతుంది అన్నారు. అప్నా సంస్థ సెక్రెటరీ గుంటుపల్లి అప్పారావు కోశాధికారి వెల్లంకి శివరామ ప్రసాద్ లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి . పేద విద్యార్థుల చదువుకు సహకరించడానికి తమ ట్రష్టి ద్వారా సీకే రామయ్య చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అనంతరం పాఠశాల టాపర్లను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు చక్రవర్తి అధ్యక్షత వహించగా. ఈ సమావేశంలో దివి నాగరాజు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు. వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్ రావు. లావు మాధవరావు. హాస్టల్ వార్డెన్ జి వెంకటేశ్వర్లు. పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యానీయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కులో మహావిషాదానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం

గుంటూరు కల్చరల్,జూన్ 12,ప్రభాతవార్త : ఆంధ్రుల హక్కుగా ఆవిర్భవించిన విశాఖ ఉక్కులో జరిగిన ఈ మహావిషాదానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరే కారణమని వేలాదిమంది కార్మికులను తొలగించడం,ఉన్న కార్మికులను అపరిమిత ఒత్తిడికి గురిచేయడం,అనుభవంలేని కాంట్రాక్ట్ కార్మికులకు కీలక పనులు అప్పగించడం మెయింటెనెన్స్ గాలికి వదిలేయడం ఈ విషాదానికి కారణాలని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.కాలం చెల్లిన యంత్రాలు,నిర్వహణ లోపాలు,నాణ్యత లేని ముడిసరుకు వినియోగించడం తక్కువ ఖర్చుతో ఉత్పత్తి పెంచాలంటూ విపరీతమైన ఒత్తిడులు తదితరాలు కూడా 8మందిని విగతజీవులుగా మార్చేశాయని,మరో 6గురి ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడే స్థితిలోనికి నెట్టేశాయని అవగాహన సంస్థ ఆరోపిస్తుంది.1600డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మరుగుతున్న ఉక్కుద్రవం ఒక్కసారిగా కాలిపోయిన వారి డిఎన్ఏ ఆధారంగా గుర్తించాల్సిన పరిస్థితిలో ఉన్న కుటుంబాల ఆవేదన ఆక్రందనలు విని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

## గుంటూరు నగరంలో జంక్షన్ల అభివృద్ధికి రానున్నవారం రోజుల్లోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనులను ప్రారంభించాలి

### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, జూన్ 12 (ప్రభాత వార్త ) : గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని జంక్షన్ల అభివృద్ధికి రానున్నవారం రోజుల్లోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్లో ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ (ఏపియుఐఎయంఎల్), నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జంక్షన్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై



అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరం రాష్ట్ర రాజధానిలో భాగంగా ఉన్నందున నగరంలో అధునాతన హంగులతో జంక్షన్లు, పార్కులు, సెంట్రల్ డివైడర్లు, అవెన్యూ ప్లాంటేషన్ లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నగరంలోని మార్కెట్ సెంటర్ వద్ద, హిందూ కాలేజీ జంక్షన్ వద్ద, కలెక్టరేట్ జంక్షన్ వద్ద, చుట్టుగుంట జంక్షన్, ఇతర ప్రాంతాలలో జంక్షన్లను అభివృద్ధి చేయుటకు ఏపియుఐఎయంఎల్ వారు తయారు చేసిన ప్రతిపాదనల ప్రకారం అభివృద్ధి చేయుటకు టెండర్లను పిలిచి పనులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఏపియుఐఎయంఎల్ ప్రతినిధులు నగరంలో త్రాగునీటి సరఫరాపై తయారు చేసిన స్కాడా ప్రతిపాదనలను పరిశీలించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, కావున నగర పాలక సంస్థ కూడా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి, త్రాగునీరు ఎట్టి పరిస్తితుల్లో కలుషితం, వృధా కాకుండా ప్రజలకు త్రాగునీటి సరఫరా మెరుగు పరచుటకు స్కాడా విధానాన్నిప్రవేశపెట్టుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగర పాలకసంస్థ త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఏపియుఐయంఎల్ ప్రతినిధులు తయారు చేసిన స్కాడా విధానం వలన త్రాగునీటి పైప్ లైన్లలో వాటర్ ప్రెజర్, లీకులను గుర్తించుటకు, త్రాగునీటిలో క్లోరిన్ పర్సెంటేజ్ లను తెలుసుకొనుటకు స్కాడా విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. త్రాగునీటి పైప్ లను జోనల్ నెట్వర్క్ విధానానికి చర్యలు తీసుకుంటున్నామని, దీని ద్వారా త్రాగు నీటి సరఫరాలో సమస్యలేమైనా ఉంటె వెంటనే గుర్తించుటకు వీలుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏపియుఐఎయంఎల్ రాజేష్ మరియు వారి ప్రతినిధులు, జియంసి యస్.ఈ జి.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ డిప్లమో ఫలితాలు విడుదల

=ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్12, ప్రభాతవార్త: ఏఎన్యులోని దూరవిద్యా కేంద్రం జనవరి/ఫిబ్రవరిలలో నిర్వహించిన పలు పీజీ, డిప్లమో కోర్సుల ఫలితాలను దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ ఆర్ట్స్ లో ఎంఏ హిస్టరీ, సంస్కృతం, ఎంహెచ్ఆర్ఎం 1 నుంచి 4 సెమిస్టర్ల రెగ్యులర్, సప్లమెంటరీ, డిప్లమో ఇన్ సైకాలజీ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రీవాల్యుయేషన్కు ఈనెల 24లోగా ఒక్కో పేపర్కు రూ.1400 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో దూరవిద్య ఐసిటి డైరెక్టర్ ప్రభాకర్, డిప్యూటీ రిజిస్ట్రార్ సయీద్ జైనులాబ్దిన్, ఏఆర్లు కోదండపాణి, ఉద్యోగులు బి.రాజశేఖర్, ఎన్.రాజేంద్రప్రసాద్, డి.నవీన్, సుబ్బారావు, కంప్యూటర్ ప్రోగ్రామర్ వలి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### దూరవిద్య ఫీజు షెడ్యూల్ విడుదల

ఏఎన్యు దూరవిద్యా కేంద్రంలో ఎ-23, 3వ ఏడాది, ఎ-24, సి-25 బ్యాచ్ల రెండవ ఏడాది చదువుతున్న అభ్యర్థులు కోర్సు ఫీజులు చెల్లించేందుకు ఆన్లైన్ లింక్ను సిడిఇ ఏర్పాటుచేసినట్లు డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.. ఆయా కోర్సుల అభ్యర్థులు సిడిఇ సూచించిన వెబ్సైట్ లో వారి వివరాలు నమోదు చేసుకుని కోర్సు ఫీజులను చెల్లించవచ్చునని పేర్కొన్నారు. సందేహాలుంటే పనివేళల్లో సిడిఇ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## నగరంలో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలి

### నగర కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, జూన్ 12 ( ప్రభాత వార్త ) : నగర పాలక రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో ఎవెన్యూ ప్లాంటేషన్ (రోడ్ల ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం) పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో నగరంలో పచ్చదనం పెంపొందించడం, పార్కుల నిర్వహణ, పారిశుధ్యంపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు ప్రారంభమవుతున్న తరుణంలో ప్లాంటేషన్ పనులను ఈ నెల 19వ తేదీ నుండే తప్పనిసరిగా ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన మొక్కలను ఏపీ గ్రీనింగ్ కార్పొరేషన్, జిల్లా అటవీ అధికారికి తక్షణమే లేఖ రాయాలని ఆదేశించారు. నగరంలో ఈదురు గాలుల వలన విరిగిన లేదా కూలిన చెట్ల కొమ్మలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయడానికి ట్రీ కటింగ్ రెండో బృందాన్నికూడా తక్షణమే సిద్ధం చేయాలని ఆదేశించారు. పనులకు అవసరమైన అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నందున, క్షేత్రస్థాయి



పనుల్లో ఖచ్చితమైన పురోగతి కనిపించాలని స్పష్టం చేశారు. నగరంలోని అన్ని పార్కులలో మొక్కలు నాటడంతో పాటు, రోడ్డు డివైడర్ల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, మొక్కలు ఎండిపోకుండా క్రమం తప్పకుండా వాటరింగ్ చేయాలని సూచించారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో స్థానిక ప్రజలను, కాలనీ వాసులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, అప్పుడే మొక్కల సంరక్షణ బాధ్యతాయుతంగా జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మొక్కలు నాటే ప్రాంతాల్లో మరియు నగరంలో ఎక్కడా కూడా గ్రీన్ వేస్ట్ లేదా ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్యాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. నగరాన్ని సుందరంగా, పచ్చదనంతో ఉంచేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ వేణు, ఏడీహెచ్ శాంతి, ఏఈ నాసరయ్య పాల్గొన్నారు.

## కిట్స్ లో ముగిసిన ఎఫ్.డి.పి కార్యక్రమం..

వట్టిచెరుకూరు, జూన్ 12, ప్రభాతవార్త: మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూకే సహకారంతో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం శుక్రవారంతో ముగిసిందని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్ తెలిపారు. ఎఫ్డిపి ముగింపు కార్యక్రమానికి

భారతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఐఐటీ) రూర్కీకి చెందిన డా. బొల్లు తరుణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన కావించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొల్లు మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సైబర్ ఫిజికల్ సిస్టమ్స్కు సంబంధించిన వాస్తవ సమయ అనువర్తనాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ బగ్గీ రూపకల్పన నుండి అమలు వరకు జరిగిన అభివృద్ధి ప్రక్రియను ఉదాహరణలతో వివరించారు. ఈ సెషన్ ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై విలువైన జ్ఞానాన్ని పొందినట్లు చెప్పారు. వరంగల్ జాతీయ సాంకేతిక విద్యాసంస్థకు చెందిన డా. మెహర్ ప్రీతమ్ కోరుకొండ సైబర్ సెక్యూరిటీ అంశంపై మాట్లాడుతూ..ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ భద్రత యొక్క ప్రాముఖ్యత, వివిధ రకాల సైబర్ ముప్పులు, వాటి నివారణ పద్ధతులు మరియు భద్రతా చర్యల గురించి విస్తృతంగా వివరించారు. ఈ సెషన్ పాల్గొన్న వారు సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉంటారని తెలియజేశారు. కిట్స్ కు చెందిన డా.సరళ పచ్చల ప్రాక్టికల్ హ్యాండ్స్ ఆన్ సెషన్ నిర్వహించి పైథాన్ ప్రోగ్రామింగ్ యొక్క ప్రాథమిక అంశాలను వివరించడంతో పాటు ఎడ్జ్ ఇంపల్స్ ప్లాట్ఫారమ్ను ఉపయోగించి మెషిన్ లెర్నింగ్ నమూనాల అమలు విధానాన్ని ప్రదర్శించారు. పాల్గొన్న వారు ప్రత్యక్షంగా కోడింగ్ మరియు అమలు ప్రక్రియలో పాల్గొని విలువైన అనుభవాన్ని పొందారు.

కళాశాల చైర్మన్ డా.కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్ అధ్యాపకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యారంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డా.కె.హరిబాబు, విభాగాధిపతి డా.ఎన్. ఆదినారాయణ, ఎఫ్డిపి కోఆర్డినేటర్ జేఎన్టీయూకే డా.కె.ఝాన్సీరాణి, కిట్స్ కో ఆర్డినేటర్ సునీత జల్లి, కో కోఆర్డినేటర్ సౌజన్య కేసన, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME
I, OBULASETTY UMA SRI VANI, residing at D.No: 18-4-96, Markandeya st, near BSNL office, Tenali, Guntur dist, have changed my minor son's name OBULASETTY SOUMITRII to OBULASETTY SHASHANKK, born on 30-11-2021.
(Ro.No.10259)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## రెండేళ్లలో రెండు తరాలకు సరిపడే అభివృద్ధి, సంక్షేమం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: జగన్ చేసిన ఆర్థిక, రాజకీయ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని రెండేళ్లలోనే గట్టెక్కించిన ఘనత చంద్రబాబుదని, ఆయన అనుభవం...దార్శనికత, యువనేత లోకేశ్ వినూత్న ఆలోచనలతో స్వల్పకాలంలోనే ఏపీ ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మారిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తిరుచానూరులో ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన "రెండేళ్ల నమ్మకంరెట్టింపు అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభ ఏర్పాట్లను గురువారం పర్యవేక్షించిన ప్రత్తిపాటి, శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం సమానత్వంగా ముందుకు సాగడం సామాన్య విషయం కాదు కూటమి రెండేళ్ల పాలన విజయాల సంతోషం ప్రజల ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తోంని, ఏడుపు గొట్టు రాజకీయాలు చేసే వైసీపీ దాన్ని ఎప్పటికీ గుర్తించలేదని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ ఆర్థిక విధ్వంసం నుంచి రెండేళ్లలోనే రాష్ట్రాన్ని ఆర్థిక స్థిరత్వం దిశగా నడిపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, ఉద్యోగావకాశాల పెంపుదలతో పాటు లక్షలకోట్ల విలువైన భారీ పరిశ్రమలు, క్వాంటమ్ ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుతో రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా నిలిపిందన్నారు. సామాజిక సంక్షేమం, మౌలిక సదుపాయాలతో పాటు, సాంకేతిక ఆధారిత పారదర్శక, అవినీతి రహిత పాలనను ప్రజలకు చేరువ చేసిందన్నారు. రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకం, విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, అభివృద్ధి.. సంక్షేమం సమానత్వంగా ముందుకు సాగడం సామాన్య విషయం కాదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మోదీ సహకారం..చంద్రబాబు నిరంతర కృషి, పవన్ కల్యాణ్ ల ఆత్మీయ భాగస్వామ్యంతోనే తక్కువ కాలంలో ఇన్ని అద్భుతాలు సాధ్యమయ్యాయన్నారు. జగన్ నిర్వహించాల్సింది వెన్నుపోటు నిరసనలు కాదు, గొడ్డలిపోటు వారోత్సవాలు.. ప్రజాద్రోహ దినాలు దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని విధంగా రెండుతరాలకు సరిపడే సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రెండేళ్లో ప్రజలకు అందించిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల స్వేఛ్ఛా, సంతోషం.. ప్రభుత్వంపై వారి అదరాభిమానాలు చూసి తట్టుకోలేకే జగన్ వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో పెయిడ్ నిరసనలకు పిలుపునిచ్చాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. వైసీపీనేతలు, జగన్ చేయాల్సింది వెన్నుపోటు నిరసనలు కాదని, గొడ్డలిపోటు వారోత్సవాలు.. ప్రజాద్రోహ దినాలు చేసుకుంటే ప్రజలు కూడా హర్షిస్తారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ప్రజల్లోకి రాకుండా, అసెంబ్లీలో అడుగుపెట్టకుండా ఇష్టానుసారం జగన్ పిలుపునిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలు చేయలేక, ఎవరికీ చెప్పుకోలేక, మొక్కుబడి కార్యక్రమాలు చేయించలేక వైసీపీనేతలు నరకయాతన అనుభవిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. తన నోటిదురదతో తన కుటుంబ రక్తచరిత్రను ప్రజల్లో నానేలా చేసిన జగన్.. జరిగిన రాజకీయ నష్టాన్ని భర్తీ చేసుకోవడానికే.. డీఎస్సీలో అక్రమాలంటూ రోజుకో కొత్త అబద్ధం చెబుతున్నాడని ప్రత్తిపాటి ఆక్షేపించారు.

## చిలకలూరిపేట సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న : డీఎస్పీ ఎం హనుమంతరావు

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయాన్ని నరసరావుపేట డీఎస్పీ ఎం హనుమంతరావు గురువారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన డీఎస్పీకి ఆలయ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. గురువారం కావడంతో ఆలయంలో బాబా వారికి ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. డీఎస్పీ హనుమంతరావు ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం డీఎస్పీ ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు. అక్కడ ఉన్న గోవులకు ఆయన స్వయంగా బెల్లం తినిపించి గోసేవ చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూఆలయ వాతావరణం, నిర్వహణ ఎంతో ప్రశాంతంగా, అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ గుడి నిర్వహణ చాలా చక్కగా సాగుతోందని కొనియాడారు. కేవలం ఆలయ నిర్వహణే కాకుండా, విజయ్ కుమార్ సొంత ఖర్చులతో దాదాపు 34 ఒంగోలు జాతి ఆవులను సంరక్షిస్తూ గోశాలను నడపడం గొప్ప విషయమని, తాము కూడా గోవులకు బెల్లం తినిపించి గోసేవలో పాల్గొన్నామని సంతోషం వ్యక్తం చేశారు. 2018 ఆగస్టు 30న ఈ ఆలయ ప్రతిష్ఠాపన జరిగిందని అప్పటి నుండి ప్రతి సంవత్సరం వార్షికోత్సవం రోజున స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు ఎంతో వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పట్టణ ప్రజలందరికీ ఇదొక మంచి ఆధ్యాత్మిక అవకాశమని, ఆలయ కమిటీ వారు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ చల్లా విజయ్ కుమార్ డీఎస్పీ హనుమంతరావుకు "సాయి సచ్చరిత్ర" పవిత్ర గ్రంథాన్ని బహుకరించి, శాలువాతో సత్కరించారు. పత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఆర్ ఐ మల్లికార్జునరావు, పావులూరి వెంకటేశ్వర్లు, షేక్ కాసింహుడ (వ్యాయామ ఉపాధ్యాయులు )ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం నేపథ్యంలో దారుణ హత్య: భార్యాభర్తల అరెస్ట్

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: ఒక వ్యక్తిని అతి క్రూరంగా కొట్టి, గొంతుకు తాడు బిగించి హత్య చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసరావుపేట డీఎస్పీ వి. హనుమంతరావు కేసు వివరాలను వెల్లడించారు. టింకరింగ్ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ (45)హుస్సేన్ కి పట్టణానికి చెందిన షేక్ కాలేషా భార్య మనీషాతో అక్రమ సంబంధం ఈ విషయమై కాలేషా, మనీషా దంపతుల మధ్య తరచూ గొడవలు గొడవల కారణంగా వారు తమ సొంత ఇల్లు వదిలి అద్దె ఇంట్లోకి మరిన కాలేషా, మనీషా దంపతులుఅయిన కాని అక్రమ సంబంధం కొనసాగిస్తున్న జాకీర్ హుస్సేన్ మనీషాల దీనితో "జాకీర్ వల్ల మన కాపురం పాడవుతోందని విసిగిపోయిన కాలేషా దంపతులు జాకీర్ ను చంపేస్తే మనం సంతోషంగా ఉండొచ్చని భార్యను ఒప్పించిన కాలేషా తన ఫోన్ ద్వారా జాకీర్ హుస్సేన్ ను ఈ నెల 1వ తేదీన పిలిపించిన మనీషా భార్యాభర్తలిద్దరూ కలిసి జాకీర్‌ను దారుణంగా కొట్టి, తాడుతో గొంతు నులిమి హత్య సాక్ష్యాలను దాచిపెట్టేందుకు మృతదేహాన్ని వేలూరు జాలాది రోడ్డు పక్కన పడవేసి పరారయ్యారు.

## గణపవరం వద్ద విషాదం ... మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: నాదెండ్ల మండలంలోని గణపవరం మెయిన్ సెంటర్ సమీపంలోని సీఆర్ కాలేజ్ వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ వైపు నుంచి వస్తున్న మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం, బస్సు అతివేగంగా రావడమే ప్రమాదానికి ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. రోడ్డుకు జరుగుతున్న డివైడర్ల లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందుకున్న నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు, గాయపడిన వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## భాజపా నేతను కలిసిన హేమకుమార్:

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: జెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు సునీల్ రెడ్డిమరియు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్, విజయవాడ నుంచి తిరుపతి వెళుతూ మార్గమధ్యలో చిలకలూరిపేటలో వారిని మర్యాదపూర్వకంగా కలవటమైనది . బిజెపి జిల్లా కార్యదర్శి హేమ కుమార్ కలవటమైనది .

## నూతన తహశీల్దార్‌గా ఎస్. చంద్రశేఖర్ పదవీ బాధ్యతల స్వీకారం

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: నాదెండ్ల మండల నూతన తహశీల్దార్‌గా ఎస్. చంద్రశేఖర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కూడా ఆయన ఇక్కడ తహశీల్దార్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించి, ప్రజల మన్ననలు పొందారు. తాజాగా జరిగిన బదిలీల నేపథ్యంలో, చంద్రశేఖర్ నాదెండ్ల మండల తహశీల్దార్‌గా తిరిగి ఇక్కడే బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేర్చడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యాలయ సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు ఆయనకు స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్‌లో ఘనంగా 11వ హెచ్.ఐ.సి.ఎస్ సదస్సు..
## పాల్గొన్న డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ రావు

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలోని సింధు హాస్పిటల్స్ ఆడిటోరియంలో ప్రతిష్టాత్మకమైన 11వ హైదరాబాద్ ఇంటెన్సివ్ కేర్ సింపోజియంకి (బిడిలీ) అత్యంత వైభవంగా ప్రారంభమైంది. జూన్ 12 నుండి 14 వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో క్రిటికల్ కేర్ వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులు, చికిత్సా విధానాలపై విస్తృతంగా చర్చలు జరుగనున్నాయి. ఈ కీలక సదస్సులో కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కొమ్మినేని వీర శంకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటెన్సివ్ కేర్ వైద్యంలో ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఈ సదస్సు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నిపుణులతో తన అనుభవాలను పంచుకోవడంతో పాటు, తాజా వైద్య పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంపై ఆయన ఆసక్తి కనబరిచారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య నిపుణులు, ఫ్యాకల్టీలు మరియు డెలిగేట్లు పాల్గొని, అత్యవసర చికిత్స విభాగంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన మార్గదర్శకాలపై మేధోమథనం చేస్తున్నారు.

## ఫుడ్ డెలివరీ యాప్ ఆవిష్కరణ

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్నార్టీ మార్గంలో ఉన్న రోటరీ కమ్యూనిటీ హాలులో శుక్రవారం స్థానిక నిర్వాహకుల ఆధ్వర్యంలో జింగ్ ఫుడ్ డెలివరీ యాప్ ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథిగా ఏసుక్రీస్తు శాంతి నిలయం సంఘ కాపరి బ్రదర్ సదానందం క్రిస్టోఫర్ హాజరై యాప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ జింగ్ ఫుడ్ డెలివరీ యాప్ ద్వారా కూరగాయలు, నిత్యావసర సరుకులు, మాంసం, చికెన్, తినుబండారాలు వంటి వాటిని ఇంటివద్దకే తెప్పించుకోవచ్చన్నారు. ఇంట్లోనుండి బయటకు రాలేనివారు టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఈ దశలో ఈ యాప్ ను ఉపయోగించుకుని సులభంగా వేగంగా అతి తక్కువ ఖర్చుతో తెప్పించుకోవచ్చన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు హిందూ మతం ఆధారంగా కాదు...

గుంటూరు విద్య జూన్ 12 ప్రభాతవార్త: ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు హిందూ మతం ఆధారంగా కల్పించలేదని సామాజిక వివక్ష ఆధారంగా కల్పించబడ్డాయని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో యేసు బాబు మాదిగ మాట్లాడారు. భారత రాజ్యాంగంలో ఎక్కడా "హిందూ మతానికి చెందినవారికి రిజర్వేషన్లు ఇవ్వాలి" అని లేదు. రిజర్వేషన్ల వెనుక ఉన్న ప్రధాన కారణం చారిత్రకంగా కొన్ని వర్గాలు ఎదుర్కొన్న సామాజిక వివక్ష, అణచివేత, విద్యా మరియు ఆర్థిక వెనుకబాటుతనం వలన కల్పించబడ్డాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ఆర్టికల్ 16(4) ప్రభుత్వ ఉద్యోగాలలో తగిన ప్రాతినిధ్యం లేని వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఇస్తుంది. ఆర్టికల్ 46 ప్రకారం ఎస్సీలు, ఎస్టీలు మరియు ఇతర బలహీన వర్గాల విద్యా, ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహించాలి అని పేర్కొనబడిందనీ వెల్లడించారు. ఆర్టికల్ 330, 332 ప్రకారం పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల్లో ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించబడింది. ఈ ఆర్టికల్స్‌లో ఎక్కడా "హిందూ మతాన్ని రక్షించడం కోసం" లేదా "హిందూ మతంలో ఉన్నందుకు" రిజర్వేషన్లు ఇస్తున్నామని చెప్పలేదు. రాజ్యాంగం ఉపయోగించిన భాష మొత్తం సామాజిక వెనుకబాటుతనం, వివక్ష, తక్కువ ప్రాతినిధ్యం వంటి అంశాలపైనే ఆధారపడి ఉంది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభ చర్చలలో కూడా రిజర్వేషన్లను సామాజిక న్యాయం కోసం అవసరమైన చర్యగా వివరించారు. ఆయన వాదనలో ప్రధాన అంశం కులవివక్ష వల్ల అవకాశాలు కోల్పోయిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం. అందువల్ల చారిత్రకంగా, రాజ్యాంగపరంగా చెప్పాలంటే: ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు హిందూ మతం కారణంగా రాలేదు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు శతాబ్దాలుగా ఎదుర్కొన్న సామాజిక వివక్ష, అణచివేత, విద్యా మరియు ఆర్థిక వెనుకబాటుతనాన్ని సరిదిద్దడానికి కల్పించబడ్డాయనీ ఏసుబాబు మాదిగ వివరించారు.

## ప్రైవేటు హాస్పటల్లో అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందించాలి.

గుంటూరు విద్య జూన్ 12 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవలో నిబంధనలు లేకుండా అన్ని రకాల వ్యాధులను జాబితాలో చేర్చి రోగులకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలని సుప్రీంకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. స్థానికం గా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో మానసిక వేదనతో మరణిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు . అత్యవసర సమయాలలో వైద్యం సరిగా అందకపోవడంతో ప్రజలు జీవించే హక్కును కోల్పోతున్నారని, ఆరోగ్యం జీవించే హక్కులో భాగమని, ఆరోగ్యం కోల్పోతే భారత రాజ్యాంగంలోని అధికరణ 21 యొక్క మౌలిక స్వరూపం దెబ్బతింటుందని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి ప్రజలకు కల్పిస్తున్న ఆరోగ్య సంక్షేమ పథకాలకు కొన్ని రకాల వ్యాధులకు మాత్రమే చికిత్స అందుతుందని, కీలకమైన వ్యాధులకు మరియు అత్యవసర సేవలకు వైద్యం అందడం లేదని చెప్పారు.

## ప్రజావిజయానికి రెండేళ్లు

గుంటూరు విద్య జూన్ 12 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేస్తుదని ఇది ప్రజా విజయానికి నిదర్శనమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. గుంటూరులోని బ్రాడీపేట కార్యాలయంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు యువత నాయకులు మోహన్ గోపీకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డొక్కా మాణిక్య వరప్రసాద్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పరిపాలన పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో, ప్రజా సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాష్ట్ర పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో నూతన ఆశలను నింపాయి. తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులు లేని భారతదేశ నిర్మిద్దాం: లేబర్ ఆఫీసర్ విష్ణు

చిలకలూరిపేట, జూన్ 12, ప్రభాతవార్త: చిలకలూరిపేట, పట్టణంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని లేబర్ ఆఫీసర్ విష్ణు హోటల్స్, బార్ షాప్స్, ఫర్నిచర్ షాప్స్ మొదలైన వాటిలో తనిఖీలు నిర్వహించారు. యజమానులు బాల కార్మికులను ప్రోత్సహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టబద్ధంగా కార్మికులుకు రావాల్సిన వేతనాలను, పని గంటలను సక్రమంగా నిర్వహించాలన్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కచ్చితంగా జరిమానా మరియు మూడు సంవత్సరాల జైలు పడుతుందని తెలియజేశారు. కనీస వేతనాలు చట్టాలను యజమాలను పాటించాలని తెలియజేశారు.

## డిఆర్డిఎ ఎపిఎం సోమశేఖర్ అరెస్ట్

రొంపిచర్ల, జూన్ 12 ప్రభాతవార్త : స్థానిక డిఆర్డిఎ కార్యాలయంలో ఎపిఎంగా పనిచేస్తున్న సోమశేఖర్ పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో కాకుమాను మండలంలో పనిచేసిన సోమశేఖర్ మండలంలోని గరికపాడు గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యుల ఎమోంట్ ను దుర్వినియోగం చేశారని మహిళలు కాకుమాను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై పొన్నూరు అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టులో విచారణ జరుగుతుంది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో జరుగుతున్న విచారణపై వాయిదాలకు హాజరుకాకపోవడంతో సోమశేఖర్, సిసి సుబ్బారావు, యానిమేటర్, ఇద్దరు గ్రూపు లీడర్లపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. దీంతో డిఆర్డిఎ కార్యాలయంలో విధులలో ఉన్న ఎపిఎం, సిసిలను కాకుమాను పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి, కోర్టులో హాజరు పరచనున్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలి : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :: యోగాను జీవితంలో ప్రతి ఒక్కరూ భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. శుక్రవారం ఉదయం ఆశా, ఎఎన్ఎమ్ లతో యోగాంధ్ర కార్యక్రమం నరసరావుపేటలోని కాసు కన్వెన్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా, నడక, సరైన ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు ప్రతి రోజు యోగ చేయాలన్నారు. రోజువారీ జీవితంలో ఒత్తిడులు ఉన్నప్పటికీ ఆరోగ్యం కోసం యోగాను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 7 నుంచి జూన్ 21 వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో యోగా ట్రైనర్ మరియు గురువులతో యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ సంజన సింహ మాట్లాడుతూ, యోగ విద్యార్థి దశ నుండే ప్రారంభించాలన్నారు. యోగ వలన ఏకాగ్రత పెరుగుతుంది అన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతం : ఎమ్మెల్యే డా. చదలవాడ

నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం ఓ పత్రికా ప్రకటన పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలను కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల సహకారంతో మరింత వేగంగా అభివృద్ధి సాధించగలమని ఎమ్మెల్యే అరవిందబాబు పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన సిఐ లోకనాథం

నరసరావుపేట క్రైమ్, జూన్ 12 ప్రభాతవార్త : స్థానిక ఎస్ ఎస్ అండ్ ఎన్ కళాశాల సమీపంలోని ప్రధాన రహదారిపై వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారులకు, ఆటో డ్రైవర్లకు నరసరావుపేట పట్టణ ట్రాఫిక్ సిఐ లోకనాథం శుక్రవారం ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. పండ్లు, కూరగాయలు అమ్ముకునే వ్యాపారులు రోడ్డు మధ్యలో పెట్టి అమ్ముకోవడం వల్ల ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నివిధాల కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది :: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త ::ప్రజా సమస్యలను పరిష్కరించడంలోను, ధరల నియంత్రణ, ప్రజల అంచనాలను అందుకోవడంలో కుటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఖిచంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లుఖి నీరసన కార్యక్రమాన్ని శుక్రవారం డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా ఆర్డిఓ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ డాక్టర్ గోపిరెడ్డి వినతిపత్రాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించి, మీడియతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## బిఎల్ఏ లకు వర్క్ షాప్

నరసరావుపేట టౌన్, జూన్ 12 ప్రభాతవార్త:: నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బి ఎల్ ఏ లకు టౌన్ హాల్ నందు ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్ పై ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఆర్డిఓ కె బాలకృష్ణ అవగాహన కల్పించారు. ప్రత్యేక వర్కు షాపును బిఎల్ఓ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నరసరావుపేట, రొంపిచర్ల తాహ సిల్దారులతోపాటు , నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ బి రమ్య కీర్తన వా పాల్గొన్నారు.

## తిరుపతి సభ విజయవంతం కావడం ఆనందదాయకం: ఎమ్మెల్యే

నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త : తిరుపతిలో నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ సభకు నరసరావుపేట నియోజకవర్గం తరలివచ్చి విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తిరుపతి సభకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చి కూటమి ప్రభుత్వంపై తమ విశ్వాసాన్ని చాటారని ఎమ్మెల్యే అన్నారు. నరసరావుపేట నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో పాల్గొని సభ విజయవంతానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు.

## జూన్ 28 పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

బాపట్ల, జూన్12, ప్రభాతవార్త: జిల్లాలో ఈ నెల 28వ తేది నిర్వహించనున్న జాతయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను అదేశించారు. జిల్లాలోని చుండూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం పల్స్ పోలియో నిర్వహణపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల పంపిణి కోసం 973 బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా46 మొబైల్‌టీమ్‌లు, 147 రూట్ సూపర్‌వైజర్లు, 4038 మంది



వ్యాక్సినేటర్లు, 27 ట్రాన్సిట్ బూత్‌లను అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో 152 హైరిస్క్ వలస ప్రాంతాలను గుర్తించామని అక్కడ ఉన్న 1728 మంది చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. నియోజకవర్గాల వారిగా పర్యవేక్షణ అధికారులు, పల్స్ పోలియో కార్యక్రమం పర్యవేక్షణ కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. వేమూరుకు జిల్లా సర్వేలైన్స్ అధికారి డాక్టర్ బి.లోకేష్, రేపల్లెఆర్‌బిఎస్‌కే ఎన్‌సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి లలితరాజేశ్వరీ, బాపట్ల కు జిల్లా లెప్రసీ ,టిబి అధికారి డాక్టర్ వి.సోమలనాయక్, చీరాల చంద్రన్న సంచార చికిత్స జిల్లా నోడల్ అధికారి బి.బ్రహ్మం, పర్చూరు జిల్లా న్యూక్లియస్ మెడికల్ అధికారి ఎస్కె మహ్మద్ సాధిక్‌లను నియమించామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోలియో మహోద్యమంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్ధేశం చేశారు. మున్సిపల్ శాఖ బాపట్ల, చీరాల, రేపల్లె మున్సిపల్ కమీషనర్లు తమ సిబ్బందితో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలన్నారు. పోలీస్‌శాఖ ర్యాలీలు, మైక్ ప్రచారానికి ఎస్పీ తగిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. విద్యుత్‌శాఖ ఈనెల 12వ తేది నుంచి30వతేది వరకు పల్స్ పోలియో ప్రక్రియ ముగిసే వరకుజిల్లాలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరపరాను అందించాలన్నారు. పంచాయితీరాజ్ ద్వాక్రా, జిల్లా పంచాయితి అధికారి తమ పరిదిలోని సెక్రటరీలను ఇన్వాల్వ్ చేయాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా పిడీలు స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నాఉ. విద్యాశాఖ, ఐసిడిఎస్ పాఠశాల్లో బూత్‌ల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి అక్కడ తాగునీరు, పరిశుభ్రత ఉండేలా చూడాలన్నారు. అంగన్‌వాడీటీచర్లు మూడు రోజులపాటు చురుకుగా పాల్గొనాలన్నారు. గిరిజన సంక్షేమం యానాది, గిరిజన తండాల్లోని ప్రజల్లో అవగాహన పెంచి పిల్లలందరికి చుక్కలు వేయించే బాధ్యత జిల్లా ట్రైబల్ సంక్షేమ అదికారిదేనన్నారు. రైల్లే స్టేషన్‌లలో ట్రాన్సిట్ బూత్‌ల ఏర్పాటుకు సహాకరిస్తూ, నిరంతరంమైక్ అనౌన్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. స్వచ్ఛంద సంస్ధలు రెడ్‌క్రాస్, రోటరీ, లయన్స్‌క్లబ్ వంటి సంస్థలు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని మీడియా పబ్లిక్‌రిలేషన్స్ అదికారులు ఈ కార్యక్రమాన్నివిస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలోజిల్లావైద్యశాఖ అధికారి విజయమ్మ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సిహెచ్ రత్నమన్మోహన్, డిసిహెచ్‌ఎస్ పద్మావతి, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల, జూన్12, ప్రభాతవార్త, ప్రతినిధి:

వర్షాకాలం సమీపిస్తున్న నేపద్యంలో వాతావరణ మార్పుల వల్ల దోమల ఉధృతి పెరిగి, మలేరియా జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలందరూఅప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి ఎస్.విజయమ్మ పిలుపునిచ్చారు. మలేరియా మసోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా మలేరియా అధికారి నాగార్జునరావు అధ్వర్యంలో చుండూరు గ్రామంలో నిర్వహించిన మలేరియా నివారణ అవగాహన ర్యాలీని అమె ప్రారంబించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఇళ్ళ పరిసరాల్లో ,రోడ్లపై గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. పాత టైర్లు, పూలకుండీలు, ఎయిర్ కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలన్నారు. చెక్ క్లీన్, కవర్ అనే మూడు సూత్రాలను పాటిస్తూ ఇంట్లోని నిటి పాత్రలనునిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండావెంటనే ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు, సహాయంతో లేదా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా లభించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని సంపూర్ణ చికిత్స ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## కలెక్టరేట్‌లో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

బాపట్ల, జూన్12, ప్రభాతవార్త:ప్రతినిధి: కలెక్టరేట్‌కు వచ్చే సందర్శకులు, అక్కడ విధులు నిర్వహించే సిబ్బందికి సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్



వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లా మినరల్ ఫండ్(డిఎంఎఫ్) నుంచి రూ.3లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్‌ప్లాంట్‌ను శుక్రవారం కలెక్టర్ ప్రారంబించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌కు వివిధ పనులనిమిత్తం ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు వస్తుంటారన్నారు. వారందరికి ఈ ప్లాంట్ ద్వారా ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడానికి ఈ ఎర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ గంగాదర్‌గౌడ్, ఏవో మల్లిఖార్జునరావు, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం ఇంజనీర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## అర్జీదారుల వద్దకు తహసిల్దార్ దాసరి రవీంద్ర కుమార్

కర్లపాలెం, జూన్12, ప్రభాతవార్త: కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయానికి వివిధ రకాలైన సమస్యలతో వచ్చే వారికి మండల మెజిస్ట్రేట్ తహసీల్దార్ అండగా నిలుస్తున్నారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించే విధంగా ఆయన చర్యలు చేపడుతున్నారు. అర్జీదారులకు కూర్చోవడానికి కుర్చీలు, త్రాగటానికి మంచినీరు ఏర్పాటు చేసి వారి వద్దకే వచ్చి వారి సమస్యను తెలుసుకుని తక్షణమే వీఆర్వోలకు ఆదేశాలిచ్చి దానిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నారు. దీనిపట్ల అర్జీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## జూన్ 15 నుంచి ఇంటింటా ఓటర్ల మ్యాపింగ్

### 44 మంది బీఎల్వోల తీరుపై కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తీవ్ర అసంతృప్తి

బాపట్ల, జూన్12, ప్రభాతవార్త, ప్రతినిధి: జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ నుండి జూలై 15 వరకు జిల్లా వ్యాప్తంగా ఇంటింటా సర్వే చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆయన సుదీర్ఘంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ప్రతి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని, విచారణ ముగిశాక సదరు యజమాని నుంచి తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రం తీసుకోవాలన్నారు. విధుల్లో నిరక్ష్యం వహిస్తున్న 44 మంది బీఎల్వోల తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బద్ధకాన్ని వీడి, నిబద్ధతతో పనిచేయాలని హెచ్చరించారు. చీరాల, రేపల్లె, నగరం మండలాల్లో ఓటర్ల నమోదు పురోగతి మందగించడంపై అధికారు లను ఆరా తీస్తూ.. తక్షణమే వేగం పెంచాలని ఆదేశించారు. ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా నిక్కచ్చిగా పనిచేసి, ప్రజల్లో



నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు. "స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సచివాలయాల తనిఖీలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా సాగాలన్నారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 2.5 లక్షల మందిని సభ్యులుగా చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. వీరందరికీ ఉచితంగా యోగాసనాల్లో శిక్షణ ఇచ్చి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారి వివరాలను డిజిటల్ అసిస్టెంట్లు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలని, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. బాపట్ల ఇండోర్ స్టేడియంలో ప్రతిరోజూ యోగా శిక్షణ జరుగుతుందన్నారు. శనివారం (జూన్ 13) పర్చూరు పరిధిలోని అద్దంకి నాంచారమ్మ గుడి వద్ద నిర్వహించే జిల్లా స్థాయి "యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ఈ నెల 19న నిర్వహించనున్న "రెండేళ్ల నమ్మకం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అదే రోజు సంక్షేమ పథకాల పంపిణీ సజావుగా సాగేలా చూడాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎరువుల విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలోని 249 రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతుల పూర్తి వివరాలను ఏపీఎస్ఆర్ (తిశీళీళి), ఏపీ ఐఎంఎస్ (తిశిఱీళీ) యాప్‌లలో త్వరితగతిన నమోదు చేయాలన్నారు. యాప్‌లలో నమోదైన రైతులకు మాత్రమే ఎరువులు, పురుగుమందులు అందుతాయనే విషయాన్ని రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 367 ఎరువుల రిటైల్ వ్యాపారులను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఏరియా విక్రయాలను క్రమబద్ధీకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీసీఆర్సీ కార్డులు అందజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్, డీఆర్వో జి.గంగాధర్ గౌడ్. జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల జిల్లా

## ఉయ్యూరులో వెన్నుపోటుకు రెండేళ్లు

కంకిపాడు జూన్ 12 (ప్రభాతవార్త): సంపద సృష్టించేది వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయితే దాన్ని అమ్ముకునేది చంద్రబాబు అని పెనమలూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి అన్నారు. పార్టీ ఆదేశానుసారం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉయ్యూరు టౌన్ నందు శుక్రవారం వైయస్సార్ కుటుంబ సభ్యులందరికీ వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని కార్యకర్తలు అభిమానులు నాయకులు వేలాదిగా విచ్చేసి నిర్వహించారు. ఉయ్యూరు వీరమ్మ తల్లి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి వద్ద నుండి పాదయాత్రగా ప్రారంభమై నిరసనలు తెలియజేసుకుంటూ తహసీల్దార్ కార్యాలయం వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త దేవ భక్తుని చక్రవర్తి మాట్లాడుతూ చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు గడిచిందని రికార్డులతో నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీలు నిర్వహించారు. బాబు మానిఫెస్టో అంతా మాయ మానిఫెస్టో అని రెండేళ్లు గడిచిన మెగా డీఎస్సీ లేదని అది కాస్త దగా డిఎస్సి అయిందని ఎద్దేవా చేశారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కింది

అమరావతి , జూన్ 12 (ప్రభాతవార్త): చంద్రబాబు వెన్నుపోటుకు 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమరావతి పట్టణంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ ను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను దగా చేసిందని శంకర్రావు మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకంలో ముఖ్యంగా స్త్రీ నిధి పథకం 1500 రూపాయలు ఇస్తానని స్త్రీలను మోసం చేశారని విమర్శించారు. నారా లోకేష్ యువగళం యాత్రలో నిరుద్యోగులకి ప్రతినెల 3వేలు రూపాయలు ఇస్తామని దగా చేశారని దుయ్యబట్టారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ మహిళలకు 50 సంవత్సరాలు నిండితే పెన్షన్ ఇస్తామని మహిళలను వెన్నుపోటు పొడిచారని ఎద్దేవా చేశారు. మహిళల అక్రమ రవాణా జరిగిందని గొంతు చించుకున్న పవన్ కళ్యాణ్ నోరు ఎందుకు మెదపటం లేదని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు రుణమాఫీ చేస్తామని చెప్పి అప్పుడు కూడా ప్రజలను మోసం చేశాడని గుర్తుచేశారు. ఇలాంటి వెన్నుపోటు రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ పరిశీలకులు ఈద సాంబిరెడ్డి, అమరావతి మండల పార్టీ అధ్యక్షులు హనుమంతరావు, పెదకూరపాడు ఎంపీపీ మీరయ్య, నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు ఫోటో రైటప్: సూపర్ తుస్ కార్యక్రమంలో ప్రతిపాడు వైసిపి ఇన్చార్జ్ బాలసాని, పార్టీ శ్రేణులు.

## సూపర్ సిక్స్ సూపర్ తుస్ అయిందంటూ ఆగ్రహం..

వట్టిచెరుకూరు, జూన్ 12, (ప్రభాతవార్త) : వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమం ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఘనవిజయాన్ని సాధించిందని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ బలసాని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. వైసిపి సమన్వయకర్త బలసాని ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్తిపాడు పాతమల్లాయపాలెం రోడ్డు వద్దగల దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దనుండి వేలాదిమంది వైసీపీ కార్యకర్తలతో భారీర్యాలీ ప్రారంభమై హెచ్పి పెట్రోల్ బంకు వరకు సాగింది. ఈ ర్యాలీతో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి జనసంద్రంగా మారింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా వేలాదిమంది పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు కార్యక్రమానికి తరలివచ్చారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ...చంద్రబాబు విధ్వంసానికి, వినాశనానికి రెండేళ్లు అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ తుస్ గా మారాయని విమర్శించారు. డ్వాక్రా రుణమాఫీ అమలు కాకపోగా మహిళా సంఘాలకు కనుమరుగవుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ఇప్పటికే 25శాతం డ్వాక్రా సంఘాలు రద్దయ్యాయని ఆరోపించారు. ఎన్టీఆర్‌తో ప్రారంభమైన చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలు నేడు రాష్ట్ర ప్రజల గుండెలపై గాయాలు చేసే స్థాయికి చేరుకున్నాయన్నారు. నిరుద్యోగులకు నిలువునా ముంచారని, యువగళంతో నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదన్నారు ఆయనకు మాత్రం మంత్రి ఉద్యోగం వచ్చిందని తెలిపారు. రెండేళ్లలో రైతుల గురించి పట్టించుకునే నాథుడే లేడని, ఈ ప్రభుత్వంలో పంటలు లేక పండిన ఆకొరా పంటలకు గిట్టుబాటు ధరలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఈ రెండేళ్లలో ఎన్నో మోసాలు, అన్యాయాలు జరిగాయని, గతంలో జగనన్న డ్వాక్రా రుణాలు మాఫీ చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు నిర్వాకంతో డ్వాక్రా సంఘాలు మాఫీ అవుతున్నాయని, నియోజకవర్గంలో ఇప్పటికే 30 శాతం సంఘాలు నిర్వీర్యమయ్యాయని వివరించారు. రాష్ట్రంలో రైతులు, పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొన్ని పోలీస్‌స్టేషన్లలో చట్టబద్ధ పరిపాలనకు బదులుగా పంచాయితీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో రేషన్, మైనింగ్ మాఫియాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని, వీటితో టిడిపి నేతలు డబ్బులు సంపాదిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, మీ ఆశీర్వాదంతో పేదలకు సేవ చేస్తానని బలసాని కిరణ్ కుమార్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైస్సార్‌సీపీ విజయం సాధించి ఫ్యాన్ గాలికి టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమనే ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ గులాం రసూల్, వివిధ మండలాల వైసిపి పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, డివిజన్ స్థాయిలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నేడు పెదనందిపాడు వరగాని సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

పెదనందిపాడు జూన్ 12 (ప్రభాతవార్త)పెదనందిపాడు సెక్షన్, 33/11కెవి పెదనందిపాడు సబ్ స్టేషన్ ,మరియు 33/11కెవి వరగాని సబ్ స్టేషన్ పరిధిలో, శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11కెవి విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు మైంటెనెన్సు నిమిత్తము పెదనందిపాడు మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని పొన్నూరు విద్యుత్ శాఖ డి ఈ ఓ అశోక. పెదనందిపాడు విద్యుత్ శాఖ ఏఈ డి మురళీకృష్ణ లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

వట్టిచెరుకూరు, జూన్ 12, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పాఠశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ బి.లింగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా శుక్రవారం మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామం ముట్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆర్జెడి స్థానిక ఎంఈఓలతో కలిసి శుక్రవారం సందర్శించారు. కొత్త విద్యా సంవత్సరానికి హాజరైన విద్యార్థులకు పుష్పాలు అందజేసి ఆప్యాయంగా స్వాగతం పలికారు. విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యా వాతావరణం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్జెడి మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ విద్యపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో ఆరవ తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థులకు గులాబీ పుష్పాలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. విద్యాభ్యాసం విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రవేట్



పాఠశాలల్లో పిల్లలను చేర్పించి అధిక ఫీజులతో ఆర్థిక భారం మోసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. విద్యార్థులకు అందించాల్సిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను ఎలాంటి జాప్యం లేకుండా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కిట్లలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, బెల్ట్‌లు, షూస్ తదితర విద్యా సామగ్రి విద్యార్థులకు అందజేయ బడుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించి పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించి, విద్యార్థులకు అవసరమైన అన్ని పారిశుద్ధ్య సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణ విశాలంగా ఉండటంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటి హరిత వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనతో ముందుకు సాగుతూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతిలో 82 మంది, ప్రాథమిక పాఠశాలలో 27 మంది విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటివరకు చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు జి.సత్యనారాయణ మూర్తి, నిర్మల, జడ్పీహెచ్‌ఎస్ సిబ్బంది హెచ్‌ఎం టి.జోస్ మేరీ, కె.శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, టి.నాగప్రసన్న, బాలశౌరి, అచ్యుతరావు, శ్రీదేవి, ఆండాలు, నిర్మల, రమేష్, కృష్ణకుమారి, రమాదేవి, నాగేశ్వరరావు, విజయ, జ్యోతి, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్‌ఎం అలివేలు మంగతయారు, నాగమల్లేశ్వరి, జాన్ బాబు, చెన్నకేశవరావు, అనిత, కుమారి, అర్చన, సునీత, విజయశాంతి, ఎస్‌ఎంసి కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలుగా పరాశరం

పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలుగా పరాశరం శేషుకుమారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రస్తుత అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి తెలిపారు. నూతన



అధ్యక్షురాలుగా పరాశరం రంగవల్లి, కార్యదర్శిగా పి.మోహనలక్ష్మి, కోశాధికారిగా పి.నిర్మలాదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు పరాశరం శేషుకుమారి మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యుల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి క్లబ్‌కు మ ంచి పేరు తెచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత క్లబ్ సభ్యుల సహాయ సహకారాలు కూడా తీసుకొని క్లబ్ సేవలను పరిగెత్తిస్తామన్నారు. నూతన కమిటిని జి.కృష్ణకుమారి, పరాశరం రంగవల్లి, బిఎన్ మంజరి, మన్నవ అనసూయాదేవి, పి.ఉమాకుమారి, శబలాదేవి, అమరేశ్వరి, పి.లక్ష్మీకుమారి, ఎన్‌వి పద్మావతి తదితరులు అభినందించారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించబోమని అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్ హెచ్చరించారు. నిడుబ్రోలు టిడ్కో కాలనీని సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. కాలనీలో ఎలాంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, ప్రజలు తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను రహస్యంగా ఉంచుతామన్నారు. శాంతభద్రతల విషయంలో రాజీపడబోమన్నారు. అక్రమ మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు విక్రయించినా, ఉపయోగించినా చట్టపరమైన చర్యలు



తీసుకొంటామన్నారు. కాలనీలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత పెడత్రోవ పట్టకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ, నిఘా పెట్టాలన్నారు. ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ రకాల వ్యక్తులు ఫోన్లు చేసి మీకు లాటరి తగిలింది,...మీ ఫోన్‌కు ఓటీపి వస్తుంది...చెప్పండి అని మోసం చేస్తుంటారని, అలాంటి మోసగాళ్ళపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరీ ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ఏఐ వినియోగం అత్యంత అవసరం


పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: సైబర్ భద్రత, నెట్ వర్కింగ్ వ్యవస్థల సామర్థ్య పెంపులో కృత్రిమ మేధస్సు(ఏఐ) కీలక పాత్ర పోషిస్తోందని ఐఈఈఈ కేరళ సెక్షన్ చైర్మన్ ప్రొఫెసర్ బీఎస్ మనోజ్ అన్నారు. నెట్ వర్క్‌లపై జరిగే దాడులను గుర్తించడం, అనుమానాస్పద కార్యకలాపాలను విశ్లేషించడం, భద్రతా లోపాలను ముందుగానే గుర్తించి నివారించడం వంటి అంశాల్లో ఏఐ అత్యంత



ప్రభావవంతంగా పనిచేస్తోందన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఐఈఈఈ, ఐఈఈఈ కమ్యూనికేషన్స్ సొసైటీ సాంకేతిక సహకారంతో నిర్వహిస్తున్న మూడు రోజుల 2026 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కాగ్నిటివ్ కంప్యూటింగ్ అండ్ నెట్ వర్కింగ్ సిస్టమ్స్-2026 ప్రారంభమైంది. కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం సదస్సుకు సంబంధించిన పోసీడింగ్స్ బుక్‌ను ఆవిష్కరించారు. కాగ్నిటివ్ కంప్యూటింగ్, ఇంటెలిజెంట్ నెట్ వర్కింగ్, ఏఐ ఆధారిత డేటా-డ్రివెన్ సిస్టమ్స్ వంటి అంశాలపై దేశ విదేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు మొత్తం 109పరిశోధనా పత్రాలను సదస్సుకు సమర్పించారు. చైర్మన్, ప్రొఫెసర్ బీఎస్ మనోజ్ మాట్లాడుతూ ఏఐ ఆధారిత నెట్‌వర్కింగ్ భవిష్యత్ డిజిటల్ ప్రపంచానికి పునాదిగా మారుతోందన్నారు. నెట్‌వర్క్ ట్రాఫిక్ విశ్లేషణ, డేటా ప్రవాహ నిర్వహణ, భద్రతా ముప్పుల గుర్తింపులో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని తెలిపారు. 5జీ, 6జీ కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్లౌడ్ కంప్యూటింగ్, స్మార్ట్ సిటీల అభివృద్ధిలో ఏఐ కీలకంగా మారిందని చెప్పారు. మరో అతిథి బెంగళూరులోని శామ్‌సంగ్ ఆర్ అండ్ డీ ఇనిస్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ మదన్ రాజ్ కనగరత్నం మాట్లాడుతూ ఏజెంటిక్ ఏఐ భవిష్యత్ నెట్‌వర్కింగ్ వ్యవస్థలను మరింత స్వయం ప్రతిపత్తి కలిగినవిగా తీర్చిదిద్దుతోందన్నారు. సాధారణ జనరేటివ్ ఏఐతో పోలిస్తే, ఏజెంటిక్ ఏఐ పరిస్థితులను విశ్లేషించి లక్ష్యాల సాధన కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి స్వయంగా చర్యలు చేపట్టగలదని వివరించారు. మరో అతిథి టీసీఎస్ గ్లోబల్ హెడ్, ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ వైస్ చైర్మన్ బాలా ప్రసాద్ పెద్ది మాట్లాడుతూ కనెక్టెడ్ ఇంటెలిజెన్స్ అనేది కేవలం పరికరాల అనుసంధానం మాత్రమే కాకుండా, వాటి ద్వారా సేకరించే డేటాను విలువైన నిర్ణయాలుగా మార్చే సమగ్ర వ్యవస్థ అని అన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోఐర్లాండ్‌కు చెందిన ప్రొపెసర్ డాక్టర్ మాజిద్ బట్, న్యూకాసిల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ దీపాయన్ భౌమిక్, యూనివర్సిటీ ఆఫ్ హాట్ అల్సాస్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ పాస్కల్ లో రెంజ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశల్ని కూటమి ప్రభుత్వం నీరుకార్చింది

పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: సూపర్ సిక్స్ సూపర్ మోసంగా మారిందని, ప్రజల ఆశల్ని కూటమి ప్రభుత్వం నీరుగార్చిందని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్ను పోటుకు రెండేళ్ళు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయిలో వైకాపా నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈసందర్భంగా ఇటింపాడు రోడ్డులోని పార్టీ కార్యాలయంల నుంచి ర్యాలీగా బయలుదేరి, గాంధీబొమ్మ సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సభలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలు, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పెట్టించి, ప్రచారంతో అధికారంలోకి వచ్చారన్నారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను నేటికీ అమలు కాలేదన్నారు.యువతకు ఉద్యోగాలు లేవు,




నిరుద్యోగ భృతి, రైతులకు భరోసా, మహిళలకు రక్షణ లేదన్నారు. విద్యార్థులకు భవిష్యత్తు కనిపించడం లేదన్నారు. కార్మికుల పొట్టకొట్టే ప్రభుత్వం ఇది అని చెప్పారు.మెగా డిఎస్సీ పేరుతో యువతీ యువకులను దగా చేశారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనను నిలిపివేసి ప్రజల నోటీకాడ ముద్దను లాక్కున్న ప్రభుత్వం ఇదేనన్నారు. పథకాలను రద్దు చేసి, ధరలను పెంచి, పన్నుల భారం మోపి ప్రజలను ఆర్థికంగా దెబ్బతీసిందన్నారు. రెండు సంవత్సరాలుగా ప్రజలకు చేసింది అభివృద్ధి కాదు...మోసం, ద్రోహం, వెన్నుపోటు మాత్రమేనన్నారు.రైతు ఏడుస్తున్నాడు, యువకుడు నిరుద్యోగి తిరుగుతున్నాడు, మహిళలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. కార్మికుడు ఉపాధికోసం పోరాడుతున్నాడన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రచారాలకే పరిమితమై ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణాధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ, షేక్ నాజర్, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, డక్కుమళ్ళ రవి, గేరా సంజీవ్, మంద్రు అనిత, కాలింత రమేష్, గోపిశెట్టి వాసు, వేముల మూర్తిరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహ లీలకు అంతర్జాతీయ అవార్డు

పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: పొన్నూరు పట్టణానికి చెందిన డాక్టర్ గర్నెపూడి స్నేహలీలకు అంతర్జాతీయ అవార్డు దక్కింది. అందుకు సంబంధించిన వివరాలు బాపట్ల వ్యవసాయ కళాశాలలో టీచింగ్ అసోసియేట్‌గా పనిచేస్తున్న గర్నెపూడి స్నేహలీల బ్యాంకాక్ థాయిలాండ్‌లో జరిగిన పదవ



అంతర్జాతీయ సదస్సుకు హాజరైంది. అంతర్జాతీయ సదస్సులో విశిష్ట ప్రతిభ కనబరచి అదేవిధంగా సదస్సులో నిర్వహించిన శాస్త్రీయ పత్రాల ప్రదర్శనలో ద్వితీయస్థానాన్ని సాధించింది. ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకుల సమక్షంలో డాక్టర్ గర్నెపూడి స్నేహ లీల తమ పరిశోధనా ఫలితాలను సమర్పించారు. ఆమె ప్రదర్శించిన పరిశోధనా పత్రం నాణ్యత, వినూత్నత, శాస్త్రీయ ప్రాముఖ్యతకు గుర్తింపుగా న్యాయనిర్ణేతలు డాక్టర్ సుశీల్‌కుమార్ హిమాన్స్(డిప్యూటీ డీన్ ఏషియన్ థాయిలాండ్)వారు స్నేహ లీలకు యంగ్ అచీవర్స్ అవార్డును ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన స్నేహలీలను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సహచర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## ఓటర్ల జాబితా తయారీలో బిఎల్వోలు చిత్తశుద్ధితో పనిచేయాలి

పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బిఎల్వోలు పూర్తిస్థాయిలో అవగాహన పొంది, ఓటర్ల జాబితా తయారీలో చిత్తశుద్ధితో పనిచేయాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి, ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ డైరెక్టర్ ధీరావత్ దుర్గాబాయి ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం బిఎల్వోలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గాబాయి మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను సక్రమంగా పరిశీలన చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరణించినవారి పేర్లు తొలగింపుకు సంబంధించిన విషయాల్లో అత్యంత జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా సూపర్ వైజర్లు కూడా బిఎల్వోలు చేసే ఇంటింటి సర్వేని పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయడమే ధ్యేయంగా ఎన్నికల కమిషన్ పనిచేస్తోందన్నారు.

## జోన్ చైర్మన్‌గా ఝాన్సీరాణి



పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన బేతాళ ఝాన్సీరాణిని నియమిస్తూ 316హెచ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావిపూడి లక్ష్మీనారాయణ నియామక పత్రాలు అందజేశారు. ఝాన్సీరాణి ప్రస్తుతం లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలుగా ఉన్నారు. ఈ నెలాఖరుకు ఈమె పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో, ఈమె సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఝాన్సీరాణి జోన్ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో స్వర్ణపురి మహిళ క్లబ్ మహిళలు, లయన్స్‌క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు. జోన్ చైర్మన్‌గా తన వంతు విధులను సక్రమంగా నిర్వహించి, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేవిధంగా క్లబ్‌లను చైతన్య పరుస్తానని హామీ ఇచ్చారు...

## అధికారులూ సమస్యలు పరిష్కరించరూ!!

పొన్నూరు, జూన్ 12,ప్రభాతవార్త: ప్రజల వద్ద నుంచి పన్నులు ముక్కుపిండి వసూలు చేసే మునిసిపల్ అధికారులు పౌరులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని పట్టణ



ప్రజానీకం గగ్గోలు పెడుతుంది. అందుకు నిదర్శనం శాంతినగర్, 19వ వార్డే. శాంతినగర్‌లోని వెంకటేశ్వర కళాశాల వైపు వున్న రోడ్డు పల్లంలో ఉండడం, మురుగునీరు కాలువల్లో సక్రమంగా పారుదల కావడంతో వర్షం కురిసినప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ పేరుతో హడావిడి చేసిన అధికారులకు మాత్రం శాంతినగర్‌లోని సమస్యలు కనిపించడం లేదా..? అని ప్రశ్నిస్తున్నారు. కాలువల్లో సిల్ట్ తొలగించకపోవడంతో మురుగునీరు తెట్టలు కట్టి దోమలకు నివాస కేంద్రాలుగా మారుతున్నాయి. కాలువల వెంబడి మొలిచిన గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించడంలో కూడా అధికారులు శ్రద్ధ పెట్టడం లేదని చెప్తున్నారు. ఎండిపోయిన చెత్తను తొలగించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్లపై నీరు ప్రవహిస్తుంది. దీంతో రోడ్లపై నడిచివెళ్ళే పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రోడ్డుపై వాహనాలు కూడా ప్రవహిస్తూంటాయి. వాటి నుంచి చింది వచ్చే మురుగునీరు పాదచారులపై పడి పనులకు తీవ్ర ఆటంకంగా మారుతుందని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు మాటలు చెప్పకుండా చేతల్లో సమస్యలను పరిష్కరించి చూపించాలని ప్రజానీకం కోరుతున్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన చంద్రబాబు: పి.ఎన్.మోహన్‌కృష్ణ

రేపల్లె, జూన్ 12, ప్రభాతవార్త:కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగ మోహన్‌కృష్ణ ఆరోపించారు.శుక్రవారం చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు అంటూ బస్టాండ్ సెంటరు నుండి తాలూకా సెంటరు వరకు నల్ల బ్యాడ్జీలు,నల్ల బెలూన్లతో వైసీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ సెంటరులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను చంద్రబాబు దారుణంగా మోసం చేశారని విమర్శించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సంక్షేమం సాధ్యమని ప్రజలు ఓ నిర్ణయానికి వచ్చారని ఆయన తెలిపారు.కూటమి పాలనలో ప్రజా సమస్యలకు పరిష్కారం లభించడంలేదని ఆయన పేర్కొన్నారు.కూటమి ఇచ్చిన హామీలను నేరవేర్చేవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న రేపల్లె నియోజకవర్గంలోని వైకాపా కార్యకర్తలు,నాయకులు,అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.మేనిఫెస్టోను పవిత్రమైన భగవద్గీత,బైబిల్,ఖురాన్‌గా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భావిస్తే చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్ళుగా వెన్నుపోటు పొడుస్తూనే ఉందని ఆయన విమర్శించారు.భవిష్యత్‌లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కరేటి శేషగిరిరావు,చిమటా బాలాజీ,రేపలె పట్టణం,రేపల్లె రూరల్,నగరం,నిజాంపట న్నం,చెరుకుపల్లి మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన జరగాలి

రేపల్లె, జూన్ 12, ప్రభాతవార్త:బాల కార్మికులు పనిచేస్తూ విద్యకు దూరమవుతున్నారని పారా లీగల్ వాలంటీర్ వాగోలు బాబూరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు రేపల్లె పాతబస్తీలోని అంకమ్మ చెట్టు వద్ద ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బాల్యంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల విద్యాభ్యాసం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాఠశాలలు,ప్రభుత్వ పాఠశాలల ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వివరించారు.కార్మికులు,వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు "బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం,భావి భారతపౌరులను కాపాడుదాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు రాచాబత్తుని శ్రీనివాసరావు,సయ్యద్ తాహిర్ అహ్మద్,చెన్ను నాగమల్లేశ్వరరావు,జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం,ఆలా మెషే,కనపర్తి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిలుస్తోంది

రేపల్లె, జూన్ 12, ప్రభాతవార్త:పురపాలక సంఘంలోని 5,6 వార్డుల అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే,అంగన్‌వాడీ పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రీ స్కూల్ విద్యను పూర్తిచేసుకుని ప్రాథమిక పాఠశాలలో చేరనున్న చిన్నారులను అభినందించారు.ఈ సందర్భంగా రేపల్లె ఐసిడిఎస్ సిడిపివో ఎం.సుచిత్ర మాట్లాడుతూ ప్రీ స్కూల్ విద్య,పోషకాహారం,ఆరోగ్య సేవల ప్రాముఖ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు.3 సంవత్సరాల వయసు పూర్తయిన పిల్లల నివాసాలను సందర్శించి అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించేందుకు అంగన్‌వాడీ ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.పిపి-1 సిలబస్,ఆటలు,పాటలు,వివిధ విద్యా కార్యక్రమాల ద్వారా చిన్నారుల మేధో వికాసం,భాషా నైపుణ్యం,సామాజిక,భావోద్వేగ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సిహెచ్.హిమబిందు,అంగన్‌వాడీ కార్యకర్తలు దుర్గ,శిరీష,తల్లులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మరక్షణకు పాటుపడాలి

రేపల్లె, జూన్ 12, ప్రభాతవార్త:దేవాలయాలలో హిందూ ధర్మరక్షణ కోసం నెలవారీగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండలంలోని గుడ్డికాయలంకలోని అంకమ్మ తల్లి దేవాలయంలో సత్సంగం,నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు హిందువులలో కుల బేధాలు లేకుండా ఐక్యతతో హిందూ ధర్మరక్షణకు పాటుపడాలని చెప్పారు.రెండో శనివారం ఏకాదశి నగర సంకీర్తన, ప్రతి వారం భజనలు,ప్రతి పౌర్ణమికి సామూహిక హారతులు నిర్వహించాలని ఆయన సూచించారు.హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు,జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల టెట్ సమస్య పరిష్కరించాలి

రేపల్లె, జూన్ 12, ప్రభాతవార్త:తెలంగాణ,తమిళనాడు,ఒరిస్సా రాష్ట్రాల మాదిరిగా ఆంధ్ర ప్రదేశ్‌లో టెట్ నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో యుటిఎఫ్ రేపల్లె ప్రాంతీయ మండలాల ఉపాధ్యాయులకు నిర్వహించిన సదస్సుకు జిల్లా కార్యదర్శి జి.శాంతారావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంలోని క్లాజ్ 23లోని సబ్ క్లాజ్ 1కి సవరణ చేసేవిధంగా కేంద్రంతో మాట్లాడి టెట్ ఇబ్బందిని తొలగించాలని కోరారు.గత ప్రభుత్వం కేంద్రానికి పంపిన వివరాల ప్రకారం కేంద్రం 2025 డిసెంబరులో 26 రాష్ట్రాలకు జిల్లాల పునర్విభజనపై ఆమోదం తెలుపుతూ గెజిట్ విడుదల చేసిందన్నారు.ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం జీఓ 45,54లను విడుదల చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం వేగవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సదస్సులో యుటిఎఫ్ జిల్లా నాయకులు జడ వినయ్ కుమార్,ఎ.శ్రీనివాసరావు,ఎంవి సుబ్రహ్మణ్యం,ఎం.వెంకటేశ్వరరెడ్డి, ఆర్.హరిప్రియ, సిహెచ్.బాపయ్య,ఎస్.విజయ్‌కుమార్,మండలాల అధ్యక్ష,కార్యదర్శులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొండవీడు పాఠశాలను సందర్శించిన డిప్యూటి ఇఓ

యడ్లపాడు, జూన్ 12, ప్రభాతవార్త : జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ షేక్ సుభాని శుక్రవారం పిఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల కొండవీడును సందర్శించారు. 202627 విద్యాసంవత్సర ప్రారంభం సందర్భముగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతం, విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదో తరగతి మొదటి బ్యాచ్ విద్యనభ్యసిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం సమష్టి కృషితో విద్యార్థుల ప్రతిభను పెంపొందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన డిప్యూటీ ఈఓ స్వయంగా భోజనాన్ని రుచి చూసి భోజనం నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ విద్యాసంవత్సరం లో మొదటగాప్రాథమిక పాఠశాల విద్యార్థులకు "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర" కార్యక్రమం కింద పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడి, తమ పిల్లల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాధవి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయ బృందం అంకితభావంతో కృషి చేస్తోందని తెలిపారు. పిఎంశ్రీ పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణమూర్తి పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులు, విద్యా కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈఓ గారు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల అభ్యాస ఫలితాల పెంపు, నూతన ప్రవేశాల సాధన, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఝున్ను సర్, రాజు, సాంబశివరావు, సుందరమ్మ, ఉమాదేవి, శశికళ, కరుణ, స్లీవమ్మ, అనూష, లావణ్య పాల్గొన్నారు. అలాగే పాఠశాల చైర్మన్ రసూల్, వైస్ చైర్మన్ కృష్ణవేణి మరియు తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూములు రీ సర్వే చేయటం వలన రైతులకు మేలు: కొల్లిపర తహసిల్దార్ సిద్దార్ధ

కొల్లిపర జూన్12(ప్రభాతవార్త): భూములను రిసర్వే చేయడం వలన రైతులకు మేలు జరుగుతుందని కొల్లిపర మండల తహసీల్దార్ సిద్ధార్థ పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఓలకు విలేజ్ సర్వేయర్లకు ఆయన భూముల రీసర్వే పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు భూ సర్వే గురించి విఆర్వోలకు విలేజ్ సర్వేయర్లకు తీసుకోవాల్సిన



జాగ్రత్తల గురించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా తహసీల్దార్ సిద్ధార్థ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో భూ యజమానుల సమక్షంలోనే కొలతలు నిర్వహించాలని తెలియజేశారు చేసేటప్పుడు సంబంధిత భూ యజమానులు తమ పంట పొలాల వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు గ్రామాల్లో భూముల రిసర్వే జరుగుతుందని రైతులకు ముందస్తుగానే తెలియజేయాలన్నారు భూ వివాదాలకు తావు లేకుండా ఖచ్చితంగా హద్దుల నిర్ధారణ చేయాలని తెలిపారు ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేష్,ఆర్ఐ వంశీకృష్ణ,మండల సర్వేయర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య :ఎంఈఓ

కొల్లిపర జూన్12(ప్రభాతవార్త): కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నట్లు కొల్లిపర మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీలత పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో ఎంఈఓ ఝాన్సీలత మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి రోజే విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు తెలిపారు ఉపాధ్యాయులకు స్వాగతం పలికినట్లు ఆమె తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేర్పించడం వలన అనేక మౌలిక వసతులు పొందడానికి అవకాశం



ఉంటుందని పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వటం జరిగిందన్నారు మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులు మరల ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినందుకు వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అలివేలు కుమార్,సిఆర్పి పెదపర్తి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు సిసిఆర్ సి కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి: మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

కొల్లిపర జూన్ 12(ప్రభాతవార్త): కొల్లిపర మండల పరిధిలోని కవులు రైతులు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కొల్లిపర మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర తాసిల్దార్ కార్యాలయంలో సిసిఆర్సి కార్డులపై వీఆర్వోలు విఆర్ఏలతో ఆయన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఆర్ ఐ వంశీకృష్ణ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సిసిఆర్సి కార్డు వలన ప్రభుత్వపరంగా అనేక రాయితీలు పొందవచ్చునని డిఏపి యూరియా కొనుగోలు చేయడానికి సి సి ఆర్ సి కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు రైతులు సిసిఆర్సి కార్డుల కోసం సచివాలయాల్లోని వీఆర్వోలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు తాసిల్దార్ సిద్ధార్థ మాట్లాడుతూ సిసిఆర్సి కార్డు ఉన్న కవులు రైతులకు బ్యాంకు రుణాలతో పాటు అన్నదాత సుఖీభవ పథకం పంట నష్ట పరిహారం పొందడానికి అవకాశం ఉందన్నారు భూ యజమానులు కూడా కవులు రైతులకు సహకరించాలన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లను సీజ్ చేసిన కొల్లిపర పోలీసులు:

కొల్లిపర జూన్ 12(ప్రభాతవార్త): కొల్లిపర మండల పరిధిలోని బొమ్ము వానిపాలెం కొల్లిపర మున్నంగి వల్లభాపురం అన్నవరం తదితర గ్రామాల్లో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఐదు టిప్పర్లను ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం నిర్వహించిన దాడుల్లో సీజ్ చేశారు ఈ దాడుల్లో కొల్లూరు మండలం గాజులలంక నుండి గుంటూరుకు ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఐదు టిప్పర్లను తూములూరు అడ్డరోడ్డు వద్ద సీజ్ చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు సీజ్ చేసిన ఇసుక టిప్పర్లను తహసీల్దార్ కార్యాలయానికి తరలించడంతో తాసిల్దార్ సిద్ధార్థ ఒక్కొక్క టిప్పర్ కు 15 వేల రూపాయలు చొప్పున 5 టిప్పర్లకి 75 వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ జూన్ నుండి అక్టోబర్ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కృష్ణానదికి వరదలు వచ్చే అవకాశం ఉందని ఈ మూడు నెలల పాటు ఇసుక తవ్వకాలు నిలిపి వేస్తున్నట్లు తెలియజేశారు ఎవరైనా ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు పట్టుబడిన ట్రాక్టర్కు పదివేల రూపాయలు జరిమానా విధించనున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

## తెనాలి రైల్వేస్టేషన్ లో ద.మ. రైల్వే జీఎం ఆకస్మిక తనిఖీ:

తెనాలి జూన్12(ప్రభాతవార్త): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ శుక్రవారం తెనాలి రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని టికెట్ కౌంటర్లను వెయిటింగ్ హాల్ పార్కింగ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగుపరచటం స్టేషన్ అభివృద్ధి పనులు పురోగతిపై అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. స్టేషన్లో ప్రయాణికుల భద్రత గురించి ఆరా తీశారు. రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు అందుతున్న కనీస సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో నూతనంగా నిర్మిస్తున్న ఫుడ్ బ్రిడ్జిని పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు విజయవాడ రైల్వే డిఆర్ఎం మోహిత్ సోనకియా,ఇతర సీనియర్ రైల్వే అధికారులు, తెనాలి రైల్వే స్టేషన్ మాస్టర్, సూపరెండెంట్,రైల్వే పోలీసులు వెంట ఉన్నారు.



## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి నాదెండ్ల,

తెనాలి మున్సిపాలిటీ జూన్12(ప్రభాతవార్త): తెనాలి శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడటం పలుచోట్ల విద్యుత్ కి అంతరాయం కలగటంతో ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తులను పరిశీలించిన ఆయన స్వయంగా రంగంలోకి దిగి దగ్గరుండి అధికారుల చేత పనులు చేపిస్తూ నిజమైన



ప్రజానాయకుడిగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. అంతేకాకుండా, రాజకీయ నాయకులంటే మంత్రులంటే ఎక్కడో ఏసీ గదుల్లో కూర్చుని పరిపాలించడమే కాదు అవసరమైనప్పుడు క్షేత్రస్థాయిలో దగ్గరుండి సిబ్బంది చేత పనిచేయటం కూడా నాయకుడికి ఉండవలసిన లక్షణం అని నిరూపించిన నేత మంత్రి నాదెండ్ల మనోహర్. సామాన్యుడి లాగా రోడ్డు పక్కన దుకాణాల ముందు కూర్చుని అవసరమైతే అధికారులను పిలిపించుకొని అక్కడే సమస్యలకు పరిష్కారం సూచించడం ఆయనలోని బాధ్యతను తెలియపరుస్తుంది.ఆకస్మిక తనిఖీలతో ఉద్యోగులకు, అధికారులకు తమ బాధ్యతలను గుర్తు చేయటం తద్వారా వారి నుండి సరైన ప్రణాళికతో అభివృద్ధిలో భాగస్వామ్యం చేయటం మంత్రి నాదెండ్ల మనోహర్ కే చెల్లింది. శుక్రవారం

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి నాదెండ్ల,

తెనాలి మున్సిపాలిటీ జూన్12(ప్రభాతవార్త): తెనాలి శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడటం పలుచోట్ల విద్యుత్ కి అంతరాయం కలగటంతో ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తులను పరిశీలించిన ఆయన స్వయంగా రంగంలోకి దిగి దగ్గరుండి అధికారుల చేత పనులు చేపిస్తూ నిజమైన ప్రజానాయకుడిగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. అంతేకాకుండా, రాజకీయ నాయకులంటే మంత్రులంటే ఎక్కడో ఏసీ గదుల్లో కూర్చుని పరిపాలించడమే కాదు అవసరమైనప్పుడు క్షేత్రస్థాయిలో దగ్గరుండి సిబ్బంది చేత పనిచేయటం కూడా నాయకుడికి ఉండవలసిన లక్షణం అని నిరూపించిన నేత మంత్రి నాదెండ్ల మనోహర్. సామాన్యుడి లాగా రోడ్డు పక్కన దుకాణాల ముందు కూర్చుని అవసరమైతే అధికారులను పిలిపించుకొని అక్కడే సమస్యలకు పరిష్కారం సూచించడం ఆయనలోని బాధ్యతను తెలియపరుస్తుంది.ఆకస్మిక తనిఖీలతో ఉద్యోగులకు, అధికారులకు తమ బాధ్యతలను గుర్తు చేయటం తద్వారా వారి నుండి సరైన ప్రణాళికతో అభివృద్ధిలో భాగస్వామ్యం చేయటం మంత్రి నాదెండ్ల మనోహర్ కే చెల్లింది. శుక్రవారం నందివెలుగు నుంచి తెనాలి వరకు చేపడుతున్న బీ.టీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి మనోహర్ స్వయంగా పరిశీలించారు.రోడ్డు పనుల నాణ్యత, పురోగతిని స్వయంగా పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచనలు చేశారు.అనంతరం కొత్తవంతెన వద్ద కొనసాగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. గుంటూరును "పోస్టర్ ఫ్రీ సిటీ"గా **తీర్దుటలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం అవసరం**

గుంటూరు కార్పొరేషన్, జూన్ 12 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగరాన్ని సుందర నగరంగా మరియు "పోస్టర్ ఫ్రీ సిటీ"గా తీర్చిదిద్దుటలో భాగంగా నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సిటీ ప్లానర్ రాంబాబు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్ నందు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిటీ ప్లానర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు, సెంట్రల్ మీడియన్లు (రోడ్డు డివైడర్లు), విద్యుత్ స్తంభాలు మరియు ప్రధాన కూడళ్లలో అనుమతి లేకుండా అనధికారికంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన మున్సిపల్ నిబంధనలపై పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. నగర సుందరీకరణలో భాగంగా ఎవరూ కూడా ఇలాంటి అనధికారిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేయవద్దని, నగరాన్ని "పోస్టర్ ఫ్రీ సిటీ"గా మార్చడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కావున నగర పాలక సంస్థ పరిధిలో ఎటువంటి బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయవద్దని, ఎవరైనా బ్యానర్లు మరియు పోస్టర్లు ఏర్పాటు చేసిన వెంటనే వాటిని నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగ సిబ్బందిచే తొలగించుటయే గాక అట్టి వారిపై చట్ట ప్రకారము క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో డి.సి.పి సూరజ్ కుమార్, ఏసిపిలు,

## గ్రంధాలయగాంధీ,డా,వెంకటప్పయ్యి:జయంతి సందర్భంగా నివాళులు

తెనాలిప మున్సిపాలిటీ జూన్12(ప్రభాతవార్త): గ్రంథాలయ గాంధీగా పేరు సంపాదించుకున్న, గ్రంథాలయాల అభ్యున్నతికి పాటుపడిన డాక్టర్ వెలగా వెంకటప్పయ్య 95వ జయంతి సందర్భంగా, ఆలపాటి కళావతి రవీంద్ర పీఠం ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వెలగా వెంకటప్పయ్య 95వ జయంతి ఉత్సవాలను శుక్రవారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో నిర్వహించారు. సభకు ఆలపాటి కళావతి రవీంద్ర పీఠం అధ్యక్షులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 మంది శిష్యులు కలిగి ఉన్న డాక్టర్



వెలగా వెంకటప్పయ్య గ్రంథాలయ గాంధీగా పేరు సంపాదించుకున్నారన్నారు. పీఠం శాశ్వత సభ్యులు పావులూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నడిచే గ్రంథాలయం గా విజ్ఞాన సర్వస్వముగా శతాధిక గ్రంథాల రచయితగా డాక్టర్ వెలగా వెంకటప్పయ్య తెనాలి వారు కావటం మనందరికీ గర్వకారణం అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పారినాయుడు మాట్లాడుతూ వెలగా వెంకటప్పయ్య తెనాలి వాసి అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధికి తన జీవితాంతం కృషి చేసినందుకు డాక్టర్ వేలగా వెంకటప్పయ్య,కాంస్య విగ్రహాన్ని తెనాలి బండ్ పై ప్రతిష్టించటం ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ఎంతో పేరు తెచ్చిందన్నారు. తొలుత తెనాలి బండ్ మీద గల డాక్టర్ వెలగా వెంకటప్పయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. సభలో కార్యక్రమానికి ముందుగా వెంపటి సత్యనారాయణ ప్రార్థన నిర్వహించారు డాక్టర్ వెలగా వెంకటప్పయ్య కుటుంబ సభ్యులు జ్యోతి ప్రజ్వలన గావించారు. కార్యక్రమం అనంతరం విష్ణుమొలకల భీమేశ్వర ప్రసాద్,మొవ్వ సుబ్బారావు లు డాక్టర్ వెలగా వెంకటప్పయ్య పై పద్యాలు ఆలపించారు. కార్యక్రమ పర్యవేక్షకులుగా గ్రంథాలయ సిబ్బంది కె పూర్ణచంద్రరావు ఎస్ లావణ్య సుధ కే పద్మావతి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వెలగా వీరయ్య,వెలగా వెంకట్రావు, వెలగా మానవేంద్ర,ఒంకార ప్రసాద్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల తెనాలి ప్రగతి - నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం: మంత్రి మనోహర్

తెనాలి జూన్12(ప్రభాతవార్త): అహంకార రాజకీయాలకు ముగింపు పలికి, ఆకాంక్షల పాలనకు శ్రీకారం చుట్టిన తెనాలి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర మంత్రి, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ రెండేళ్ల పాలన ప్రగతిని వివరించారు.శుక్రవారం పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ, గంజాయి రహిత తెనాలి లక్ష్యంగా 90 వరకు నియంత్రణచేసామని,5,302 మంది రైతుల నుంచి 31,836 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి - రూ.75.49 కోట్లు 24 గంటల్లోనే జమచేసామన్నారు.రెండేళ్లలో




రూ.1,225 కోట్లతో సంక్షేమం - అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,రూ.136.35 కోట్లతో రోడ్ల నిర్మాణం చేసామన్నారు.అలాగే దీపం2 ద్వారా 2.34 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేసామని, 34,853 మందికి రూ.404.78 కోట్ల సామాజిక పింఛన్లు అందించామన్నారు.తల్లికి వందనం ద్వారా 29,293 మంది విద్యార్థులకు రూ.37.31 కోట్ల విద్యా భరోసా కల్పించినట్టు,13,381 మంది రైతులకు రూ.30.28 కోట్ల అన్నదాత సుఖీభవ సాయం అందించామన్నారు.2,739 మహిళా సంఘాలకు రూ.325.99 కోట్ల రుణాలు అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించినట్టు తెలిపారు. "సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని,తెనాలి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి భవిష్యత్తులోనూ అంకితభావంతో పనిచేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## శస్త్ర చికిత్స చేయించుకున్న రుద్రు కోటేశ్వరరావు పరామర్శ

మంగళగిరి, జూన్ 12, ప్రభాతవార్త : నవులూరులో ఇటీవల రెండు మోకాళ్ళకు ఆపరేషన్ చేయించుకుని తన నివాసం విశ్రాంతి తీసుకుంటున్న గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావును శుక్రవారం రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, నాయకులు పరామర్శించారు. అనంతరం దానబోయిన మాట్లాడారు. గ్రామంలో



తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, గత సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి లోకేష్ విజయానికి కోటేశ్వరరావు విశేషంగా కృషి చేశారన్నారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గుర్తించి మంత్రి లోకేష్ తిరిగి రెండవసారి కూడా గ్రామ పార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినప్పటికీ వెళ్లి పరామర్శించి భరోసా కల్పించాలని లోకేష్, పార్టీ నాయకులకు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ నేడు కోటేశ్వరరావు పరామర్శించడం జరిగిందన్నారు. ఆయన తిరిగి కోలుకొని సంపూర్ణ ఆయురారోగ్యాలతో పార్టీ కార్యక్రమాల్లో యధావిధిగా చురుగ్గా పాల్గొనాలని యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి వెంకట్రావు, రుద్రు శ్రీను, బత్తుల నాగరాజు, తోట శ్రీను బాబు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, కట్టా నాని, రుద్రు బాలాజీ, మాజేటి సూర్య వేణు గోపాలకృష్ణ తదితరులు రుద్రను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కోర్టుకు హాజరుకాకవడంతో ఏపీఎం, సీసీలకు రిమాండ్

గుంటూరు జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి : పల్నాడు జిల్లా రొంపిచెర్ల మండలం ఏపీఎంగా పనిచేస్తున్న తాడికొండ సోమేశేఖర్ ను గుంటూరు జిల్లా కాకుమాను పోలీసులు అదుపులోకి తీసుకొని శుక్రవారం పొన్నూరు కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల కథనం ప్రకారం సోమశేఖర్ గతంలో గుంటూరు జిల్లా కాకుమానులో ఏపీఎంగా పనిచేశారు ఈ క్రమంలో గరికపాడు గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యుల డబ్బులను దుర్వినియోగం చేశారని పిల్లి సుకన్య అనే మహిళ 2023లో పొన్నూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం పై ఏపీఎం సోమశేఖర్ , కమ్యూనిటీ కో ఆర్డినేటర్ (సీసీ) రాజుపాలెం సుబ్బారావు, యానిమేటర్ లతోపాటు మరో ఇద్దరు గ్రూపు లీడర్ల పై కోర్టులో విచారణ జరుగుతుంది. అయితే ఏపీఎం, సీసీలు వాయిదాలకు హాజరుకాకవడంతో కోర్టు వీరి పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో ఏపీఎం, సీసీలను పోలీసులు అదుపులోకి తీసుకొని శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. కోర్టు వీరికి 24 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో పోలీసులు వారిని గుంటూరు జైలుకు తరలించారు.అయితే గత ప్రభుత్వ హయాంలో జరిగిన రాజకీయ పరిణామాలే ఈ పరిస్థితికి కారణమని ఏపీఎం సోమశేఖర్ వాపోతున్నట్లు సమాచారం.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలం

మంగళగిరి, జూన్ 12, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల హామీలు ఒక్కటీ అమలు చేయలేదని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల కష్టాలు, అవినీతితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆరోపిస్తూ మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. వైఎస్సార్సీపీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి నాయకత్వంలో



ఖివెన్నుపోటుకు రెండేళ్లుఖి పేరుతో ఈ మహా గర్జన కార్యక్రమం జరిగింది. ఉదయం 10 గంటలకు మంగళగిరి వైసీపీ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ మిద్దె సెంటర్ మీదుగా గాలి గోపురం వరకు బైక్ ర్యాలీగా, అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా సాగింది. 42 గ్రామాలు, తాడేపల్లిమంగళగిరి 55 వార్డుల నుంచి కార్యకర్తలు, వాలంటీర్లు, మహిళలు, యువత భారీగా తరలివచ్చారు. ఇది సాధారణ నిరసన కాదు, ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి వైసీపీ ఇచ్చిన గట్టి హెచ్చరిక అని ఇన్చార్జి వేమారెడ్డి పేర్కొన్నారు. సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ ర్యాలీలో ప్రజలు రావడమే ప్రభుత్వంపై వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. గతంలో అందిన సంక్షేమ పథకాలు కట్ చేసి, 66 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులను 60 లక్షలకు కుదించి 6.20 లక్షల మందిని తొలగించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు యార్లగడ్డ మదనమోహన్, మంగళగిరి టౌన్ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, తాడేపల్లి టౌన్ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, తాడేపల్లి రూరల్ అధ్యక్షులు అమర నాగయ్య, మంగళగిరి రూరల్ అధ్యక్షులు నాలి వెంకట కృష్ణ, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య మరియు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవాడ దుర్గారావును పరామర్శించిన మున్నంగి గోపిరెడ్డి

మంగళగిరి, జూన్ 12, ప్రభాతవార్త: మంగళగిరి ఆంజనేయ కాలనీలో ఇటీవల మెట్లు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారిపడి ఎడమ కాలు ఎముక విరిగి చికిత్స పొంది తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవాడ దుర్గారావును గురువారం పలువురు నాయకులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరిలో తలలో నాలుక



లాంటి గోవాడకు ప్రమాదవశాత్తు కాలు ఎముక విరగటం బాధాకరమన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. మాజీ ఎంపీపీ మున్నంగి గోపిరెడ్డి, పారిశ్రామికవేత్త వీవీ చౌదరి, మాజీ కౌన్సిలర్ వంగర పెద లక్ష్మయ్య, బీజేపీ నాయకులు కాంద్రు భాను కిషోర్, యువ న్యాయవాది గోరంట్ల మహేష్, టీడీపీ నాయకులు రంగశెట్టి పెద్దబ్బాయి తదితరులు గోవాడను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాగా మాజీ జడ్పీ చైర్మన్ పాతూరు నాగభూషణం, ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష ఫోన్ ద్వారా గోవాడను పరామర్శించి కాలు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## కాలువల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించండి: సిబ్బందితో మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ జూన్12(ప్రభాతవార్త): పంటకాలువల్లో తీసిన మట్టి, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, మున్సిపల్



పారిశుధ్యసిబ్బందికి సూచించారు. శుక్రవారం పట్టణంలోని తూర్పు పంట కాలువలో జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించారు. కాలువలో తీసిన చెత్త ఇతర వ్యర్థాలను, ట్రాక్టర్ల ద్వారా తరలించే ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలువలో తీసిన మట్టి , ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. పంట కాలువలో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. దిగువ ప్రాంతంలో ఉన్న రైతులు, ప్రజలు సాగునీటికి తాగునీటికి ఈ నీటిని వినియోగించనున్నందున నీటిని కలుషితం చేయవద్దని ప్రజలను కోరారు.కమీషనర్ వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు,అసిస్టెంట్ ఇంజనీర్లు ఆంజనేయరాజు,సూరిబాబు,, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## .ఏపీఏ ఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి..

వట్టిచెరుకూరు, జూన్ 12, ప్రభాతవార్త : గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో ఏపీఏ ఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా రైతులకు ఎరువుల పంపిణీ విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ముళ్లపూడి పద్మావతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీలర్లు, రైతుల సమక్షంలో నిర్వహించిన ఏపీఏ ఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువుల పంపిణీ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపిఏ ఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. రైతులు తమపంట వివరాలను నమోదు చేసుకుని యాప్ ద్వారానే తమకు కావాల్సిన ఎరువులను పొందాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా యాప్ ద్వారానే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే డీలర్లు కూడా ఏపిఏ ఐఎంఎస్ 2.0 యాప్ ద్వారానే ఎరువులను పంపిణీ చేయాలని, ఇతర ఏ విధానంలోనూ రైతులకు ఎరువులు విక్రయించరాదని స్పష్టం చేశారు. అనంతరం యాప్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి, పీఎండీయస్ కిట్లను స్వయంగా రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బుల్లా కిషోర్, వ్యవసాయ విస్తరణ అధికారి తిమ్మన ధర్మదర్శి, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రజాప్రతినిధులు, డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

13-6Pg5.qxd OK:13-6Pg5.qxd 1/1/02 6:59 AM Page 1



# కేన్సర్ మందులు, వ్యాక్సిన్‌లపై ధరలు 50శాతం పెంపు

- గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసిన ఎన్‌పిపిఎ
- అంతర్జాతీయ విపణిలో ధరలు పెరుగుదల



**న్యూఢిల్లీ, జూన్ 12:** క్యాన్సర్ మందులు, టెటనస్ సీరం, చిన్నపిల్లల వ్యాక్సిన్‌ల ధరలు 50 వరకు పెరగనున్నాయిపెరుగుతున్న ముడి పదార్థాల ధరలు, సరఫరా ఆందోళనలను కారణంగా చూపుతూ జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నియంత్రణ అథారిటీ; కీలక ఆంకాలజీ మందులు, ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్లు, వ్యాక్సిన్‌ల గరిష్ట ధరలను సవరించింది పెరుగుతున్న ముడిసరుకుల ధరలు, సరఫరా అంతరాయాల నేపథ్యంలో రెండు కీలక క్యాన్సర్ మందులైన కార్బోప్లాటిన్, సిస్ప్లాటిన్‌ల లభ్యత కొనసాగేలా చూసేందుకు, వాటి గరిష్ట ధరలను ఒకేసారి 50శాతం పెంచడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కార్బోప్లాటిన్, సిస్ప్లాటిన్‌లు వివిధ రకాల క్యాన్సర్ల చికిత్స కోసం విస్తృతంగా ఉపయోగించే తొలిదశ ఆంకాలజీ ఔషధాలు. ఈ మందుల కొరత, సరఫరా అంతరాయాలపై ఆరోగ్య సంస్థలు, ఆంకాలజిస్టులు, తయారీదారులు తమ దృష్టిని ఆకర్షించారని ఎన్‌పిపిఎ తెలిపింది. మందుల కొరత, అధిక యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్ (ఎపిఐ) ధరలు, వాటి తయారీ వాణిజ్యపరమైన లాభదాయకతపై ఆందోళనలకు సంబంధించిన నివేదికలను సమీక్షి ంచిన తర్వాత ఈ చర్య తీసుకున్నట్లు జూన్ 11న జారీ చేసిన ఒక నోటిఫికేషన్‌లో నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) పేర్కొంది. సవరించిన గరిష్ట ధరల ప్రకారం, వర్తించే జిఎస్‌టిని మినహాయించి, కార్బోప్లాటిన్ ఇంజెక్షన్ (10ఎంజి/ఎంఎల్) ధరను ప్రతి ఎంఎల్‌కి రూ.90.74గా, సిస్ప్లాటిన్ ఇంజెక్షన్ (1ఎంజి/ఎంఎల్) ధరను ప్రతి ఎంఎల్‌కి రూ.10.89గా నిర్ణయించారు. ఈ రెండు మందులలో ఉపయోగించే ఎపిఐల ధరలు ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగాయని, ఇది వాటి ఉత్పత్తి, సరఫరా సాధ్యతను ప్రభావితం చేస్తోందని అథారిటీ పేర్కొంది. ఈ మందుల లభ్యతలో ఏ మాత్రం అంతరాయం ఏర్పడినా, అది క్యాన్సర్ చికిత్సకు ఆటంకం కలిగించి, రోగులను ఖరీదైన ప్రత్యామ్నాయాల వైపు మళ్లించేలా చేస్తుందని కూడా అది తెలిపింది. ముడి పదార్థాల ధరలలోని హెచ్చుతగ్గులను పరిగణనలోకి తీసుకుని, ఈ సవరించిన గరిష్ట ధరలను ఆరు నెలల తర్వాత లేదా అవసరమైతే అంతకంటే ముందుగానే సమీక్షి స్తారు.

# నేటి నుంచి ప్రధాని విదేశ పర్యటన

## - 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియాలో టూర్ - ఇరు దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు - జి7 సదస్సుకు హాజరు.. ట్రంప్‌తో భేటీ?



**న్యూఢిల్లీ, జూన్ 12:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియాలలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోలతో ద్వైపాక్షి క చర్చలు జరుపనున్నారు. అలాగే ఫ్రాన్స్‌లో జరిగే జి7 సదస్సులో పాల్గొని, పారిస్‌లో జరిగే వివాటెక్ టెక్నాలజీ ఈవెంట్‌కు హాజరవుతారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రధాని మోడీ తన పర్యటనను ఫ్రాన్స్‌లోని నైస్‌లో ప్రారంభిస్తారు. అక్కడ ఆయన జూన్ 14న అధ్యక్షుడు మాక్రాన్‌ను కలుస్తారు. భారత్-ఫ్రాన్స్ ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షి క సంబంధాల పూర్తి స్థాయిని ఈ ఇద్దరు నాయకులు సమీక్షించే అవకాశం ఉంది. భారత్, ఫ్రాన్స్, ఇతర దేశాలకు చెందిన స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్ ఫండ్‌లను ఒకచోట చేర్చే 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని కూడా ఈ ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రారంభిస్తారు. భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జూన్ 14 నుంచి 16 వరకు, ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ స్లోవేకియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. 1993లో స్లోవేకియాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ఆ దేశంలో ఒక భారత ప్రధాని పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన సందర్భంగా, ప్రధాని మోడీ ఫికోతో చర్చలు జరిపి, స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినిని కలుస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆటో మొబైల్ తయారీ, రైల్వే తయారీ వంటి రంగాలలో సహకారాన్ని విస్తరించడంపై ఈ చర్చలు దృష్టి సారించే అవకాశం ఉంది. ఆ తర్వాత ప్రధాని మోడీ, జూన్ 16, 17 తేదీలలో ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరిగే జి7 సదస్సులో పాల్గొంటారు. అంతర్జాతీయ సహకారం, ఆర్థిక వృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి అంశాలపై జి7 నాయకులు, భాగస్వామ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో ఆయన అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది. ఈ సదస్సు సందర్భంగా, ప్రధాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. తన పర్యటన చివరి దశలో, ప్రధాని మోడీ తదుపరి ద్వైపాక్షిక కార్యక్రమాల కోసం, యూరప్‌లోనే అతిపెద్ద టెక్నాలజీ, స్టార్టప్ ఈవెంట్ అయిన వివాటెక్ సమ్మిట్‌లో పాల్గొనడం కోసం జూన్ 18న ప్యారిస్‌కు వెళ్లనున్నారు. ఆయన ఫ్రాన్స్ రాజధానిలోని భారతీయ సమాజ సభ్యులతో కూడా సంభాషించే అవకాశం ఉంది. ఈ పర్యటన ద్వారా ఫ్రాన్స్, స్లోవేకియాలతో భారతదేశ సంబంధాలు మరింత బలపడతాయని, జి7 దేశాలతో సహకారం పటిష్టం అవుతుందని, ఆవిష్కరణ, డిజిటల్ టెక్నాలజీలు, వ్యవస్థాపకత రంగాలలో భాగస్వామ్యాలు ప్రోత్సహించబడతాయని ప్రభుత్వం తెలిపింది.

# రష్యాచమురు కొనుగోలు చేయమని అమెరికానే చెప్పింది!

## ఫిన్‌ల్యాండ్ పర్యటనలో విదేశాంగమంత్రి జైశంకర్



**హెల్సింకి, జూన్ 12:** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని విమర్శిస్తున్న పాశ్చాత్య దేశాలపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఘాటుగా స్పందించారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా చమురు కొనుగోలు చేయాలని భారత్‌ను స్వయంగా అమెరి కానే కోరిందని వెల్ల డించారు. ప్రపంచ మార్కెట్లో ధరలు అదుపులో ఉండాలంటే రష్యా చమురు కొనాలని అప్పట్లో అగ్ర రాజ్యం సూచించిందని చెప్పారు. ఫిన్లాండ్ పర్యటనలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై భారత్ మరీ సానుభూతి చూపుతోందని, ఎక్కువగా రష్యా చమురునే కొనుగోలు చేస్తోందని ఓ జర్నలిస్టు ప్రశ్నించచడంతో గట్టిగా బదులిచ్చారు. తాను చమురు కొనేటప్పుడు ధర, లభ్యత మాత్రమే చూస్తానని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత అమెరికా సహా పాశ్చాత్య దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాయి. దీంతో యూరప్ దేశాలు పశ్చిమాసియా దేశాల చమురును ఎక్కువగా కొను గోలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో భారత్‌కు అందుబాటులో ఉన్న పెద్ద సరఫరాదారు రష్యానే అయిందని జైశంకర్ వివరించారు. పరిస్థితులే భారత్‌ను ఆ దిశగా నడిపించాయని చెప్పారు. రష్యా చమురు విషయంలో అమెరికా వైఖరిని కూడా ఆయన ప్రశ్నించారు. ఓవైపు రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై టారిఫ్‌లు విధించారని తర్వాత వాటినే ఎత్తివేశారని గుర్తుచేశారు. ఇందులో గొప్ప సూత్రాలు ఏమీ లేవని, దీనికి నైతికత ముసుగు వేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. గత ఏడాది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం భారత వస్తువులపై 50 శాతం వరకు టారిఫ్‌లు విధించింది. ఇందులో రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తోందంటూ విధించిన 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. అయితే ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అనిశ్చితి పెరగడంతో ఆ ఆంక్షలను అమెరికా సడలించింది.

యూరప్ దేశాలపై కూడా జైశంకర్ విమర్శలు గుప్పిం చారు. భారత్‌పై దాడులకు ఉప యోగించే ఆయుధాలను యూరప్ దేశాలు ఎన్నో ఏళ్లుగా విక్రయిస్తున్నా యని చెప్పారు. భారత ఆయుధాలతో యూరప్‌లోని ఏ దేశంపైనా దాడులు జరగలేదని స్పష్టం చేశారు.

# టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీపై కేసు నమోదు



**కోల్‌కత్తా,జూన్ 12:** టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. దక్షిణ కోల్‌కతాలోని నేతాజి నగర్ పోలీస్ స్టేషన్‌లో కోల్‌కతాకు చెందిన ఒక వ్యక్తి మమతపై ఫిర్యాదు చేశాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మమత గత మార్చిలో ధర్మతలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకవర్గానికి వ్యతిరేకంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని ఆమెపై నమోదైన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మీరు క్షేమంగా ఉన్నారని, లేకుంటే ఒక వర్గం చేతిలో అణిచివేతకు గురయ్యే వారు అంటూ అప్పట్లో మమత వ్యాఖ్యానించినట్లు ఫిర్యాదులో వివరించారు. ఆమె వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు, భయం పెంపొందించేలా, ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా మమత వ్యవహరించారని ఫిర్యాదులో వివరించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. మే 20న ఈ ఫిర్యాదు దాఖలైంది. శుక్రవారం ఈ ఫిర్యాదుపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మమతకు తాజా రాజకీయ పరిణామాలు ఇబ్బందిగా మారిన సంగతి తెలిసిందే. పార్టీకి చెందిన మెజారిటీ నేతలు టీఎంసీని వీడుతున్నారు. ఎంపీలు రెబల్స్‌గా ఏర్పడి బీజేపీకి మద్దతు ప్రకటించారు. తమను ప్రత్యేక వర్గంగా చూడాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. మరోవైపు ఎమ్మెల్యేలు కూడా పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. దీంతో పశ్చిమ బెంగాల్‌లో ఇప్పుడు టీఎంసీ భవితవ్యంతోపాటు మమత రాజకీయ భవిష్యత్ కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# రాజ్యసభకు 24 మంది ఎంపీలు ఏకగ్రీవం

**న్యూఢిల్లీ,జూన్ 12:** రాజ్యసభ 2026కు సంబంధించిన ఎన్నికలు తాజాగా జరిగాయి. మొత్తం 27 స్థానాలకు నోటిఫికేషన్ వెలువడి ఎన్నిక జరగగా అందులో 24 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. గురువారం ఫలితాలు వెలువడ్డాయి. వీరిలో 19 మంది బీజేపీ (ఎన్‌డీయే) అభ్యర్థులుకాగా, మిగతా ఐదుగురు కాంగ్రెస్ నుంచి గెలిచారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మరోసారి ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ నుంచి మీనాక్షినటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత రాజ్యసభలో ఎన్‌డీయే స్థానాలు 3 పెరగగా, కాంగ్రెస్ ఒక సీటు పెంచుకుంది. ఇంతకుముందు ఈ స్థానాల్లో ఎన్‌డీయే 16 రాజ్యసభ సీట్లు కలిగి ఉండేది. ఇప్పుడు 3 సీట్లు పెరిగాయి. ఇంతకుముందు ఇదే స్థానాల్లో కాంగ్రెస్ 4 సీట్లు కలిగి ఉండేది. ఇప్పుడు అదనంగా మరో సీటు గెలుచుకుంది. ఈ ఎన్నికల ద్వారా ఏపీకి చెందిన వైసీపీ మూడు రాజ్యసభ స్థానాల్ని కోల్పోయింది. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఒక సీటును బీజేపీకి కోల్పోవాల్సి వచ్చింది. తాజా ఫలితాల్లో పార్టీ ప్రకారం గెలిచిన సీట్ల వివరాలివి. ఏపీ నుంచి ఎన్‌డీయే కూటమికి చెందిన పార్టీలు టీడీపీ, జనసేనలు 4 స్థానాలు దక్కించుకున్నాయి. ఇందులో మూడు సీట్లు టీడీపీకి, ఒక సీటు జనసేనకు దక్కాయి. భాష్యం రామకృష్ణ (టీడీపీ) చింతకాయల విజయ్ (టీడీపీ), సానా సతీష్ బాబు (టీడీపీ), లింగమనేని రమేష్ (జనసేన), గుజరాత్ నుంచి నాలుగు స్తానాలు బీజేపీకే దక్కాయి. రాజుభాయ్ శుక్లా, మన్షిన్ పర్మార్, ముకేష్‌భాయ్ రత్వా, జితేంద్ర కంజారియాలు బీజేపీ నుంచి గెలిచారు. కర్ణాటకలో ఒక స్థానం ఎన్‌డీయేకు, మూడు స్థానాలు కాంగ్రెస్ (ఇండియా బ్లాక్)కు దక్కాయి. అవి మల్లికార్జున ఖర్గే (కాంగ్రెస్), మన్సూర్ అలీఖాన్ (కాంగ్రెస్), పవన్ ఖేరా (బీజేపీ), ఎం నాగరాజా (బీజేపీ), మధ్యప్రదేశ్ నుంచి 3 సీట్లు ఎన్‌డీయే కూటమికి దక్కాయి. తరుణ్ చుగ్, రాజనీష్ అగర్వాల్, ముకేష్ కేవత్‌లు బీజేపీ నుంచి గెలిచారు. రాజస్తాన్‌లో రెండు సీట్లు ఎన్‌డీయేకు, ఒకటి కాంగ్రెస్‌కు దక్కాయి. సతీష్ పూనియా (బీజేపీ), అల్కా గుర్జార్ (బీజేపీ), నీరజ్ దంగి (కాంగ్రెస్) గెలుపొందారు. తమిళనాడులో ఒక స్తానాన్ని కాంగ్రెస్ దక్కించుకుంది. టీవీకే మద్దతుతో కాంగ్రెస్ గెలిచింది. తమిళనాడు నుంచి కాంగ్రెస్ తరఫున ప్రవీణ్ చక్రవర్తి గెలిచారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ నుంచి బీజేపీ తరఫున తాయ్ తగాక్, మణిపూర్ నుంచి అధికారిమయూమ్ శార్దా దేవి (బీజేపీ), మేఘాలయ నుంచి జేమ్స్ కే సంగ్మా (ఎన్‌పీపీ), మహారాష్ట్ర నుంచి రాజేంద్ర జైన్ (ఎన్‌సీపీ), ఒడిశా నుంచి దేవాశిస్ సమంత్ రాయ్ (బీజేపీ) గెలిచారు.

# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడికి 30 యేళ్ల జైలు



**సియోల్, జూన్ 12:** దేశంలో మార్షల్ లా విధించిన కేసులో దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యేల్ ఇప్పటికే జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. కాగా 2024 అక్టోబరులో ఉత్తర కొరియాలోకి డ్రోన్లు పంపినందుకు ఆయనకు మరో 30 యేళ్లు జైలు శిక్ష విధిస్తున్నట్లు దక్షిణ కొరియాలోని కోర్టు తీర్పు వెలువరించింది. కిమ్ సేనను రెచ్చగొట్టేందుకే ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది. చట్టవిరుద్ధంగా పార్లమెంట్‌ను తన గుప్పిట్లోకి తీసుకునేందుకు, నేతలను అరెస్టు చేసేందుకు, అనియంత్రిత అధికారాన్ని చెలాయించేందుకు ఆయన విధించిన 'మార్షల్ లా' విఫలమవడంతో ఓ సాకు సృష్టించుకోవడానికి ఈ చర్యలకు పాల్పడినట్లు వెల్లడించింది.

# ఆ పది శాతం సుంకాలకు ఫెడరల్ కోర్టు ఓకే

**వాషింగ్టన్, జనవరి 12:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. ప్రపంచవ్యాప్తంగా దిగుమతి అయ్యే వస్తువులపై ట్రంప్ విధించిన 10 శాతం గ్లోబల్ సుంకాలను వాషింగ్టన్‌లోని ఫెడరల్ సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు సమర్థించింది. ఆ సుంకాల వసూలును కొనసాగించవచ్చని కీలక తీర్పునిచ్చింది. గతేడాది భారత్ సహా అన్ని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. వాటిని ఈ యేడాది ప్రారంభంలో అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ వెంటనే ట్రేడ్ యాక్ట్ 1974లోని సెక్షన్ 122ను ఉపయోగించి జూలై 24 వరకు అమలులో ఉండేలా 10 శాతం తాత్కాలిక సుంకాలను ట్రంప్ విధించారు. రెండు వ్యాపార సంస్థలు ఇటీవల దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా..

అక్కడ ట్రంప్‌నకు ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం సుంకాలను నిర్ణయించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టు స్పష్టం చేసింది. ట్రంప్ యంత్రాంగం దీనిపై అప్పీల్ చేయగా.. వారికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పునిచ్చింది. కాగా.. ఈ కేసుపై సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సంక్షిప్త వార్తలు

## కోమాలో ఉన్న థాయ్ యువరాణి కన్నుమూత



**బ్యాంకాక్, జూన్ 12:** మూడేళ్లుగా కోమాలో ఉన్న థాయ్‌ల్యాండ్ యువరాణి బజ్రకితియాబా కన్నుమూశారు. ఆమె వయసు 47 ఏళ్లు. డిసెంబర్ 2022లో ఆమె స్పృహ కోల్పోయారు. గుండె పనితీరు రెగ్యులర్‌గా లేని కారణంగా ఆమె గుండె కండరాలకు మైక్రోప్లాస్మా ఇన్‌ఫెక్షన్ అయ్యింది. థాయ్‌ల్యాండ్ రాచకుటుంబం యువరాణి మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించింది. రాజు వజిరలాంగ్‌కార్న్ పెద్ద కుమార్తె ఆమె. ఆ రాజుకు ఏడు మంది పిల్లలు ఉన్నారు. 1978లో డిసెంబర్ 7వ తేదీన తొలి భార్యకు ఆమె జన్మించారు. వైద్య బృందం ఆ యువరాణికి ఇంటెన్సివ్ కేర్ చికిత్స అందించింది. కానీ ఆమె క్రమంగా బలహీనమైనట్లు గుర్తించారు. చూలలోంగ్‌కార్న్ ఆస్పత్రిలో ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు

**లక్నో,జూన్ 12:** ఇండిగో విమానానికి శుక్రవారం బాంబు బెదిరింపు వచ్చింది. లక్నో నుంచి ఢిల్లీ బయల్దేరాల్సిన విమానానికి బాంబు బెదిరింపు వచ్చిందని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. విమానం టేకాఫ్ కావడానికి కొద్ది నిమిషాల ముందు బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందుకున్న భద్రతాదళాలు వేగంగా స్పందించాయి. విమానాన్ని నిలిపివేశారు. విమానంలోని ప్రయాణికుల్ని, సిబ్బందిని దింపివేశారు. దూరంగా నిలిపి తనిఖీలు చేపడుతున్నారు. సీఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్)తోపాటు స్థానిక పోలీసులు ఈ సెక్యూరిటీ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నారు.

## టాటాలను మళ్లీ తీసుకొస్తాం.. సిఎం సువేందు అధికారి



**కోల్‌కత్తా,జూన్ 12:** పశ్చిమ బెంగాల్‌లో పారిశ్రామిక పెట్టుబడులను పెంపొందించే దిశగా నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి అడుగులువేస్తున్నారు. సుమారు రెండు దశా బ్దాల క్రితం రాష్ట్రం నుంచి తరలివెళ్లిన టాటా గ్రూప్‌ను మళ్లీ వెనక్కి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం కోల్‌కత్తాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "టాటాలను మేము తిరిగి బెంగాల్‌కు తీసుకు వస్తాం" అని ప్రకటించారు. సుమారు 18 ఏళ్ల క్రితం సింగూ ర్‌లో టాటా నానో కార్ల ఫ్యాక్టరీ ఏర్పాటుపై తలెత్తిన వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

## బంగ్లాలో శ్రీరాముడి విగ్రహ నిర్మాణపనులు నిలిపివేత



**ఢాకా,జూన్ 12:** బంగ్లాదేశ్‌లో నిర్మాణంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద శ్రీరాముడి విగ్రహ పనులను అక్కడి అధికారులు నిలిపివేశారు. గైబాంధా జిల్లాలోని పలాష్‌బారి ప్రాంతంలోని శ్రీశ్రీ రాధా గోవింద, కాళీ ఆలయ ప్రాంగణంలో ఈ భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. స్థానిక ఇస్లామిక్ సంస్థలు, మత ఛాందసవాద గ్రూపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు. ఈ నిర్ణయం బంగ్లాదేశ్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా చర్చనీయాంశమైంది.

## 160 యేళ్ల బంగ్లాను నివాసంగా ఎంపికచేసుకున్న సిఎం డికె



**బెంగళూరు,జూన్ 12:** కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన అధికారిక నివాసం విషయంలో సంప్రదాయానికి భిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రుల కోసం కేటాయించే కృష్ణ, కావేరి, అనుగ్రహ వంటి అధికారిక బంగ్లాలకు బదులుగా, 160 ఏళ్ల సుదీర్ఘ చారిత్రక నేపథ్యం కలిగిన కుమారకృప బంగ్లాను తన నివాసంగా, కార్యాలయంగా ఆయన ఎంపిక చేసుకున్నారు. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కావేరి బంగ్లాలోనే నివాసం ఉంటుండటంతో, ఇటీవల ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్ ఈ ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నారు.

# ఒమన్ తీరంలో మరో భారతీయ నౌకపై అమెరికా దాడి!

**మస్కట్,జూన్ 12:** ఒమన్ తీరంలో భారతీయ నావికులు ఉన్న వాణిజ్య నౌకలపై వరుస దాడులు కొనసాగుతుండటంతో అమెరికా తీరు పట్ల భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. గత 48 గంటల్లో రెండోసారి ఢిల్లీలోని అమెరికా సీనియర్ దౌత్యాధికారిని విదేశాంగ శాఖ పిలిపించి అధికారికంగా నిరసన తెలిపింది. ముందురోజు జరిగిన ఘటనలో 20 మంది భారతీయ సిబ్బంది ఉన్న ఓ వాణిజ్య నౌక దాడికి గురికావడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. అమెరికా అధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి భారత విదేశాంగ శాఖ తమ ఆందోళనలను నేరుగా తెలియజేసింది. గత దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందడంతో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. ఒమన్ తీర ప్రాంతంలో నాలుగు రోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న మూడు వాణిజ్య నౌకలను అమెరికా నౌకాదళం లక్ష్యంగా చేసుకుందని భారత ప్రభుత్వం వెల్లడించింది. భారత నావికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. సెట్టెబెల్లో నౌకపై దాడి జరిగిన వెంటనే అమెరికా అధికారులకు గట్టి నిరసన తెలిపినట్లు వెల్లడించారు. ఇలాంటి దాడులు వెంటనే ఆగాలని, సమస్యల పరిష్కారానికి యుద్ధం కంటే చర్చలు, దౌత్య మార్గాలే సరైనవని భారత్ స్పష్టం చేసిందన్నారు. ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నౌకాయానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని భారత్ కోరింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితిని శాంతియుతంగా పరిష్కరించేందుకు అన్ని పక్షాలు సంభాషణల బాట పట్టాలని ఢిల్లీ పిలుపునిచ్చింది.

# ఖొమేనీ అంత్యక్రియలు మరోసారి వాయిదా



**టెహ్రాన్,జూన్ 12:** ఇరాన్ సుప్రీం లీడర్ దివంగత అయ తుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు మరోసారి వాయిదా పడ్డాయి. అమెరికా ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఖమేనీ అంత్యక్రియలను జూన్ చివరి వరకు లేదా జూలై ఆరంభం వరకు వాయిదా వేస్తున్నట్లు టెహ్రాన్ మేయర్ ప్రకటించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, భద్రతా కారణాలు, మొహర్రం మాసంలో ప్రజల సంతాప కార్యక్రమాలు ఉన్నందున ఈ అంత్యక్రియలను జూన్ 26 జూలై 5 మధ్య కాలానికి వాయిదా వేస్తున్నట్లు టెహ్రాన్ మేయర్ అలీరెజా జకాని ప్రకటించారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన ముహర్రం ప్రారంభంలో అంటే జూన్ ఆరంభంలో ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇరాన్ భావించింది. అయితే, కర్బలా యుద్ధంలో (క్రీ.శ. 680) అమరులైన ప్రముఖ షియా నాయకుడు ఇమామ్ హుస్సేన్ స్మారకార్థం భక్తులు జరిపే వార్షిక సంతాప కార్యక్రమాలను పూర్తి చేసుకునేందుకు వీలుగా ముహర్రం తర్వాతే అంత్యక్రియల నిర్వహించాలని నిర్ణయించినట్లు మేయర్ అలీరేజా వెల్లడించారు.

# రాజీపడిన ప్రధాని - భరతమాత ముద్దుబిడ్డలను రక్షించలేరు

## నావికుల మృతికి మోడీపై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, జూన్ 12:** వాణిజ్య నౌకపై అమెరికా సైనిక దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీని లక్ష ్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "రాజీపడిన ప్రధాని" భరతమాత ముద్దుబిడ్డలను రక్షి ంచలేరని, ఎందుకంటే వారి ప్రాణాలు తీసిన వారిని ఆగ్రహానికి గురిచేసే ధైర్యం లేదా శక్తి ఆయనకు లేదని రాహుల్ అన్నారు. 'ఎక్స్' వేదికగా ఈ మేరకు పోస్ట్ చేశారు. ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ప్రశ్నించారు. "మూడు రోజుల్లో అంతర్జాతీయ జలాల్లో మూడు నౌకలపై జరిగిన అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయులు మరణించారు. కానీ మన 'రాజీపడిన ప్రధాని' మాత్రం... ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఏదైనా విదేశీ శక్తి ఒక భారతీయుడిని చంపినప్పుడు, ప్రధాని తప్పక స్పందించాలి. కానీ ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేరు. వచ్చే వారం జరగబోయే జి7 సమావేశంలో, మన నావికుల హత్య జరిగిన కొద్ది రోజులకే, మోడీ జీ నవ్వుతూ, ఆలింగనం చేసుకుంటూ, ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. కానీ ఆ ముగ్గురు భారతీయుల గురించి మాత్రం ఆయన ఒక్క మాట కూడా మాట్లాడరు" అని మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజీపడిన ప్రధాని భరతమాత ముద్దు బిడ్డలను రక్షించలేరు, ఎందు కంటే ఆ బిడ్డల ప్రాణాలు తీసిన వారిని ఎదిరించే ధైర్యం గానీ, శక్తి గానీ ఆయనకు లేవు" అని గాంధీ పేర్కొన్నారు. ఒమన్ గల్ఫ్ లో ప్రయాణిస్తున్న ఎంటీ సెట్టెబెల్లో అనే వాణిజ్య నౌకపై అమెరికా సైన్యం జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. కానీ దీనిపై ప్రధాని మోడీ ఇప్పటి వరకు ఏం మాట్లాడలేదు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇసి-బిజెపి జుగల్‌బందీతోనే సీటు చోరీ.

ప్రధాని మోడీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షీ నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇరాన్‌తో ఒప్పందం కోసం 'యురేనియం'పై మెట్టు దిగిన ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 12:** ఇరాన్‌తో డీల్ దాదాపు కొలిక్కి వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. గతంలో కూడా ఆయన పలుమార్లు ఇలాంటి ప్రకటనలు చేసినప్పటికీ.. ఈసారి మాత్రం ఒప్పందం ఖరారయ్యే సంకేతాలే కన్పిస్తున్నాయి. ఇందు కోసం ట్రంప్ ఓ మెట్టు దిగి మరీ ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా సంస్థ సంచలన కథనం వెల్లడించింది. ఇరాన్‌లో శుద్ధి చేసిన యురేనియం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ దేశం చేతుల్లో ఉండొద్దని ట్రంప్ గత కొంతకాలంగా డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దాన్ని అమెరికాకు అప్పగించాలని లేదంటే నాశనం చేయాలని ఆయన అంతకుముందు చెప్పారు. అయితే, తాజా చర్చల్లో దీనిపై ట్రంప్ కాస్త తగ్గినట్లు తెలుస్తోంది. శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్‌లోనే ఉంచేందుకు ఆయన అంగీకరించినట్లు సమాచారం. అయితే, అది ఐరాస ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలోనే ఉండాలని మెలిక పెట్టారట. ఇక, అణు కార్యక్రమాలపై టెహ్రాన్ ఎలాంటి చర్యలు చేపట్టాలన్నా.. అది అమెరికాతో రెండో డీల్ కుదిరిన తర్వాతేనని ట్రంప్ షరతు విధించినట్లు తెలుస్తోంది. తాజా అవగాహన ఒప్పందంలో భాగంగా 30 రోజుల్లోపు హార్మూజ్ జలసంధిని ఎలాంటి టోల్ రుసుములు లేకుండా నౌకల రవాణాకు అందుబాటులోకి తేవాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనికి ప్రతిగా.. అమెరికా ఈ జలమార్గంలో నిర్బంధాన్ని ఎత్తి వేయనుంది. ఇక, హార్మూజ్‌ను తెరిచిన తర్వాత 60 రోజులపాటు ఇరాన్‌కు అగ్రరాజ్యం ఆంక్షల మినహాయింపు కల్పించనుందని తెలుస్తోంది.

# భోగాపురం విమానాశ్రయం రెడీ
# విశాఖపట్నం- ఎయిర్‌పోర్టు మధ్య కొత్త రోడ్డు నెట్‌వర్క్

**ప్రయాణ సమయాన్ని 45-50 నిమిషాలకు తగ్గించేలా చర్యలు**



**విజయనగరం జూన్ 12 ప్రభాతవార్త:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం తుది దశకు చేరు కుంటోంది. విశాఖపట్నం- విమానాశ్రయం మధ్య కనెక్టి విటీని బలోపేతం చేయడానికి ప్రధాన రోడ్డు మౌలిక సదు పాయాల ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయి. ప్రణాళిక చేయబడిన యాక్సెస్ నెట్‌వర్క్‌లో భాగంగా, అనకాపల్లి- ఆనందపురం ఎన్‌హెచ్-16 బైపాస్‌కు అనుసంధానించే నాలుగు కీలక రోడ్లు వేగంగా అభివృద్ధి చేయబడుతున్నాయి. వాటిలో రోడ్డు నం.5 (నేరెళ్లవలస- తల్లవలస, 3.83 కి.మీ), రోడ్డు నం.12 (సింహాచలం- సొంత్యం, 8 కి.మీ), రోడ్డు నం.14 (వేపగుంట- జుట్టాడ, 6.35 కి.మీ), మరియు రోడ్డు నం.15 (వేపగుంట- పినగాడి, 7.12 కి.మీ) ఉన్నాయి. ఈ కారిడార్లు పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడి, విశాఖపట్నం నగరవాసులకు ప్రయాణ సమయం సుమారు 45-50 నిమిషాలకు తగ్గుతుంది. రోడ్డు అభివృద్ధి పనులు సుమారు 98శాతం పూర్తయ్యాయి, ఈ రోడ్లు జూలై నాటికి అందుబాటులోకి వస్తాయని అంచనా.

**మెరుగైన రోడ్డు నెట్‌వర్క్:** ఈ రహదారులతో విజయనగరం, శ్రీకాకుళం వంటి పొరుగు జిల్లాల ప్రయాణికులకు కూడా ఉపయోగపడుతుంది. ఉత్తరాంధ్రలోని ఈ కొత్త విమానయాన కేంద్రానికి ప్రాంతీయ అందుబాటు మెరుగుపడుతుంది. సుస్థిర రవాణాను ప్రోత్సహించడానికి, చివరి మైలు కనెక్టివిటీ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా నిజుఎనేబుల్ ట్రాన్సిట్ కారిడార్లు, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు కూడా ప్రణాళిక చేయబడుతున్నాయి. ఇవి సమర్థవంతమైన, పర్యావరణహిత ప్రయాణ ఎంపికలను అందిస్తాయి. విమానాశ్రయం యొక్క మొదటి దశ వార్షికంగా 60 లక్షల ప్రయాణికుల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇందులో ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు, అధునాతన కార్గో మౌలిక సదుపాయాలు, నిత్యావసర వస్తువుల కోసం కోల్డ్ చైన్ వ్యవస్థలు ఉంటాయి. సుస్థిర కార్యకలాపాలకు మద్దతుగా 5 ఎండబ్ల్యు సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ కూడా ప్రణాళిక చేయబడిందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, విశాఖపట్నం ప్రపంచ స్థాయి పెట్టుబడులు, ఉపాధి కేంద్రంగా మారే దిశగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే ఐటీ, ఉక్కు, ఫార్మాస్యూటికల్ వంటి రంగాల నుండి వచ్చిన భారీ పెట్టుబడులు ఈ ప్రాంత రూపురేఖలను మారుస్తూ, మన యువతకు లక్షలాది ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. గచ్చిబౌలి, హైదరాబాద్ ఐటీ కారిడార్ వంటి ప్రాంతాల అభివృద్ధిని శంషాబాద్ విమానాశ్రయం ఏ విధంగా వేగవంతం చేసిందో, అలాగే రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మలుపుగా (గేమ్‌ఛేంజర్‌గా) నిలవనుంది. ఇది మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయడంతో పాటు, ప్రపంచ స్థాయి పరిశ్రమలను ఆకర్షిస్తుంది. ప్రముఖ ఆర్థిక కేంద్రంగా విశాఖపట్నం స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. త్వరలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించబోతున్నామని కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విజయనగరం విస్తృత ఉత్తరాంధ్ర ప్రాంతం వృద్ధి గమనాన్ని మార్చివేయబోతోంది. విజయనగరానికి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ విమానాశ్రయం, అతుకులేని కారిడార్ యాక్సెస్, తగ్గిన ప్రయాణ రద్దీ, అప్‌గ్రేడ్ చేయబడిన రోడ్డు నెట్‌వర్క్‌లు మరియు రాబోయే ఈవి-ఎనేబుల్ రవాణా సేవలతో ప్రాంతీయ చలనశీలతను మెరుగుపరుస్తుంది." ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడులు, వాణిజ్య కార్యకలాపాలు, ఐటీ విస్తరణ, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిని ఆకర్షిస్తోంది. కనెక్టివిటీకి మించి, భోగాపురం విమానాశ్రయం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం మధ్య ఆర్థిక సమైక్యతను వేగవంతం చేస్తుంది. ఉత్తరాంధ్రను ఒక ప్రధాన వృద్ధి కారిడార్‌గా నిలబెడుతుంది. జి.సాంబ శివరావు, ఛైర్మన్ సీఐఐ ఆంధ్రప్రదేశ్ మరియు ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా మాట్లాడుతూ జీఎంఆర్ గ్రూప్ నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర మరియు విశాఖపట్నం ఆర్థిక వృద్ధికి ఒక పరివర్తనాత్మక చోదక శక్తిగా మారుతుంది. సైనిక నియంత్రణలో ఉన్న విమానాశ్రయం వల్ల ఏర్పడే స్లాట్ పరిమితులను అధిగమించి, ఇది 24/7 అంతర్జాతీయ కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఎయిర్ కార్గో కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది. అధునాతన ఎంఆర్‌ఓ సౌకర్యాలకు అవకాశాలు కల్పించి స్థానిక ఉపాధిని గణనీయంగా పెంచుతుంది. విమానాశ్రయం మాత్రమే కాకుండా, ఇది పర్యాటకం, రియల్ ఎస్టేట్, పారిశ్రామిక ఎగుమతుల్లో ప్రాంతం తదుపరి దశ వృద్ధిని నడిపిస్తుంది. ఎంఎస్‌ఎంఇలను బలోపేతం చేస్తుంది. మహిళలకు ఎక్కువ ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

## జులై 11, 12న సాహిత్య సమ్మేళనం

**విజయవాడ, జులై 12 ప్రభాతవార్త ప్రతినిధి:** మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), సాహితీ స్రవంతి సంయుక్త ఆధ్వర్యాన జులై 11, 12 తేదీల్లో సాహిత్య సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో మీడియా సమావేశంలో సాహితీ స్రవంతి బాధ్యులు సత్యాజీ, వొరప్రసాద్, ఎంబివికె ప్రతినిధులు గుండు నారాయణరావు, కె.స్వరూపరాణి, టి.క్రాంతి పాల్గొని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సమ్మేళనంలో యువ కవులు, రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొన వలసిందిగా కోరారు. రచయితలు సమాజానికి నిజమైన అభివృద్ధి దిశను చూపించాలి. రచయితలు సృజించే సాహిత్యాన్ని చదవడం ద్వారా ప్రజలు సంస్కారం, మానవీయ విలువలను అలవర్చుకుంటారు. ఈ వర్క్‌షాప్‌ను అనుభవం ఉన్న ప్రముఖులు, వర్తమాన రచయితల మేళవింపుగా నిర్వహిస్తున్నాం. తెలుగు కవులు, రచయితలు ఎక్కడివారైనా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని తమ ఆలోచనలు, అనుభవాల ద్వారా ప్రజోపయోగ కరమైన సాహిత్య సృజనకు దోహదకారులు కావాలి అని కోరారు. ఈసందర్భంగా సాహిత్య సమ్మేళనం పోస్టరును విడుదల చేశారు.

## సైన్స్ సిటీ ఆఫ్ ఎపి నిర్వాహక కమిటీ ఏర్పాటు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సైన్స్ సిటీ ఆఫ్ ఎపి నిర్వాహక కమిటీని పునర్ వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సభ్య కన్వీనర్‌గా సైన్స్ సిటీ ఆఫ్ ఎపి సిఇఒ వ్యవహరించనున్నారు.

## రెండేళ్ల కూటమి పాలనపై వైసిపి నిరసనలు

**● నందిగామలో ఆందోళనలో అపశృతి**




విజయవాడలో ఆందోళన చేస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ శ్రేణులు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టింది. ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని, సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసి ప్రజా సంక్షేమాన్ని పణంగా పెట్టిందని వైఎస్సార్‌సిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను 'వెన్నుపోటు పాలన'గా అభివర్ణిస్తూ వైఎస్సార్‌సిపి శ్రేణులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు మోసపోయారని మాజీ మంత్రులు, నాయకులు ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వైఎస్సార్‌సిపి ఆందోళనలో చిన్న అపశృతి చోటు చేసుకుంది. వైఎస్సార్‌సిపి కార్యకర్తలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దున్నపోతును తీసుకొచ్చి నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ అరుణ్, మాజీ ఎమ్మెల్యే మొండితోక ఇంటి నుంచి దున్నపోతుతో ర్యాలీ వచ్చారు. ఈ ర్యాలీలో దున్నపోతు బెదిరి పొడవడంతో పలువురికి గాయాలయ్యాయి. ఆర్డీఒ కార్యాలయం వద్ద దున్నపోతుతో నిరసన చేస్తుండగా ఘటన చోటు చేసుకుంది. అయితే అతి ప్రయాసపై దున్నపోతును అదుపు చేసారు. దీంతో ఊపిరి పీల్చుకున్నారు.

**సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నుంచే అవినీతి మొదలు పెట్టారు: సజ్జల**

2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నుంచే కూటమి అరాచకాలకు పాల్పడుతోందని, వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లి వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను దగా చేశారని సజ్జల మండిపడ్డారు. ప్రజలకు హామీలిచ్చి వంచించడమే చంద్రబాబుకు తెలుసని ఎద్దేవా చేశారు. చంద్రబాబు జీవితాంతమంతా ప్రజలను మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇదే లాస్ట్ టర్మ్ రాజకీయాలని జోస్యం చెప్పారు. అవినీతిలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కూటమి పాలనతో విసిగిపోయారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపు చూస్తున్నారని సజ్జల వ్యాఖ్యానించారు.

# ఐటిఐ కళాశాల కమిటీ సభ్యుడు హుస్సేన్ దారుణహత్య

**● ప్రిన్సిపాల్ శేషయ్యకు తీవ్ర గాయాలు ● ఆర్థిక వివాదాలే కారణం.. కమిటీ సమావేశంలో రక్తపాతం**

**చీరాల, జూన్ 12 ప్రభాతవార్త:** విద్యాబుద్ధులు నేర్పే ఐటీఐ కళాశాల కాస్తా పాతకక్షలు, ఆర్థిక వివాదాల నేపథ్యంలో రణరంగంగా మారింది. బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెంలోని ఎస్.కె బొమ్మ నాయుడు మెమోరియల్ ఐటిఐ కళాశాలలో నిర్వ హించిన కమిటీ సమావేశం దారుణ రక్తపాతానికి దారి తీసింది. మాజీ ప్రిన్సిపాల్ తన కుమారుడితో కలిసి ముందే ప్లాన్ ప్రకారం కత్తులతో బరితెగించి చేసిన దాడిలో కమిటీ సభ్యుడు హుస్సేన్ (60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ప్రస్తుత ప్రిన్సిపాల్ శేషయ్య తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ఘోర హత్యోదంతం చీరాల పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేపింది.



**పదవి తొలగింపు.. ఆర్థిక వివాదాలు:** పోలీసుల సమాచారం ప్రకారం, ఈపురుపాలెంలోని ఐటిఐ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన అబ్దుల్ సత్తార్‌ను యాజమాన్యం ఆ పదవి నుంచి తొలగించి, శేషయ్యకు నూతన బాధ్యతలు అప్పగించింది. అయితే అప్పటి నుండి కాలేజీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీల విషయంలో మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్‌కు, కళాశాల కమిటీ సభ్యులకు మధ్య తీవ్ర వివాదం, పాతకక్షలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే కళాశాల భవిష్యత్తు, ఆర్థికాంశాలపై చర్చించేందుకు కమిటీ సభ్యులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌కు హాజరైన మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్ కమిటీ సభ్యులతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. మాట మాట పెరిగి ఘర్షణ తీవ్రం కావడంతో అబ్దుల్ సత్తార్ తన కుమారుడు జిలానితో కలిసి ముందే దాచి ఉంచిన కత్తితో కమిటీ సభ్యులపై విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. హాల్లో ఉన్నవారంతా భయంతో పరుగులు తీస్తుండగా కమిటీ మెంబర్ హుస్సేన్‌ను, ప్రిన్సిపాల్ శేషయ్యలపై నిందితులు ఇద్దరూ విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు.

**చికిత్స పొందుతూ మృతి:** రక్తమడుగులో పడివున్న బాధితులను స్థానికులు, సిబ్బంది కలిసి చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర రక్తస్రావం కావడంతో కమిటీ సభ్యుడు హుస్సేన్(60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ప్రిన్సిపాల్ శేషయ్య తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న చీరాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘాతుకానికి ఒడిగట్టి పరారైన మాజీ ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్, అతని కుమారుడు జిలానిల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## అమెరికా దాడిలో విశాఖ వాసి మరణించడంపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా క్షిపణి దాడితో విశాఖకు చెందిన చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేష్ మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తంచేశారు. సురేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించా లని అధికారులకు సిఎం ఆదేశించారు. సురేష్ మృత దేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు భారత రాయబార కార్యా లయం, ఒమన్ అధికారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎపి భవన్ ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ఒమన్ ప్రభుత్వం, భారత ప్రభుత్వం, ఎంబసితో ఎపి భవన్ నిరంతరం సంప్ర దింపులు చేస్తోంది. ఒమన్ తీరంలో ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరగ్గా సురేష్ మృతి చెందినట్టు గుర్తించారు. సురేష్ ప్రయాణిస్తున్న నౌక ప్రస్తుతం ఒమన్ తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో నిలిచిపోయినట్టు సమాచారం. నౌకను ఒడ్డుకు తీసుకురావడానికి ఒమన్ అధికారులు చర్యలు చేపట్టారు. నౌక ఈ అర్ధరాత్రికి పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. అధికారిక గుర్తింపు అనంతరం భారత దేశానికి తరలించనున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రాణాలు తీసిన వివాహిత సంబంధం

**● పురుగులు మందు తాగి ఆత్మహత్య ● వివాహిత లీలావతి, చిన్నారి మృతి ● మహేష్ పరిస్థితి విషమం**

**హాలహర్వి, జూన్ 12 ప్రభాతవార్త;** వివాహిత సంబంధం ప్రాణాలు తీసింది. వివరాల్లోకి వెళితే... హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... గూళ్యం గ్రామానికి చెందిన మహేష్(46) అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా వణేనూరు గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆ యువతితో కొన్ని రోజులు కాపురం చేసి విడాకులు తీసుకున్నాడు. తరువాత కర్ణాటక బళ్లారి జిల్లా సంగనకల్లు గ్రామంలో ఓ వికలాంగు రాలితో రెండో పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి చేసుకుని సంగనకల్లు గ్రామంలోనే స్థిరపడ్డాడు. అయితే అదే గ్రామంలో లీలావతి(35) అనే వివాహితతో పరిచయం పెరిగింది. ఆ పరిచయం వివాహిత సంబంధానికి దారితీసింది. ఇలా కొన్ని రోజులపాటు లీలావతి, మహేష్ మధ్య వివాహిత సంబంధం కొనసాగింది. ఈ విషయం లీలావతి భర్తకు తెలియడంతో పలుమార్లు లీలావతి భర్త దండించాడు. ఈ విషయాన్ని లీలావతి తన ప్రియుడు మహేష్‌తో చెప్పింది. తమ ప్రేమకు భర్త అడ్డువస్తున్నాడని లీలావతి, మహేష్ నాలుగు నెలల చిన్నారిని తీసుకుని నాలుగు రోజుల క్రితం గూళ్యం గ్రామానికి వచ్చారు. గూళ్యం గ్రామంలో వారిని ఎవరూ చేరదీయకపోవడం తో శుక్రవారం తెల్లవారుజామున గ్రామశివారులో ఉండే వంకలో లీలావతి, మహేష్, నాలుగు నెలల చిన్నారితో పాటు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో లీలావతి నాలుగు నెలల చిన్నారి అక్కడికక్కడే మృతిచెందారు. మహేష్ కొన ఊపిరితో ఉన్నాడు. పొలం పనులకు వెళ్లిన రైతులు చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. మృతిచెందిన లీలావతిని నాలుగు నెలల చిన్నారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బళ్లారి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఫిర్యాదారుల సామాజిక హోదా గమనించండి

**- డిజిపికి డిప్యూటీ స్పీకర్ ఫిర్యాదు**

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ఎవరైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేస్తే, సదరు ఫిర్యాదుదారుడి ఎస్సీ హోదాను తప్పనిసరిగా పరిశీలించాలని డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు డిజిపిని కోరారు. ఈ మేరకు ఆయన డిజిపికి ఒక లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఎస్పీలకు దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా నిరోధించేందుకే ఈ చర్యలు అవసరమని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన ఒక తీర్పును రఘురామ తన లేఖలో ప్రస్తావించారు. ఆ తీర్పు ప్రకారం క్రైస్తవ మతంలోకి మారిన వారు ఎస్సీ హోదాను కోల్పోతారని, వారికి అట్రాసిటీ చట్టం కింద ఎలాంటి హక్కులు వర్తించవని ఆయన గుర్తు చేశారు. అందువల్ల అట్రాసిటీ చట్టం కింద ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు, ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు గానీ, లేదా నమోదు చేసిన వెంటనే గానీ ఫిర్యాదుదారుడి కుల హోదాను క్షుణ్ణంగా ధ్రువీకరించుకోవాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మతం మారి ఎస్సీ హోదా కోల్పోయిన వారి నుంచి అట్రాసిటీ కేసులను స్వీకరించ కుండా చూడాలని రఘురామ డిజిపిని కోరారు.

## అగ్రిగోల్డ్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట కల్పించింది. అగ్రిగోల్డ్ కేసులతో పాటుగా డిపాజిటర్ల కేసుల్ని విచారణ చేసేందుకు ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు సంబంధించి కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ స్పెషల్ కోర్టు కోసం 21 పోస్టులు, నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పోస్టుల్లో జిల్లా జడ్జి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సహా పలు పోస్టులు ఉన్నాయి. కోర్టుకు సంబం ధించిన ఖర్చుల కోసం రూ.5లక్షలు.. కోర్టులో లైబ్రరీ, ఫర్నీచర్ కోసం రూ.10 లక్షలు కేటాయించారు. ఈ స్పెషల్ కోర్టులో అగ్రిగోల్డ్ కేసులతో పాటుగా ఎపి డిపా జిటర్ల రక్షణ చట్టం కింద నమోదైన కేసుల్ని విచారణ చేస్తారు. విజయవాడలో కోర్టును ఏర్పాటు చేయనున్నారు.

# ఏం చేశారని విజయోత్సవ సభ

**పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల**

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** సుపరిపాలన సాగుతోందని, అభివృద్ధి, సంక్షేమం పేరిట విజయోత్సవ సభల పెట్టడానికి కూటమి పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. తిరుపతిలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ నిర్వహించడంపై ఆమె ఆగ్రహం వ్యం చేశారు. విజయోత్సవ సభలో అన్నీ అబద్ధాలే చెప్పారని మండిపడ్డారు. మొత్తం ఆరు గ్యారంటీలను ఇప్పటివరకూ అమలు చేయలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్‌ను సూపర్ ఫ్లాప్ చేసి, సూపర్ హిట్ అని చెప్పుకోవడం చంద్రబాబుకే సాధ్యం. చేసిన వాగ్దాలను విలువలేదు మేనిఫెస్టో 143 హామీల అమలుకు అతి గతి లేదు. మెగా డిఎస్సీ దగా డిఎస్సీ చేసి, జాబ్ క్యాలెండర్‌ను జాబులు లేని క్యాలెండర్‌గా మార్చారు అని షర్మిల వ్యాఖ్యానించారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఉన్న పెన్షన్లనే ఊడపీకారు. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని మోసం చేశారు. పేదలకు రెండే లేదా మూడు సెంట్ల భూమి ఇస్తామని మాట తప్పారు. పక్కా ఇండ్లు కట్టిస్తామన్న హామీని తుంగలో తొక్కారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సంక్షేమాన్ని అటెక్కించారు. కౌలురైతులకు కౌలు కార్డులు దిక్కులేదు. ధరల స్థిరీకరణ అమలు జరగలేదు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పరికరాలు అందలేదు. చివరికి రైతు పండించిన పట నేలపాలైతే పరిహారంలో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు ముట్టుకోలేదు. 30శాతం విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని 15 వేల కోట్ల ఛార్జీల భారాన్ని మోపారు. ఫీజు రీయింబర్స్ కొనసాగిస్తామని 7వేల కోట్ల బకాయిలు పెట్టారు. ఆరోగ్యశ్రీకి 3 వేల కోట్ల బకాయిలు ఇవ్వడానికి మనసు రావడం లేదు అని షర్మిల ఆరోపించారు. విభజన హామీలను విస్మరించి, కేంద్రం నుంచి దక్కాల్సిన నిధులపై మాట మాట్లాడకుండా ప్రధాని మోడీ భజన



చేస్తూ, మతాల మధ్య విభజన తెస్తూ, క్రిస్టియన్ మైనారిటీల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసి, రాష్ట్రాన్ని ఏమో రూ.3.50 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేసిన పెట్టిన కూటమి రెండేళ్ల పాలన రాష్ట్రానికి పట్టిన మరో దౌర్భాగ్యం అని షర్మిల విమర్శించారు.

## డిఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై న్యాయ విచారణ జరిపించాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి:** డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా నియామకాలపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వారి సర్టిఫికేట్ లను బహిరంగ పర్చాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.

స్పోర్ట్స్ కోటా ఎంపికకు రూపొందించిన జివోలు, వాటి అమలు తీరుపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి స్పందించాలి. విడివిడిగా జరగాల్సిన డిఎస్సీ ప్రశ్నాపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ ఒకే డైరెక్టర్‌కి ఎందుకు అప్పగించారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ఈ అంశాలపై ప్రభుత్వ అధికారులు వివరణ ఇచ్చిన ప్రతిసారీ మరికొన్ని సందేహాలు తలెత్తుతున్నాయి.

అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో పాల్గొన్న క్రీడా కారుల్లో కొద్దిమంది స్పోర్ట్స్ కోటాకు ఎంపిక కాకపోవడం అనేక అనుమానాలకు తావునిస్తు న్నది. డిఎస్సీ ఉద్యోగ నియామకాలలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిపేందుకు న్యాయవిచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ(యం) కోరుతుందన్నారు.

## కేశినేని బ్రదర్స్ మధ్య ముదిరిన విభేదాలు

**- విజయవాడ ఎంపి చిన్నిపై ఇడికి నాని ఫిర్యాదు**





**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడల రాజకీయాల్లో కేశినేని సోదరుల మధ్య విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపి కేశినేని నాని తన సోదరుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, వ్యాపార భాగస్వాములపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు లేఖ రాశారు. తన ఫిర్యాదులో ఎంపి చిన్ని, ఆయన భార్య జానకి లక్ష్మి కుమారుడు వెంకట్ చౌదరి, రాజ్ కెసిరెడ్డి సహా వారి నెట్‌వర్క్‌కు సంబంధించిన పలు అంశాలపై విచారణ జరపాలని నాని కోరారు. ముఖ్యంగా లిక్కర్ స్కామ్‌కేసులో రాజ్ కెసిరెడ్డి అరెస్టు, జానకి లక్ష్మికి జారీ చేసిన సమన్లు నేపథ్యంలో దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నా యంటూ ఆయన ఆరోపించారు. టికెట్ కేటాయింపులో అవినీతి జరిగిందని టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చేసిన ఆరోపణలను కూడా దర్యాప్తులో భాగం చేయాలని నాని కోరారు. టికెట్ కోసం రూ.5 కోట్ల వరకు డిమాండ్ చేశారనే ఆరోపణలతో పాటు, సుంకర రామచంద్రారావు మరియు బొల్లినేని మోహన్‌రావు ఖాతాలకు జరిగిన ఆర్థిక లావాదేవీలపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి కేశినేని డెవలపర్స్ చేపట్టి దుండిగల్, కర్తానూర్ - పటాంచెరుకు, గచ్చిబౌలి, బంజారాహిల్స్ శంకరపల్లి ప్రాంతాల ప్రాజెక్టుల్లో ప్రి లాంచ్ దశలోనే భారీ మొత్తాలు వసూలు చేసి కొనుగోలుదారులను మోసం చేశారంటూ నాని ఆరోపించారు. అలాగే సహితి ఇన్‌ఫ్రా స్కామ్‌తో సంబంధాలపై కూడా దర్యాప్తు జరపాలని కోరారు.

## చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ కాకాణి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**ముత్తుకూరు (నెల్లూరు), జూన్ 12 ప్రభాతవార్త:** ముత్తుకూరు మండల కేంద్రంలో చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సెంటర్ వరకు, చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, సర్వేపల్లి పరిశీలకులు వీరి చలపతి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, గజమాలతో స్వాగతం పలికారు. డీఎస్సీలో జరిగిన అవకతవకలకు నిరసనగా కాకాణి గోవర్ధన్ రెడ్డి, పూజితమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, నిరుద్యోగులు, యువతతో కలిసి డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతులకు నిప్పంటించి, తగులబెట్టారు.

## ఎపి కళాకారులకు కేంద్ర పురస్కారాలు

**గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు**



**విజయవాడ, జూన్ 12 ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాలను పొందిన రాష్ట్ర కళాకారులకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అభినందనలు తెలిపారు. సంగీత నాటక అకాడమీ నుంచి ప్రతిష్టాత్మక అకాడమీ రత్న ఫెలోషిప్ అవార్డును పొందిన కూచిపూడి గురువు పసుమర్తి రత్తయ్య శర్మకు ఆరంగంలో విశేష కృషి చేశారన్నారు. బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్న వేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్, పసుమర్తి పావనిలు నేటి తరం సంప్రదాయ కళారూపాలపైనా వాటి సాధనలోనూ ఎటువంటి పరిశ్రమ చేస్తున్నారనడానికి వారికి లభించిన గుర్తింపు తేటతెల్లం చేస్తోందన్నారు. పురాతనమైన తోలుబొమ్మలాట కళా రూపం పరిరక్షణకు సంగీత నాటక అకాడమీ అవార్డును గెలుచుకున్న విద్వాంసులు సింధే చిదంబర రావు మంచి కళాకారుడిగా గుర్తింపు పొందారని ప్రశంసించారు. తెలుగు పద్య నాటక రంగంలో కృషికి గాను, నటన విభాగంలో ప్రతిష్టాత్మక సంగీత నాటక అకాడమీ అవార్డును గెలుచుకున్న ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారని గవర్నర్ కొనియాడారు. గోపాలకృష్ణ తెలుగు పద్య నాటక రంగంలో నిష్ణాతులని, శాస్త్రీయ నాటక సంప్రదాయాన్ని ప్రోత్సహించడానికి, పరిరక్షించడానికి ఆయన చేసిన కృషికి ఈ అవార్డు ఒక గుర్తింపు అని గవర్నర్ అన్నారు.

# తాడిపత్రిలో రాజకీయ రగడ

**• మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయాలి • పోలీస్ స్టేషన్ వద్ద జెసి ప్రభాకర్‌రెడ్డి బైఠాయింపు • స్టేషన్ గేటు వద్ద మంచం వేసుకుని జెసి నిరసన**

**తాడిపత్రి అర్బన్, జూన్ 12 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయ రగడ తారాస్థాయికి చేరింది. వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం టిడిపి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుటే మంచం వేసుకుని స్నానం చేసి దాదాపు 6 గంటల పాటు నిరసనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు కాపాడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేయడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆందోళన విరమించారు. రెండు రోజుల క్రితం జరిగిన వైఎస్ఆర్‌సిపి సమావేశంలో టిడిపి కౌన్సిలర్లు, నాయకులపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. టిడిపి కౌన్సిలర్లను అవమానించేలా మాట్లాడటమే కాకుండా, హైకోర్టు విధించిన ఆంక్షలను సైతం ఉల్లంఘించారని ఆరోపిస్తూ జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఫిర్యాదు చేసినప్పటికీ కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్ ఎదుటే మంచం వేసుకుని నిరసన ప్రారంభించారు. సాధారణ వ్యక్తి అయితే వెంటనే కేసు నమోదు చేసే పోలీసులు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి విషయంలో మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని, చట్టం అందరికీ ఒకటే కాదా అని పోలీసులను ప్రశ్నించారు. కేతిరెడ్డిని రాజకీయంగా కాపాడేందుకే కేసు నమోదు చేయడం లేదని ఆరోపణలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసు నమోదు చేసే వరకు పోరాటం ఆగదని టిడిపి శ్రేణులు స్పష్టం చేశాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై చర్యలు తీసుకోవాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన నిరసనతో తాడిపత్రి రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేతిరెడ్డి పెద్దారెడ్డి హైకోర్టు ఆదేశాలను పాటించకుండా తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నా పోలీసులు మిన్నకుండి పోతున్నారన్నారు. తాము ప్రజాస్వామ్య పద్ధతిలో వెళుతున్నా పోలీసులు అప్పుడు ఇప్పుడు తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డిపై బిఎన్ఎస్ యాక్ట్ 196 (1) సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి జె.సి ప్రభాకర్‌రెడ్డికి అందజేసిన తరువాత ఆయన తన అనుచరులతో కలిసి ఇంటికి వెళ్ళిపోయారు.



టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద మంచం వేసుకుని నిరసన తెలుపుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# వెన్నుపోటు నిరసనకు పోలీసుల పోటు

**• తాడిపత్రికి వేలాదిగా తరలివచ్చిన వైకాపా శ్రేణులు • పెద్దారెడ్డి నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు • ఉన్నత న్యాయస్థానం ఊరటకు పోలీసుల అడ్డుకట్ట**

**తాడిపత్రి, జూన్ 12 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రిలో శుక్రవారం తలపెట్టిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమానికి పోలీసుల పోటు తప్పలేదు. రెండేళ్ల తర్వాత మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్వేచ్ఛగా నియోజకవర్గంలో తిరగొచ్చనే హైకోర్టు తీర్పుతో వైకాపా శ్రేణుల్లో నూతనోత్సాహం పెల్లుబికింది. దీంతో నియోజక వర్గం నలుమూలల నుంచి వేలాది మంది వైకాపా నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఉదయాన్నే భగత్‌సింగ్ నగర్‌లోని పెద్దారెడ్డి ఇంటికి చేరు కున్నారు. నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీగా నిరసన వ్యక్తం చేస్తూ పెద్దారెడ్డి తన ఇంటి వద్ద నుంచి వైయస్సార్ సర్కిల్‌కు బయలు దేరారు. ఇంతో సిఐ శివగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున పోలీసులు పెద్దారెడ్డి ఇంటికి చేరుకొని అనుమతి లేదంటూ ర్యాలీని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారెడ్డి సారథ్యంలో నాయకులు, కార్యకర్తలకు పోలీసులకు నడుమ తోపులాట చోటు చేసుకుంది. ప్రభుత్వ, పోలీసు వ్యతిరేక నినాదాలతో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి.

పోలీసుల చర్యలకు నిరసనగా అడ్డుకున్న చోటనే పెద్దారెడ్డి నిరసనకు దిగి బైఠాయించారు. కొద్ది సేపటి తరువాత పెద్దారెడ్డిని పోలీసులు అనంతపురానికి తరలించారు. అనంతపురానికి చేరుకున్న తరువాత ఆయన జిల్లా నాయకులతో కలసి పోలీసు హెడ్ క్వార్టర్స్ ముంగిట ఆందోళనకు దిగారు. వైకాపా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌తో కలిసి కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎస్పీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పేరం స్వర్ణలత, వెన్నపూస వెంకట్రామిరెడ్డి, బోగాతి బ్రహ్మానందరెడ్డి, సజ్జలదిన్నె రాజు, ఆలూరు రామేశ్వరరెడ్డి, ఎద్దుల శరభారెడ్డి, ఆర్సీ ఓబుళరెడ్డి, వేమనాథరెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పెద్దపేట లక్ష్మీదేవి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దారెడ్డిపై కేసు నమోదు:** వైకాపా నాయకులతో ఈ నెల 9న తాడిపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదు మేరకు శుక్రవారం పట్టణ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. రాష్ట్ర టిఎన్‌టియుసి నాయకుడు పరిమి సోమశేఖర్ నాయుడు ఫిర్యాదు మేరకు పోలీసులు 196(1) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. పెద్దారెడ్డిపై కేసు నమోదు చేసిన సిఐ ఆరోహణరావు ఎఫ్ఐఆర్‌ను అందించిన తరువాతనే మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి పోలీసు స్టేషన్ ఎదుట చేపట్టిన ఆందోళనను విరమించారు.



పోలీసుల చర్యలకు నిరసనగా బైఠాయించిన పెద్దారెడ్డి

# టిటిడి ఉద్యోగుల గృహ స్థలాల కేటాయింపు

**• జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష • పెండింగ్ సమస్యలపై చర్చ**

**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఉద్యోగులకు గృహ స్థలాల కేటాయింపునకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలపై టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి ... మ్మ, జ్యోతుల నెహ్రూ, కమిటీ సభ్యులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డితో శుక్రవారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

వడమాలపేట మండలం పాదిరేడు అరణ్య ప్రాంతం, ఏర్పేడు మండలం పల్లం గ్రామంలో టిటిడి ఉద్యోగులకు గృహ స్థలాల కేటాయింపుకు సంబంధించి తలెత్తిన సమస్యలు, పెండింగ్ అంశాలు, భూసంబంధిత పరిపాలనా అంశాలపై రెవెన్యూ శాఖ అధికారులు, టిటిడి అధికారులు, బోర్డు సభ్యులతో కలిసి సమగ్రంగా చర్చించారు. టిటిడి ఉద్యోగుల ప్రతినిధులు తమ సమస్యలను, గృహ స్థలాల కేటాయింపులో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు.

ఉద్యోగులు వ్యక్తం చేసిన సమస్యలను సానుకూలంగా పరిశీలించి, చట్టబద్ధమైన పరిధిలో వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు. గృహ స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన పరిపాలనా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్ అంశాల పరిష్కారానికి సమన్వయంతో పనిచేసి, త్వరితగతిన నిర్ణయాలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.







బాలకార్మిక నిర్మూలన అవగాహనా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

# బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**• ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా**

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలని ఈదిశగా అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మికశాఖ, వాసవ్య మహిళామండలి, మహిళా శిశుసంక్షేమశాఖ, ఫోరంఫర్ చైల్డ్‌రైట్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విజయవాడ భవానిపురంలోని పున్నమిఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించి, అనంతరం ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ బాల్యంలో ఆటపాటలతో విద్యనేర్చుకోవాల్సిన చిన్నారులు బాలకార్మికవ్యవస్థ కారణంగా వారి హక్కులను కోల్పోవటమే కాకుండా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాల్సిన వీరు తమ బంగారు జీవితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించటం సమాజంలో ప్రతిఒక్క పౌరుడు తమ బాధ్యతగా గుర్తించి బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే సంబందిత అధికారులకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ జి.ధనలక్ష్మీ, ఐసిడిఎస్ పిడి రుక్సానా సుల్తానాబేగం, ఫోరంఫర్‌చైల్డ్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్, నగరపాలకసంస్థ అదనపు కమీషనర్ చంద్రశేఖర్, పొల్యూషన్‌బోర్డు ఈఈ శ్రీనివాసరావు, పరిశ్రమలశాఖ జిల్లామేనేజర్ యం.మధు తదితరులు పాల్గొన్నారు.

# 17న దుర్గమ్మ గుడిలో ఉచితంగా సామూహిక అక్షరాభ్యాసాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 12 ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈనెల 17న నిజ జేష్ఠమాస తదియ తిథినాడు 250 మందికి ఉచితంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. మహా మండపంలోని 6వ అంతస్తులో నిర్వహిస్తున్న అక్షరాభ్యాసాలు పూర్తయిన తరువాత ఆయా పిల్లలు, తల్లిదండ్రులకు రు.300 క్యూలైన్లో ఉచిత దర్శనము, పులిహోరం, శ్రీ అమ్మవారి శక్తికంకణం, రాత పలక, బలపము, పాకెట్ సైజ్ ఫొటో, చక్కెర పొంగలి ప్రసాదంగా అందిస్తామన్నారు. ఆసక్తులు 5 సం. లోపు వయస్సున్న పిల్లల వివరాలతో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కనకదుర్గమ్మ. ఓఆర్‌జి వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌ల ద్వారా ఈనెల 14 నుండి రిజర్వేషన్లు చేసుకుని ఆ టికెట్‌ను అక్షరాభ్యాసం రోజున తీసుకుని వచ్చి పాల్గొన వచ్చన్నారు.

**దుర్గమ్మ సేవలో కలెక్టర్, సిపిలు:** దుర్గమ్మని శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా దంపతులు, సిపి రాజశేఖర్ బాబు దంపతులు దర్శించుకున్నారు. వారికి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనానాయక్‌లు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**పోటెత్తిన భక్తులు:** దుర్గమ్మ ఆలయంలో శ్రీ అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం, వేసవి సెలవుల సందర్భంగా పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు సౌకర్యవంతంగా దర్శనమయ్యేలా ఇఓ చర్యలు తీసుకున్నారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ, పిల్లలకు పాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టారు.

**నిత్యాన్నదాన పథకానికి భారీ విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఒంగోలుకు చెందిన బబ్బూరి సుబ్బారావు దంపతులు వారి కుటుంబసభ్యులతో కలిసి రు.9 లక్షల విరాళ మందించారు. విజయవాడకు చెందిన ఎం శ్రీనివాసరావు రు.1 లక్ష విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. మరోదాత విజయవాడకు చెందిన సాదు వెంకట సుబ్బారావు గుప్తా దంపతులు రు.1,11,111ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు.

ఆయా దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండి తులు వేదాశీర్వచనాలు పలికారు.



క్యూలైన్లలో భక్తుల రద్దీ

## యోగ సాధన ఎంతో ప్రయోజనం

**విజయవాడ, జూన్ 12 ప్రభాతవార్త:** అనునిత్యం యోగసాధన చేయటం వల్ల మనసుకు, శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విజయవాడ బెరంపార్కు ఆవరణలో శుక్రవారం నిర్వహించి యోగశిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని యోగాసనాలు వేసారు.

ఈసందర్భంగా యోగసాధన వల్ల కలిగే ప్రయోజనాలను కలెక్టర్ వివరిస్తూ ప్రతిరోజూ 45 నిముషాలపాటు యోగసాధన చేయటం వల్ల మనసుకు ప్రశాంతత లభించటమే కాకుండా శరీరం ఉత్తేజితమవుతుందన్నారు. రోజూ యోగసాధన చేయటం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చుని, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు.

ప్రతిఒక్కరూ యోగసాధన చేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆయుష్ జిల్లానోడల్ అధికారి డాక్టర్ ప్రియదర్శిని, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ చంద్రశేఖర్, సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా లబ్ధి

**తిరుపతి, జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండేళ్ళ ఎన్‌డియే కూటమి ప్రభుత్వం పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి సదస్సులో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా తాను పొందిన లబ్ధిని, తన అనుభవాన్ని ఉష ఈ సందర్భంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో తనకు కలిగిన మేలును చంద్రబాబు అనే రైతు చెప్పారు. తన ఐదుగురు పిల్లలకు తల్లికి వందనం నిధులు తన ఖాతాలో జమ అయ్యాయని, చక్కగా చదువుకుంటున్నారని తల్లికి వందనం లబ్ధిదారు పులిచర్ల నాగమ్మ సంతోషంగా చెప్పారు. తనకు కూటమి ప్రభుత్వం ఇల్లు ఇచ్చిందని నాగమ్మ సభా వేదికగా వెల్లడించింది. రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. రెండేళ్ళ కాలంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, ప్రాంతాల వారీగా జరిగిన అభివృద్ధిని అద్దం పట్టేలా వీడియోను రూపొందించారు. కేంద్రం అందించిన సాయాన్ని, ప్రధాని మోడీ అందిస్తోన్న సహకారాన్ని వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఎలా పని చేస్తున్నారనే విషయాలను క్రోడికరిస్తూ వీడియో రూపకల్పన చేశారు.

# గంజాయి కూపంలో అందాల మోడల్!

**బ్యాంకాక్ నుంచి తరలిస్తూ ముంబయిలో పట్టుబడిన వైనం**

**గంజాయి విలువ రూ. 11 కోట్లుపైనే**



ముంబయిలో గంజాయితో అధికారులకు పట్టుబడిన మోడల్ హర్షసన్నీ

**హైదరాబాద్ జూన్ 12, ప్రభాతవార్త:** మోడలింగ్‌లో రాణిస్తూ, కేరళ అందాల పోటీల్లో కిరీటం అందుకున్న ఓ యువతి గంజాయి స్మగ్లింగ్ బ్యాచ్ తో చేతులు కలిపి బ్యాంకాక్ నుంచి 11.82 కోట్ల విలువ చేసే నాణ్యమైన ఓజి గంజాయి తరలిస్తూ ముంబయి విమానాశ్ర యంలో కస్టమ్స్ అధికారులకు దొరికిపోయింది. ఈ ఘటన కేరళలో సంచలనం రేపింది. వివరాలు ఇలావున్నాయి. బ్యాంకాక్‌లో భారత్‌కు చెందిన కొందరు బడా స్మగ్లరు ఏకంగా ఓజిను సాగుచేస్తున్న విషయాన్ని ఈగల్ పోలీసులు రట్టు చేసి దీనిపై ఎన్‌సిఆర్‌బికి సవరాచారం ఇచ్చారు. ఈ స్మగ్లర్ల ముఠాలో కే రళకు చెందిన ఓ స్మగ్లర్ హైద రాబాద్‌కు చెందిన మహిళా జూనియర్ ఆర్టి స్టు సూరికళతో ఓజిని తరలించగా శంషా బాద్ విమానాశ్ర యంలో దొ రికిపోవ డం తెలిసిందే. ఈ ముఠాలో మరి కొందరు వున్నట్లు అందిన సమాచారంపై విమానాశ్రయాల్లో కస్టమ్స్ అధికారులు నిఘా వుంచారు. ఈ క్రమంలో కేరళకు చెందిన హర్ష సన్నీ (28) శుక్రవారం ఉదయం ముంబాయి విమా నాశ్రయంలో ఓజి తరలిస్తూ పట్టుబడింది. కేరళలో జరిగిన అనేక అందాల పోటీల్లో పాల్గొని బహుమతులు కూడా అందుకుని. మిసెస్ కేరళ పోటీలో కూడా సన్నీ పాల్గొంది.

కాగా ఇటీవల బ్యాంకాక్ వెళ్లిన సన్నీ అక్కడ గంజాయి బ్యాచ్‌తో చేతులు కలిపిందని సమాచారం రాగా ఆమెపై నిఘా వుంచారు. శుక్రవారం ఉదయం ముంబ యిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంత ర్జాతీయ విమానాశ్రయంలో సన్నీ దిగింది. అయితే లగేజి క్లియరెన్స్ సమయంలో ఆమె ప్రవర్తనపై కస్టమ్స్ అ ధికారులకు అనుమానం వచ్చింది. దీంతో కస్టమ్స్ అధికారులు ఆమెను పక్కకు పిలిచి ఆమె వద్ద వున్న ట్రావెల్ బ్యాగ్‌తో పాటు ఇతర లగేజిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఒక బ్యాగులో చిన్నపాటి 12 ప్లాస్టిక్ ప్యాకెట్లు కనిపించాయి.

వాటిలో పచ్చటి పదార్థం వుంది. దీంతో కస్టమ్స్ అధి కారులకు అనుమానం వచ్చి ఎన్‌డిపిఎస్ కిట్‌తో వాటిని పరీక్షించగా అత్యంత ఖరీదైన నాణ్యమైన హైడ్రోపోనిక్ మారిజువానా (ఓజి)గా తేలింది. ఈ ఓజి గంజాయి 11 కిలోలు బరువు వుంది. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో 11.82 కోట్ల రూపాయలుగా తేలింది. దీంతో కస్టమ్స్ అధి కారులు సన్నీని అరెస్టు చేసి ఆమెపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలిం చారు. సన్నీ అరెస్టు విషయాన్ని కస్టమ్స్ అధికా రులు తెలంగాణ ఈగల్ పోలీసులతోపాటు కేంద్ర ఎన్‌డిపిఎస్‌కు సమాచారం అందించారు. కాగా సన్నీని మరింతగా విచారించేందుకు కస్టమ్స్ అధికారులు కస్టడీలోకి తీసుకునే వీలుంది.

# ఈగల్ పోలీసులకు పట్టుబడిన అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్లు

**రూ.50 లక్షల మెపెడ్రోన్ పట్టివేత**

**హైదరాబాద్ జూన్ 12, ప్రభాతవార్త:** ఈగల్ పోలీసులకు మరో ఇద్దరు అంతర్జాతీయ సింథటిక్ డ్రగ్ స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీ రి వద్ద నుంచి 50 లక్షల రూపాయల ఖరీదు చేసే 750 గ్రాముల మెపెడ్రోన్ డ్రగ్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డై రక్టర్ సందీప్ శాండిల్యా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. సూర్యాపేట్ జిల్లాకు చెందిన మత్స్యగిరి కేసరి (38), భువనగిరి జిల్లా మోత్కూ రుకు చెందిన నిమ్మల నరేష్ (38)లు 2015 నుంచి సింథటిక్ డ్రగ్స్‌ను దేశ వ్యాప్తంగా అనేక నగరాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు. వీరి ముఠాలో గుజరాత్‌కు చెందిన సంతోష్ సింగ్, విజయ్, అశ్విని పాఠక్, ఫయాజ్ అనే స్మగ్లర్లు వున్నారు. తమ వ్యాపారం కోసం కేసరి 2015లో అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బాచారంలో సాయి కెమికల్స్ అనే కంపెనీలో కెమిస్ట్‌గా చేరి ఏడాది పాటు పనిచేసి సింథటిక్ డ్రగ్స్ తయారీలో ప్రావిణ్యం సం పాదించాడు. ఈ సమయంలోనే గుజరాత్‌కు చెందిన సంతోష్ సింగ్, విజయ్, అశ్విని పాఠక్, ఫయాజ్‌లు కేసరితో చేతులు కలిపి మెపెడ్రోన్ డ్ర గ్ తయారు చేయడంపై పరిజ్ఞానం సంపాదించాడు. కాగా 2017లో విజయ్, సంతోష్‌లు మధ్యప్రదేశ్‌లో అరెస్టవగా బెయిలుపై వచ్చి మళ్లీ డ్రగ్స్ తయారు చేయసాగారు. దీని తరువాత పలు రాష్ట్రాల్లో ఈ ముఠా సభ్యులు పట్టుబడ్డారు.

తాజాగా కేసరి, నిమ్మల నరేష్‌లు అబ్దుల్లాపూర్ మెట్ వద్ద సొంతంగా ఒక కెమికల్ ఫ్యాక్టరీని స్థాపించి మెపెడ్రోన్‌ను తయారు చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులుశుక్రవారం ఉదయం దాడిచేశారు. ఈ సందర్భంగా కేసరి, నరేష్ పట్టుబడగా వారి వద్ద 750 గ్రాముల మెపెడ్రోన్‌తో వుండగా జప్తు చేశారు. అ నంతరం వీరు ఏర్పాటు చేసిన కెమికల్ ఫ్యాక్టరీని ధ్వంసం చేసి అందులోని వస్తువులను, ఒక కారును, మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు.



నిందితుల వద్ద పట్టుబడిన మెపెడ్రోన్. అంతర్జాతీయ సింథటిక్ డ్రగ్స్ స్మగ్లర్లు.

# మేటి షూటర్ జస్పాల్‌రాణా ఆకస్మిక మృతి

**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత దిగ్గజ షూటర్ జస్పాల్ రాణా(49) ఆకస్మికంగా కన్నుమూసారు. ఆసియా క్రీడల్లో ఆయన గతంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. భారతీయ పిస్తోల్ షూటర్లకు కోచ్‌గా కొనసాగుతున్న జస్పాల్ రాణా అనూహ్య రీతిలో తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి ఆయన ప్రాణాలు విడిచినట్లు సమీప మిత్రులు, బంధువులు తెలిపారు. జర్మనీలోని మునిచ్ ఇటీవల జరిగిన షూటింగ్ ఈవెంట్‌కు జస్పాల్ రాణా హాజరయ్యారు. అయితే అక్కడ ఆయన అస్వస్థతకు గురయ్యాడు. ఆ ఈవెంట్‌లో భారత షూటర్లు రాణించారు. రెండు గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. జర్మనీ నుంచి వస్తున్న సమయంలో జస్పాల్ రాణా విమానంలోనే తీవ్ర అనారోగ్యానికి లోనయ్యారు. అయితే ఢిల్లీలో దిగగానే ఆయన్ను నేరుగా ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆయనకు స్టెంట్ వేశారు. కానీ షూటర్ రాణా ఆ చికిత్స నుంచి కోలుకోలేక పోయారు. జస్పాల్ రాణా మృతి భారత షూటర్లకు తీవ్ర నిరాశను మిగిల్చింది. మేటి షూటర్‌గా రాణించడంతో పాటు ఉత్తమ కోచ్‌గా ఆయన అనేక ఆటగాళ్లకు మెంటర్‌గా చేశారు. స్పాల్ రాణా తన కెరీర్‌లో అత్యుత్తమ షూటర్‌గా నిలిచారు. ఆసియా క్రీడల్లో ఆయన గోల్డ్ మెడల్ సాధించారు. ఎన్నో అంతర్జాతీయ టోర్నీల్లోనూ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత కోచ్‌గా కూడా యువతను ఎంతో ప్రోత్సహించారు. 2012లో ఆయన జాతీయ జూనియర్ పిస్తోల్ జట్టుకు కోచ్‌గా నియమితుడయ్యారు. భారత మేటి షూటర్లు అయిన సౌరభ్ చౌదరీ, అనిశ్ భన్వాలా, చింకి యాదవ్‌లకు ఆయనే శిక్షణ ఇచ్చారు. మేటి షూటర్ మనూ భాకర్‌ను కూడా ఆయనే తీర్చిదిద్దారు. ఇక 2025 ఫిబ్రవరిలో ఎన్ఆర్ఏఐ రాణాను హై పర్ఫార్మెన్స్ కోచ్‌గా నియమించింది. 25 మీటర్ల పిస్తోల్ ఈవెంట్‌కు స్పెషలిస్టు కోచ్‌గా చేశారు. ప్రపంచ స్థాయి ఉత్తమ షూటర్లను తీర్చిదిద్దే క్రమంలో ఆయన ప్రాణాలను అర్పించారు. 2020లో షూటర్ జస్పాల్‌రాణాకు ద్రోణాచార్య అవార్డును ఇచ్చి ప్రభుత్వం సత్కరించింది.




**రాణా మృతి పట్ల సిఎం సంతాపం**

భారతదేశంలోని అత్యంత ప్రతిభావంతమైన షూటర్, ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత, భారత క్రీడారంగ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన విశిష్ట కోచ్ జస్పాల్ రాణా మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో జస్పాల్ రాణా సాధించిన విశిష్ట విజయాలు, అలాగే 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం దేశానికి ఎనలేని గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పిస్టల్ విభాగంలో భారత అత్యున్నత ప్రతిభ కనబరిచిన కోచ్‌గా ఆయన యువ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో, దేశ షూటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.

## ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్ల దాడి

**కాన్పూర్, జూన్ 12:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ప్రయాణిస్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. సంఘటన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న స్వర్ణ శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌పై గురువారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు. రైలు కదులుతుండగా జరిగిన ఈ దాడిలో ఎసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లోని ఒక కిటికీ అద్దం దెబ్బతింది. ఇదే కోచ్‌లో మోహన్‌భగవత్ ప్రయాణిస్తున్నారని, అయితే కిటికీకి వేరేవైపు ఆయన కూర్చోవడంతో ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ముగ్గురు వ్యక్తులు రాళ్లు రువ్వినట్టు గుర్తించారు. వీరిలో ఇద్దరిని అరెస్టు చేశారు. రైలుపై దాడి ఉద్దేశపూర్వకంగా జరిగిందా, రైల్వే ట్రాక్ సమీపంలో దుండగులు చేసిన పనా అనే దానిపై భద్రతా సంస్థలు ఆరా తీస్తున్నాయి.



13-06pg10.qxd OK:13-06pg10.qxd 1/1/02 6:56 AM Page 1



# భారత్, ఐర్లాండ్ టి20 సిరీస్‌పై అనిశ్చితి





## వేదిక మార్పు లేదా సిరీస్ వాయిదా

**న్యూఢిల్లీ:** బెల్ ఫాస్ట్‌లో కొనసాగుతున్న హింసాత్మక అల్లర్ల కారణంగా భారత్ ఐర్లాండ్ టి20 సిరీస్‌పై అనిశ్చితి నెలకొంది. ఆటగాళ్ల భద్రతపై బిసిసిఐ ఆందోళన వ్యక్తం చేస్తుండగా, వేదిక మార్పు లేదా సిరీస్ వాయిదా అవకాశాలపై చర్చలు జరుగుతున్నాయి. భారత జట్టు రాబోయే రోజుల్లో ఐర్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య ఈ నెల 27, 29 తేదీల్లో బెల్‌ఫాస్ట్ వేదికగానే ఈ రెండు టి20 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. దీనికి సంబంధించి షెడ్యూల్ ఖరారైంది. అయితే ఐర్లాండ్‌లో చెలరేగిన హింసాత్మక అల్లర్లు ఇప్పుడు బిసిసిఐని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. నార్తర్న్ ఐర్లాండ్ రాజధాని నగరమైన బెల్‌ఫాస్ట్‌లో గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నగరంలో జరిగిన ఒక ఘోర హత్యాయత్నం ఉదంతం ఈ అల్లర్లకు కారణమైంది. ప్రస్తుతం అక్కడ శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. సరిగ్గా ఇదే నగరంలో టీమిండియా మ్యాచ్‌లు జరగాల్సి ఉండటంతో బిసిసిఐ పెద్దలు అలర్ట్ అయ్యారు. ఈ ఆందోళనకర పరిస్థితులపై బిసిసిఐ ఇప్పటికే స్పందించింది. పరిస్థితులను చాలా నిశితంగా గమనిస్తున్నామని, తమ ఆటగాళ్ళ, కోచింగ్ స్టాఫ్, అధికారుల భద్రతే తమకు అన్నింటికంటే ముఖ్యమని స్పష్టం చేసింది. ఒకవేళ బెల్‌ఫాస్ట్‌లో మ్యాచ్‌లు నిర్వహించడం సాధ్యం కాకపోతే, వేదికలను మార్చే అంశాన్ని పరిశీలించాలని ఐర్లాండ్ క్రికెట్ బోర్డుకు సూచించింది. వేదికల మార్పునకు సంబంధించి ఐర్లాండ్ బోర్డు నుంచి ఎలాంటి ప్రతిపాదన వచ్చినా తాము సానుకూలంగా స్పందిస్తామని, కానీ ప్లేయర్ల భద్రత విషయంలో మాత్రం ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని లీగల్స్ పరంగా క్లారిటీ ఇచ్చింది. మరోవైపు ఐర్లాండ్ క్రికెట్ బోర్డు కూడా అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై స్థానిక ప్రభుత్వంతో కలిసి సమీక్షిస్తోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో పరిస్థితులు అదుపులోకి రాకపోతే మ్యాచ్‌లను మరో నగరానికి మార్చడం లేదా సిరీస్‌ను తాత్కాలికంగా వాయిదా వేయడం మినహా మరో మార్గం కనిపించడం లేదు. దీంతో ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్ జరుగుతుందా లేదా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.



# ఫిఫా ప్రపంచ కప్‌లో.. చెక్ రిపబ్లిక్‌పై దక్షిణ కొరియా సంచలన విజయం

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచకప్ గ్రూప్ దశలో దక్షిణ కొరియా అద్భుత ఆటతీరుతో చెక్ రిపబ్లిక్ పై 2-1 తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ మొదట్లో వెనుకబడినప్పటికీ మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను మార్చుకున్న కొరియా చివరకు విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దీనితో కొరియా 16 ఏళ్ల తర్వాత ఫిఫా ప్రపంచ కప్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్ మొదలైనప్పటి నుంచే ఇరు జట్లు అటాకింగ్ కంటే డిఫన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాయి. చెక్ రిపబ్లిక్ డిఫెండింగ్ పటిష్టంగా ఉండడంతో కొరియాకు గోల్స్ అవకాశాలు పెద్దగా లభించకపోవడంతో తొలి అర్ధభాగం ఎలాంటి గోల్ నమోదుకాలేదు. రెండో అర్ధభాగంలో మ్యాచ్ పూర్తిగా మారిపోయింది. 59వ నిమిషంలో చెక్ రిపబ్లిక్ కార్నర్ కిక్‌ను సద్వినియోగం చేసుకుని తొలి గోల్‌గా మలిచింది. లాడిస్లావ్ క్రేజ్చి అద్భుత హెడ్డర్తో జట్టుకు ఆధిక్యం అందించాడు. అయితే గోల్ వెనుకబడిన తర్వాత కొరియాకు చెందిన హ్వాంగ్ ఇన్‌బియోమ్ మరింత దూకుడుగా ఆడుతూ చెక్ రిపబ్లిక్ డిఫెన్స్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ వ్యూహాత్మక మార్పుతో కొరియా పుంజుకుంది. దీనితో 67వ నిమిషంలో బాక్స్ అంచున జరిగిన పాస్‌లతో ఏర్పడిన అవకాశాన్ని హ్వాంగ్ ఇన్‌బియోమ్ గోల్‌గా మలిచి స్కోరును 1-1తో సమం చేశాడు. ఆ తర్వాత 80వ నిమిషంలో మ్యాచ్ నిర్ణయాత్మక మలుపు తిరిగింది. దక్షిణ కొరియా ఓ హ్యోన్‌గ్యులో షాట్తో గోల్ సాధించి జట్టుకు 2-1 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత చెక్ రిపబ్లిక్ సమీకరణ గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేసినా, కొరియా వ్యూహాత్మక మార్పులు విజయానికి ప్రధానంగా నిలిచాయి.

## అంటాల్యా ప్రపంచ కప్‌లో.. పతకం లేకుండా
# భారత్ ఆర్చర్ల నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక్క పతకం కూడా లేకుండానే అంటాల్యా ప్రపంచ కప్-2026ని ముగించారు. టర్కీలో శుక్రవారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్‌లో భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక్క పతకం కూడా గెలవలేక తమ పేలవ ప్రదర్శనను కొనసాగించారు. పోటీలో ఉన్న చివరి నలుగురు వెన్నం జ్యోతి సురేఖ, పర్నీత్ కౌర్, టి. గణేష్ మణిరత్నం, కుశాల్ దలాల్ అందరూ తమతమ వ్యక్తిగత ఈవెంట్లలో రౌండ్ ఆఫ్ 32లోనే నిష్క్రమించారు. అనుభవజ్ఞురాలైన జ్యోతి, డెన్మార్క్‌కు చెందిన సీనియర్ క్రీడాకారిణి తాన్యా గెల్లెన్‌థియన్ చేతిలో 144-146 తేడాతో ఓడిపోయి అరుదైన తొలి రౌండ్ల నుంచే నిష్క్రమించగా, పర్నీత్ స్పెయిన్‌కు చెందిన అలెక్సా ఒలివారెస్ చేతిలో 145-147 తేడాతో ఓటమి పాలైంది. అరంగేట్రం చేసిన టి. గణేష్, ఆస్ట్రియాకు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ నికో వీనర్ చేతిలో 143 -147 తేడాతో ఓడిపోగా, కుశాల్, ఉత్సాహంగా పోరాడినప్పటికీ, టర్కీకి చెందిన ఎమిర్కాన్ హేనీతో జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో 148-149 తేడాతో ఓటమి పాలయ్యాడు. అలాగే పురుషుల రికర్వ్ వ్యక్తిగత ఈవెంట్‌లో ఇటలీకి చెందిన మాసిమిలియానో మాండియాను 6-2 తేడాతో ఓడించిన ధీరజ్ బొమ్మదేవర సెమీఫైనల్‌కు చేరిన ఏకైక భారతీయ ఆర్చర్‌గా నిలిచాడు. మహిళల రికర్వ్ విభాగంలో దీపికా కుమారి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినా, రౌండ్ ఆఫ్ 16లో స్పెయిన్‌కు చెందిన ఎలియా కనాలిస్ చేతిలో 2-6 తేడాతో ఓడిపోయింది. మరోవైపు, ఆసియా క్రీడలకు అర్హత సాధించిన అంకితా భకత్, కుంకుమ్ మొహోద్, కీర్తి శర్మలు రౌండ్ ఆఫ్ 32లో నిష్క్రమించారు.



## తొలి టి20లో..
# వెస్టిండీస్ విజయం
## 7 వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

**న్యూఢిల్లీ:** మూడు టీ20లో భాగంగా మొదటి మ్యాచ్ చివరి ఓవర్‌లో రోవ్‌మన్ పావెల్ కొట్టిన సిక్స్ కారణంగా వెస్టిండీస్ శ్రీలంకపై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఆరు ఓవర్లలో 66 పరుగులు చేసినప్పటికీ, 147/9 లక్ష్య ఛేదనలో చివరిలో నెమ్మదించిన రన్ రేట్‌తో వెస్టిండీస్ మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చింది. 20 బంతుల్లో 20 పరుగులు చేయాల్సి ఉండగా, అది తొమ్మిది బంతుల్లో బంతికి ఒక పరుగు అవసరమయ్యే స్థాయికి తగ్గింది. చివరకు, నాలుగు బంతులు మిగిలి ఉండగానే ఆతిథ్య జట్టు 149/3 స్కోరుతో ఉండగా, పావెల్ విజయాన్ని ఖాయం చేశాడు. కెప్టెన్, ఓపెనర్ షాయ్ హోప్ అజేయంగా 65 పరుగులు చేసి కరేబియన్ జట్టుకు నాయకత్వం వహించాడు. శ్రీలంక టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత, కమిందు మెండిస్ 51 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మరియు ఓపెనర్ కుసల్ మెండిస్ 36 పరుగులు జోడించాడు. జాసన్ హోల్డర్, షమార్ జోసెఫ్ చెరో మూడు వికెట్లతో వెస్టిండీస్ బౌలర్లకు నాయకత్వం వహించారు. చివరి రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయిన తర్వాత, తడి నేలల్లో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను శ్రీలంక 1-0తో గెలుచుకుంది. తొలి మ్యాచ్‌లో శ్రీలంక 41 పరుగుల తేడాతో విజయం సాధించింది.



# ఆస్ట్రేలియన్ ఓపెన్.. సెమీస్‌కు సింధు
## తన్వి ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత్ షట్లర్ల పివి సింధు సెమీఫైనల్స్‌కు చేరగా, తన్వి శర్మ ప్రస్థానం ముగిసింది. సిడ్నీలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో శుక్రవారం మహిళల సింగిల్స్‌లో సింధు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత క్వార్టర్ ఫైనల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, చైనీస్ తైపీకి చెందిన చెన్ సు యును కేవలం 27 నిమిషాల్లో 21-6, 21-9 తేడాతో ఓడించింది. మూడో సీడ్ అయిన ఆమె, రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం చెలాయించి, చివరి నాలుగు స్థానాల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. సెమీఫైనల్ పోరులో సింధు జపాన్‌కు చెందిన టాప్ సీడ్ అకానె యమగుచితో తలపడనుంది. మరోపక్క ఇదే రోజు జరిగిన మరో మ్యాచ్‌లో టీనేజ్ సంచలనం తన్వి శర్మ యమగుచి చేతిలో ఓటమి పాలవ్వడంతో టోర్నమెంట్‌లో ఆమె అద్భుతమైన ప్రస్థానానికి తెరపడింది. ఇప్పటి వరకూ చెప్పుకోదగ్గ విజయాలు నమోదు చేసిన తన్వి 32 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 3 జపనీస్ క్రీడాకారిణి చేతిలో 21-14, 21-14 తేడాతో ఓడిపోయింది. దీంతో మహిళల సింగిల్స్ పోటీలో భారతదేశపు ఆశలు ఇప్పుడు పూర్తిగా సింధుపైనే ఆధారపడి ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్లలో జోష్
## తొమ్మిది లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద
## లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై, జూన్ 12:** అమెరికా- ఇరాన్ మధ్య డీల ఖరారవుతుందన్న అంచనాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. సుమారుగా రూ.9.7 లక్షలకోట్లు ఇన్వెస్టర్ల సంపద పెరిగినట్లు అంచనా. అన్ని ప్రధాన రంగాల సూచీలు లాభాల్లో ముగియగా, ప్రైవేట్ బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ షేర్లు మార్కెట్లకు బలాన్నిచ్చాయి. సెన్సెక్స్ 1,695.40 పాయింట్లు పెరిగి 75,527.95 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 461.30 పాయింట్లు పెరిగి 23,622.90 వద్ద స్థిరపడింది. లార్సెన్ అండ్ టుబ్రో 4.87 , హెచ్డీఎఫ్సీ బ్యాంక్ 3.67 , రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.64 షేర్లు నిఫ్టీకి మద్దతుచ్చాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 2.37 శాతం పెరగగా, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 2.60 శాతం లాభపడింది. బీఎస్ఈలో 3,222 షేర్లు పెరగగా, 1,046 షేర్లు మాత్రమే నష్టపోయాయి. 171 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ రాబడులు 6.897 నుంచి 6.870 కు తగ్గింది. రూపాయి డాలర్తో పోలిస్తే బలపడి 95.19 వద్ద ట్రేడైంది. ఎంసీఎక్స్ బంగారం ఫ్యూచర్స్ 1.05 పెరిగి రూ.1,50,499కు చేరింది. అమెరికా 10 ఏళ్ల బాండ్ రాబడులు 4.452 కు తగ్గింది. బ్రెంట్ ముడిచమురు ధర 3.62 డాలర్లు క్షీణించి బ్యారెల్‌కు 87.11 డాలర్లకు చేరింది. ఇరాన్‌డీల్‌పై ట్రంప్‌ప్రకటనతో ఆసియా, యూరప్ మార్కెట్లు కూడా లాభాల్లో ముగిశాయి. వాల్ స్ట్రీట్ ఫ్యూచర్స్ కూడా బలంగా ట్రేడ్ అయ్యాయి. ఎస్ పీ 500సూచీ 1.75 లాభపడితే నాస్డాక్ 2.54లాభాల్లో ముగిసింది. డౌ జోన్స్ పారిశ్రామిక సగటు 29 పాయింట్లు పెరిగింది. హెక్సాగాన్ న్యూట్రిషన్ షేరు బీఎస్ఈలో రూ.45 ఇష్యూ ధరపై 11.98 శాతం ప్రీమియంతో రూ.50.39 వద్ద ముగిసింది. లిస్టింగ్ రోజునే పెట్టుబడిదారులకు మంచి లాభాలు అందించింది. నెస్లే ఇండియా మ్యాగీకి ఫుడ్ సేఫ్టీ అథారిటీ నోటీసు జారీ చేసినట్లు వార్తలు రావడంతో షేరు 3.23 పడిపోయింది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ జూలై 1 నుంచి కార్లు, ఎస్యూవీల ధరలను 1.5 వరకు పెంచనున్నట్లు ప్రకటించడంతో షేరు 4.02 ఎగిసింది. యంత్ ఇన్ఫ్రాటెక్ దక్షిణ తూర్పు మధ్య రైల్వే నుంచి రూ.16.54 కోట్ల ఆర్డర్ దక్కడంతో షేరు 17.24 జంప్ చేసింది. జీఎన్జీ ఎలక్ట్రానిక్స్ ప్రమోటర్ వాటాల విక్రయం ద్వారా కనీస నిబంధనలు పాటించడంతో షేరు 3.44 పెరిగింది. పీసీబీఎల్ కెమికల్ గుజరాత్లోని ముంద్రా ప్లాంట్లో కొత్త స్పెషాలిటీ ఉత్పత్తి లైన్ ప్రారంభించడంతో షేరు 4.43 లాభపడింది. హిటాచి ఎనర్జీ ఇండియా వడోదర సమీపంలోని కర్జన్లో భారీ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఫ్యాక్టరీ కోసం రూ.2,000 కోట్ల పెట్టుబడి ప్రకటించడంతో షేరు 3.31 పెరిగింది. రత్నవీర్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ రూ.330 కోట్ల రైట్స్ ఇష్యూ ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలపడంతో షేరు 2.33 లాభపడింది. ఏవీజీ లాజిస్టిక్స్ హాల్దీరామ్ నాగ్పూర్ నుంచి దీర్ఘకాలిక రవాణా ఒప్పందం దక్కడంతో షేరు 6.05 పెరిగింది.



# రేజర్‌పే రూ.5,700 కోట్ల ఐపిఒకు సిద్ధం
## వారం రోజుల్లో గోప్య డీఆర్‌హెచ్‌పీ దాఖలు

**బెంగళూరు,జూన్ 12:** డిజిటల్ చెల్లింపుల ఫిన్‌టెక్‌సంస్థ రేజర్‌పే ఐపిఒ జారీద్వారా సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.5,700కోట్లు సమీకరించే లక్ష్యంతో రహస్య డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ డిఆర్‌హెచ్‌పిని వచ్చే వారం రోజుల్లో దాఖలు చేయనున్నట్లు సమాచారం. ఈ ఐపీఓలో 300 మిలియన్ డాలర్ల విలువైన తాజా ఈక్విటీ షేర్ల జారీతో పాటు, మరో 300 మిలియన్ డాలర్ల మేర ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుంది. ప్రస్తుత పెట్టుబడిదారులు తమ వాటాల్లో కొంత భాగాన్ని విక్రయించే అవకాశం పొందనున్నారు. రేజర్‌పే ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా 5 నుంచి 6 బిలియన్ డాలర్ల విలువను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరాంతానికి ముందే దేశీయ స్టాక్ ఎక్స్చేంజీలలో లిస్టింగ్ పూర్తి చేయాలని సంస్థ యోచిస్తున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఐపీఓ నిర్వహణ కోసం యాక్సిస్ క్యాపిటల్, సిటీగ్రూప్, గోల్డ్‌మాన్ శాక్స్, జేపీ మోర్గాన్ మరియు మహీంద్రా క్యాపిటల్‌లను ప్రధాన బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా నియమించింది. భారత్‌లో లిస్టింగ్‌కు మార్గం సుగమందేశీయ మార్కెట్‌లో లిస్టింగ్‌కు అనువుగా ఉండేందుకు రేజర్‌పే 2025 మేలో కీలక నిర్ణయం తీసుకుంది.

అమెరికాలో ఉన్న సంస్థ ప్రధాన కార్యాలయం మరియు కార్పొరేట్ డొమిసైల్‌ను తిరిగి భారత్‌కు మార్చుతూ రివర్స్ ఫ్లిప్ ప్రక్రియను పూర్తి చేసింది. దీంతో భారత స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్‌కు అవసరమైన నియంత్రణ అనుమతుల మార్గం సుగమమైంది. అంతకుముందు ఈ ఏడాది ఏప్రిల్‌లో తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ వాటాదారుల ఆమోదం కూడా పొందింది.

రేజర్‌పేలో పీక్ ఎక్స్‌వీ పార్ట్నర్స్, జీఐసీ, టైగర్ గ్లోబల్ మేనేజ్‌మెంట్, వై కాంబినేటర్, సేల్స్‌ఫోర్స్ వెంచర్స్, లైట్‌స్పీడ్ వెంచర్ పార్ట్నర్స్ వంటి ప్రముఖ అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. భారత ఫిన్‌టెక్ రంగంలో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ఐపీఓలలో రేజర్‌పే పబ్లిక్ ఇష్యూ ఒకటిగా నిలుస్తోంది.

# లక్షకోట్ల డాలర్ల తొలి బిలియనీర్‌గా ఎలాన్ మస్క్



**న్యూయార్క్,జూన్ 12:** ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ మరో అరుదైన రికార్డు సృష్టించారు. 1 ట్రిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపద కలిగిన తొలి వ్యక్తిగా నిలిచారు. స్పేస్ ఎక్స్ ఐపీఓ విజయవంతం కావడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ 1.1 ట్రిలియన్ డాలర్లను (రూ.94.6 లక్షల కోట్లు) దాట నున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. స్పేస్‌ఎక్స్ షేర్లు మార్కెట్లోకి రావడంతో మస్క్ సంపదలో ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదైంది. ఐపీఓకు ముందు ఆయన సంపద సుమారు 780 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఇప్పుడు స్పేస్ ఎక్స్‌లోని వాటా విలువ ఒక్కటే 866 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలుస్తోంది. టెస్లా, ఇతర కంపెనీల్లోని వాటాలను కలుపు కొంటే మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లను దాటుతోంది. స్పేస్‌ఎక్స్ ఐపీఓకు ముందు కూడా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద దాదాపు 971 బిలియన్ డాలర్లుగా ఉండేది. రెండో స్థానంలో ఉన్న గూగుల్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ సంపద సుమారు 304 బిలియన్ డాలర్లు మాత్రమే మస్క్ సంపద ఇప్పుడు కొన్ని దేశాల మొత్తం ఆర్థిక వ్యవస్థలనే దాటిపోవడం విశేషం. అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనాల ప్రకారం తైవాన్ జీడీపీ విలువ 976.7 బిలియన్ డాలర్లు. ప్రస్తుతం భారత జీడీపీ సుమారు 4.15 ట్రిలియన్ డాలర్లని అంచనా. మన దేశ జిడిపిలో దాదాపు నాలుగో వంతుకు సమానమైన సంపద ఒక్క మస్క్ వద్దే ఉంది. టెస్లా ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు కొత్త దిశ చూపించారు. స్పేస్‌ఎక్స్‌తో అంతరిక్ష రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. న్యూరాలింక్, బోరింగ్ కంపెనీ వంటి సంస్థలను కూడా స్థాపించారు. 2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసి దానికి ఎక్స్‌గా పేరు మార్చిన సంగతి తెలిసిందే. మస్క్ కంపెనీలకు పెట్టుబడిదారులు ఇస్తున్న ప్రత్యేక విలువను మార్కెట్ విశ్లేషకులు ఎలాన్ ప్రీమియంగా అభివర్ణిస్తున్నారు.

# 114.58 బిలియన్ డాలర్లకు ఆర్బీఐ పసిడి నిల్వలు

**ముంబై, జూన్ 12:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారు నిల్వల విలువ జూన్ 5తో ముగిసిన వారానికి 1.98 బిలియన్ డాలర్లు పెరిగి 114.58బిలియన్ డాలర్లకు చేరింది.విదేశీ మారక నిల్వలు మొత్తం 711 మిలియన్ డాలర్లు తగ్గి 681.61 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫారెక్స్ నిల్వల్లో అత్యధిక వాటా కలిగిన విదేశీ కరెన్సీ ఆస్తులు వారాంతంలో 2.70 బిలియన్ డాలర్లు తగ్గి 543.44బిలియన్ డాలర్లకు చేరాయి. ఎఫ్‌సీఏలను అమెరికన్ డాలర్ విలువలో లెక్కిస్తారు. ఇందులో యూరో, పౌండ్ స్టెర్లింగ్, యెన్ వంటి ఇతర విదేశీ కరెన్సీల విలువల్లో చోటుచేసుకునే మార్పుల ప్రభావం కూడా ప్రతిబింబిస్తుంది. గత వారంలో భారత విదేశీ మారక నిల్వలు సుమారు 938 మిలియన్ డాలర్లు పెరిగిన విషయం తెలిసిందే. రూపాయిపై అధిక ఒత్తిడి లేదా విదేశీ మారక మార్కెట్లో తీవ్ర అస్థిరత నెలకొన్నప్పుడు ఆర్బీఐ తన విదేశీ మారక నిల్వలను వినియోగించి జోక్యం చేసుకుంటుంది. అమెరికన్ డాలర్ నిల్వలను మరింత బలోపేతం చేయడంతో పాటు రూపాయి పుంజుకునేందుకు సహాయపడే లక్ష్యంతో ఎఫ్‌సీఎన్ఆర్‌బీ డిపాజిట్ల హెడ్జింగ్ వ్యయాన్ని తామే భరిస్తామని ఆర్బీఐ ఇటీవల ప్రకటించింది. ఆర్బీఐ చేపట్టిన చర్యల ప్రభావంతో భారత రూపాయి ప్రస్తుతం అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 95 స్థాయి వద్ద ట్రేడవుతోంది. ఈ ఏడాది ప్రారంభంలో ఇది 97 స్థాయికి పడిపోయిన సంగతి తెలిసిందే. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం, రానున్న రోజుల్లో రూపాయి 94.70 నుంచి 95.60 మధ్య శ్రేణిలో కదలాడే అవకాశం ఉంది.

# 3.93%కి మేనెల రిటైల్ ద్రవ్యోల్బణం
## ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుదలే ప్రధాన కారణం



**న్యూఢిల్లీ,జూన్ 12:** దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం మే నెలలో 3.48 శాతంనుంచి 3.93 శాతానికి పెరిగింది. ఆహార వస్తువుల ధరలు పెరగడం వల్లే ఈ పెరుగుదల చోటుచేసుకున్నట్లు కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ మోస్పి శుక్రవారం డేటా విడుదలచేసింది.మే నెలలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, సీఎన్జీ ధరలు పలుమార్లు సవరించబడటంతో ఇంధన వ్యయాలు కూడా పెరిగాయి. మార్కెట్ అంచనా వేసిన 4.02 శాతం కంటే ద్రవ్యోల్బణం కొద్దిగా తక్కువగా నమోదవడం విధాన నిర్ణేతలకు కొంత ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు.ప్రస్తుతం నమోదైన 3.93 శాతం ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) మధ్యకాలిక లక్ష్యమైన 4 శాతానికి కాస్త దిగువన ఉంది. మేలో ఆహార ద్రవ్యోల్బణం 4.20శాతం నుంచి 4.78 శాతానికి చేరుకుంది. ఆహార మరియు పానీయాల విభాగంలో ద్రవ్యో ల్బణం 4.0శాతం నుంచి 4.6 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏప్రిల్లో 3.74 శాతంనుంచి మేలో 4.25 శాతానికి పెరి గింది. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 3.16 శాతం నుంచి 3.53 శాతానికి పెరిగింది. కోర్ ద్రవ్యోల్బణం కూడా పెరుగుదల నమోదు చేసింది. ఏప్రిల్లో 3.4 శాతంగా ఉన్న కీలక ద్రవ్యో ల్బణం మేలో 3.8 శాతానికి చేరింది. రెస్టారెంట్లు మరియు వసతి సేవల విభాగంలో ద్రవ్యోల్బణం 5.8 శాతంగా నమోదయింది. పాన్, పొగాకు మరియు మత్తు పదార్థాల విభాగంలో ద్రవ్యోల్బణం 4.83 శాతంగా నమోదైంది. దుస్తులు, పాదరక్షలు 2.80 నుంచి 2.98 గృహ నిర్మాణం, యుటిలిటీ సేవలు 1.71 నుంచి 1.73 శాతం, ఆరోగ్య సేవల విభాగంలో 1.64 శాతంనుంచి 1.49శాతానికి తగ్గింది.ఇతర విభాగాల్లో విద్యా సేవల ద్రవ్యోల్బణం 2.99 శాతంగా, వినోదం, క్రీడలు, సంస్కృతి విభాగంలో 1.98 శాతంగా, గృహోపకరణాలు మరియు ఫర్నిషింగ్ విభాగంలో 1.90 శాతంగా నమోదయ్యాయి.

# ధరలు పెంచిన టాటా మోటార్స్

**ముంబయి,జూన్ 12:** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ తన ప్రయాణికుల వాహనాల ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. జులై 1 నుంచి కొత్తధరలు అమల్లోకి రానున్నాయి. గరిష్ఠంగా 1.5శాతం వరకు ధరల్ని పెంచుతోంది. ఈ పెంపు ఐసీఈ మోడళ్లతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలకూ వర్తిస్తుంది. పెరుగుతున్న ముడి పదార్థాల వ్యయం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఉత్పత్తి వ్యయాలు గణనీయంగా పెరుగుతున్న ప్పటికీ వాటిలో సింహ భాగాన్ని తామే భరిస్తు న్నామని, కొంత భారాన్ని వినియోగదారులపై మోపక తప్పడం లేదని కంపెనీ పేర్కొంది. ధరల పెంపు అన్ని మోడళ్లపై ఒకేలా ఉండదని తెలిపింది. వాహనం, వేరియంట్‌ను బట్టి మారుతుందని స్పష్టం చేసింది. ఇటీవల ఆటోమొబైల్ రంగంలో ధరల పెంపులు సాధారణంగా మారాయి. గత నెలలో హ్యుందాయ్ కూడా తన వాహనాల ధరలను రూ.12,800 వరకు పెంచింది. ముడి పదార్థాల ధరలు, కమొడిటీ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు పెరగడమే కారణమని తెలిపింది. మారుతి సుజుకి జూన్ నుంచి వివిధ మోడళ్లపై రూ.30 వేల వరకు ధరలు పెంచగా మహీంద్రాకూడా ఈ ఏడాది ప్రారం భంలోనే తన ఎస్‌యూవీలు, కమర్షియల్ వాహనాల ధరలను సవరించింది. దీంతో కంపెనీ షేర్లు కూడా మార్కెట్లో స్వల్ప లాభాలతో ట్రేడ్ అయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14